/manamnews
www.manamnews.com

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
శుక్రవారం
04-08-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 184
పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

శ్రావణ మాసం, శుక్రవారం, తిథి : తదియ మ.12.45 వరకు, నక్షత్రం: శతభిష, ఉ :07.08 వరకు, వర్జ్యం: మ.01.36-03.05 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.33-09.23 వరకు, రాహుకాలం: ఉ.10.46-12.22 వరకు



## జ్ఞానవాపిలో పురావాస్తు సర్వే

2

అనుమతించిన అలహాబాద్ హైకోర్టు

సుప్రీంలో సవాల్ చేస్తామన్న అంజుమన్ ఇంతెజామ్

హర్షం వ్యక్తం చేసిన హిందూ సంఘాలు

# మూడంటే మూడ్రోజులే

## 6 వరకు అసెంబ్లీ

3 రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు..

అసెంబ్లీ సమావేశాలపై బీఏసీ నిర్ణయం

ప్రారంభమైన తెలంగాణ అసెంబ్లీ

కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, గాయకుడు సాయిచందక్కు సభ నివాళి

సాయన్నతో అనుబంధాన్ని పంచుకున్న కేసీఆర్

2నిముషాల మౌనం తరవాత సభ నేటికి వాయిదా

సమావేశాల్లో ప్రభుత్వం దాదాపు పది బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం

అసెంబ్లీ సమావేశాలను కేవలం మూడు రోజులపాటు మాత్రమే నిర్వహించనున్నారు. ఈ మేరకు బిఎసి సమావేశంలో నిర్ణయించారు. సమావేశాల నిర్వహణపై స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన బీఏసీ సమావేశంలో ఈ మేరకు చర్చించారు. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణతోపాటు పలు అంశాలపై చర్చించారు. ప్రభుత్వం తరపున మంత్రులు హరీశ్ రావు, ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి మల్లు భట్టి విక్రమార్క, ఎంఐఎం తరఫున అక్బరుద్దీన్ ఒవైసీ పాల్గొన్నారు. ఈ భేటీలో మూడు రోజుల పాటు సమావేశాలు నిర్వహించాలని బీఏసీ నిర్ణయించింది. సమావేశాల్లో ప్రభుత్వం దాదాపు పది బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం శుక్రవారం వరదలపై చర్చ, 5న బిల్లులపై చర్చించాలని నిర్ణయించారు. ఆదివారం 6న సమావేశాలు ముగించనున్నారు.



**హైదరాబాద్, ఆగస్టు 3 (మనం న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు గురువారం ఉదయం ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్కు.. కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అకాల మరణానికి తెలంగాణ అసెంబ్లీ నివాళి అర్పించింది. శాసనసభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. సభలో సీఎం కేసీఆర్ సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాల పాటు రాజకీయాల్లో శాసనసభ్యుడిగా, ఇతర అనేక హోదాల్లో సాయన్న పని చేశారన్నారు. ఆయన వ్యక్తిగతంగా మంచి అనుబంధం ఉందన్నారు. ఎటువంటి సందర్భంలోనైనా చిరునవ్వుతో చాలా ఓపికతో ఉండేవారని, అందరితో కలుపుగోలుగా ఉండేవారని సీఎం కేసీఆర్ గుర్తు చేసుకున్నారన్నారు. సాయన్న కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో తాను ముఖ్యమంత్రిని అయ్యాక.. అనేక సందర్భాల్లో ఏదైనా ప్రయత్నం చేసి హైదరాబాద్ జీహెచ్ఎంసీలో కంటోన్మెంట్ను కలిపేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. కంటోన్మెంట్ ..మిగతా 2లో



## ఢిల్లీ ఆర్డినెన్స్‌కు లోక్‌సభ ఆమోదం

విపక్షాల ఆందోళన మధ్యే బిల్లుకు ఓకే

నిరసనగా విపక్షాల వాకౌట్

న్యూఢిల్లీ, ఆగస్టు 3 : ఢిల్లీలో చట్టాలు చేసే అధికారం కేంద్రానికి కల్పించాలని కేంద్రం ప్రవేశపెట్టిన 'ఢిల్లీ ఆర్డినెన్స్' బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లుని మంగళవారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రవేశపెట్టగా.. గురువారం దీనికి ఆమోదం తెలుపుతూ స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. ఈ బిల్లుకి వ్యతిరేకంగా ..మిగతా 2లో




## పార్లమెంటులో ఆగని ప్రకంపనలు

మణిపూర్‌పై చర్చకు విపక్షాల పట్టు

దిగిరాని మోడీ సర్కార్

ప్రభుత్వానికి ఓ మధ్యే మార్గంపై విపక్షాల ఆలోచన

**న్యూఢిల్లీ, ఆగస్టు 3 :** పార్లమెంట్‌లో మణిపూర్ ప్రకంపనలు కొనసాగుతున్నాయి. ఈశాన్య రాష్ట్రంలో హింసాకాండపై చర్చకు ప్రభుత్వం అనుమతించకపోవడంతో గురువారం విపక్షాలు ఆందోళన చేపట్టాయి. మణిపూర్ అంశాన్ని లేవనెత్తేందుకు స్పీకర్ అంగీకరించకపోవడంతో కాంగ్రెస్, ఆర్జేడీ, టీఎంసీ, ఆప్, సీపీఐ, సీపీఎం సహా విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. ప్రధాని సభకు రావాలని కోరుతూ వాకౌట్‌కు ముందు విపక్ష ఎంపీలు సభలో నినాదాలతో హోరెత్తించారు. మణిపూర్ అంశంపై చర్చ చేపట్టాలని కోరుతూ గత కొద్దిరోజులుగా విపక్షాల ఆందోళనతో పార్లమెంట్ ఉభయసభలూ దద్దరిల్లు తున్నాయి. ఈ వ్యవహారంపై చర్చకు పట్టుబడుతూ గురువారం రెండోసారి విపక్షాలు సభ నుంచి వాకౌట్ చేశాయి. మరోవైపు లోక్‌సభలోనూ మణిపూర్ అంశంపై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి. మణిపూర్, హరియాణలో హింసాకాండపై బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో బీజేపీనే గందరగోళం సృష్టిస్తోందని, కాషాయ నేతలకు ప్రజాస్వామ్యంపై విశ్వాసం లేదని ..మిగతా 2లో



## డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిందేమిటీ

మణిపూర్, హర్యానాలు మండుతుంటే ఏం చేస్తున్నారు?

కేంద్రాన్ని దుయ్యబట్టిన ఉద్ధవ్ ఠాక్రే

ముంబై, ఆగస్టు 3 : బీజేపీపై మహారాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, శివసేన చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. హర్యానా, మణిపూర్‌లో చోటు చేసుకున్న ఘర్షణలపై కేంద్రానికి సూటి ప్రశ్నలు సంధించారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో మాత్రమే అభివృద్ధి సాధ్యమన్న బీజేపీ ..మిగతా 2లో

# అవయవదానంతోనే మనిషికి పునర్జన్మ

అది ఒక్క అవయవదానంతోనే మాత్రమే సాధ్యం

మూఢనమ్మకాలతో మట్టిలో కలపొద్దు

ఆర్గాన్ డొనేషన్‌లో తెలంగాణ ఆదర్శం

సర్కారు దవాఖానల్లో ఫ్రీగా అవయవ మార్పిడి

తుదిదశకు గాంధీ 'ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ బ్లాక్'

ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు

అవయవదాతల కుటుంబీలకు ఘన సన్మానం





**హైదరాబాద్, ఆగస్టు 3 (మనం న్యూస్):** ఒక వ్యక్తి మరణించినా.. ఈ ప్రపంచంలో మరికొంత కాలం జీవించి ఉండే అవకాశం అవయవ దానం వల్ల మాత్రమే సాధ్యమని వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు చెప్పారు. 13వ జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా జీవన్ దాన్ ఆధ్వర్యంలో ..మిగతా 2లో

# తొలిరోజు 44,870మంది రైతులకు లబ్ధి

## రైతుల రుణమాఫీ పక్రియ ప్రారంభం

రూ.167.59 కోట్లు విడుదల చేసిన ఆర్థికశాఖ

వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, ఆగస్టు 3 (మనం న్యూస్):** తెలంగాణలో రైతుల రుణమాఫీ పక్రియ ప్రారంభమైంది. రుణమాపీ చెల్లింపులకు ఆర్థిక శాఖ నుంచి రూ. 167.59 కోట్లు విడుదలయ్యాయి. గురువారం రూ. 37 వేల నుంచి రూ. 41 వేల మధ్య ఉన్న రైతుల రుణాలు మాఫీ అయ్యాయి. దీంతో 44,870 మంది రైతులకు లబ్ది చేకూరింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి తెలంగాణ రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రూ.లక్షలోపు రైతుల పంట రుణాలను మాఫీ చేస్తామని 2014లో ఇచ్చిన హామీని సీఎం కేసీఆర్ తు.చ తప్పకుండా ..మిగతా 2లో



## హర్యానా నుహ్‌లో దుండగుల దాడి

దాడి నుంచి బయటపడ్డ మహిళా జడ్జి

కారును తగులబెట్టిన ముష్కరులు

చండీగఢ్, ఆగస్టు 3: ననూహ్ జిల్లాలో ప్రారంభమైన అల్లర్లు గురుగ్రామ్, దాని చుట్టు పక్కలా ప్రాంతాలకు సైతం వ్యాపించాయి. సోమవారం నిర్వహించిన మతపరమైన ఊరిగేంపు సందర్భంగా జరిగిన ఘర్షణలో ఓ మహిళా జడ్జీ ఆమె కూతురు త్రుటిలో ప్రాణాపాయం నుంచి ..మిగతా 2లో





## ఎకరానికి వంద కోట్లు..

కోకాపేట వేలంలో ఆల్‌టైం రికార్డు

హైదరాబాద్ చరిత్రలో అధిక రేటు?!

వివరాలు... 2లో



## ఇంటి గోడ కూలి ముగ్గురు మృతి

ఒకే కుటుంబంలో తండ్రి, తల్లి, కుమారుడు ముగ్గురు మృతి

గ్రామంలో విషాదచాయలు

3



## సీఎం కేసీఆర్‌ను కలిసిన టీఎన్జీవోలు

2



## ఐదు జిల్లాల్లో భారీ నష్టం!

2

రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయి

వరి, పత్తి పూర్తిగా ధ్వంసం

జిల్లాల్లో పర్యటన తర్వాత కేంద్ర బృందం వెల్లడి

సచివాలయంలో సీఎస్‌తో సమావేశం

మంచిమాట

ఎంత బాగా బండిని లాగినా
గుర్రానికి దెబ్బలు తప్పవు
ఎంతో రుచికరమైన
పండ్లను ఇచ్చిన చెట్టుకి
రాళ్ల దెబ్బలు తప్పవు
అలాగే ఎంత గొప్పవాడిగా
ఎదిగినా కొందరి
విమర్శలు తప్పవు

శుభోదయం



## కాంగ్రెస్‌లో జోష్

కాంగ్రెస్‌లో చేరిన జూపల్లి తదితరులు

కండువా కప్పి ఆహ్వానించిన మల్లికార్జున ఖర్గే

2



## ఎఫ్ఆర్ఓ హత్య కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

9

## ప్రధాని మోడీతో బండి భేటీ

• కుటుంబ సభ్యులతో కలసిన సంజయ్



**న్యూఢిల్లీ, ఆగస్టు 3 :** ప్రధాని మంత్రి నరేంద్ర మోదీని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తన కుటుంబ సభ్యులతో కలిసి గురువారం కలిశారు. కాసేపు వీరు కలిసి సరదాగా ముచ్చటించారు. జాతీయ ప్రధాన ..మిగతా 2లో

## హర్యానా నుహ్‌లో దుండగుల దాడి

(మొదటిపేజీ తరువాయి)

తప్పించుకున్నారు. నూజ్ జిల్లా అడిషనల్ చీఫ్ జస్టిస్ అంజలి జైన్.. తన మూడేళ్ల కూమార్తె, గన్మేన్ సియారమ్తో కలిసి కారులో మధ్యాహ్నం 1 గంటలకు మందుల కోసం మెడికల్ కాలేజీకి వెళ్లారు. 2 గంటలకు వైద్య కళాశాల నుంచి తిరిగి వస్తుండగా ఢిల్లీ–అల్వార్ రోడ్డులోని పాత బస్టాండ్ సమీపంలో సుమారు 100–150 మంది అల్లరిమూకలు ఆమె కారును అడ్డుకున్నారు. కారుపై రాళ్లతో దాడి చేశారు. దీంతో కారు వెనక అద్దాలు పగిలిపోయాయి. అనంతరం ఆ ప్రాంతంలో కాల్పులు జరుపుతూ కారుకు నిప్పంటించారు. కారులో జడ్జితో పాటు మొత్తం నలుగురు ఉన్నారు. వీరంతా రోడ్డు పైనే కారు వదిలేసి ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీశారు. నూహ్లోని పాత బస్టాండ్లోని వర్క్‌షాప్‌లో దాక్కున్నారు. తరువాత కొందరు న్యాయవాదులు వచ్చి వీరిని రక్షించారు. మరునాడు తన కారు కోసం వచ్చిన మహిళా జడ్జి అది పూర్తిగా కాలిపోవడం చూసి షాకయ్యారు. ఈ నేపథ్యంలో కోర్టు సిబ్బంది ఆమె తరుపున పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం నూహ్‌లో జరిగిన హింసాకాండలో ఇద్దరు పోలీసులతో సహా ఆరుగురు మరణించారు.

## పార్లమెంటులో ఆగని ప్రకంపనలు

(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. బీజేపీ ఎంపీలు పార్లమెంట్ను అపహాస్యం చేస్తున్నారని, ఆ పార్టీ ప్రతి చోటా విభజించి పాలించే రాజకీయాలకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. మణిపూర్ హింసాకాండపై చర్చకు పట్టుబడుతున్న ప్రతిపక్షాలు వ్యూహాత్మకంగా ఓ అడుగు వెనుకకు తగ్గాయి. పార్లమెంటు వర్షాకాల సమావేశాలు గత నెల 20న ప్రారంభమైనప్పటి నుంచి ఈ అంశంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటన చేయాలని పట్టుబడుతున్న ప్రతిపక్ష పార్టీలు తమ వ్యూహాన్ని మార్చినట్లు కనిపిస్తోంది. ప్రభుత్వానికి ఓ మధ్యేమార్గ పరిష్కారాన్ని సూచించి, పార్లమెంటులో ప్రతిష్టంభనకు తెర దించేందుకు ముందుకొచ్చాయి. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేశ్ ఎక్స్ (ట్విటర్) వేదికగా గురువారం మధ్యాహ్నం తెలిపిన వివరాల ప్రకారం, మణిపూర్ సమస్యపై నిరంతరాయంగా చర్చించేందుకు, ప్రతిష్టంభనను తొలగించేందుకు ప్రతిపక్ష ఇండియాపక్షాలు సభా నేతకు ఓ మధ్యేమార్గ పరిష్కారాన్ని సూచించాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం ఈ సూచనను అంగీకరిస్తుందని ఈ పార్టీలు ఆశిస్తున్నాయి.

## ఢిల్లీ ఆర్డినెన్స్‌కు లోక్‌సభ ఆమోదం

(మొదటిపేజీ తరువాయి)

ప్రతిపక్షాలు నిరసన తెలపడం, గందరగోళ వాతావరణం నెలకొనడంతో.. బుధవారం సభ వాయిదా పడింది. గురువారం కూడా ఈ బిల్లుపై వాడీవేడీగా చర్చ సాగింది. దీనికి ఆమోదం తెలపకూడదని ప్రతిపక్షాలు గట్టిగానే డిమాండ్ చేశాయి. ఇలా ప్రతిపక్షాల ఆందోళన మధ్య ఈ బిల్లుకి ఆమోదం తెలిపారు. దీంతో ప్రతిపక్షాలు వెంటనే సభ నుంచి వాకౌట్ చేశాయి. ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సుశీల్ కుమార్ రింక్ అయితే.. లోక్‌సభలో బిల్ పేపర్లను చింపేసి, వెల్‌లోకి విసిరేశారు. దీంతో ఆగ్రహానికి గురైన స్పీకర్.. ఆయన్ను సభ నుంచి సస్పెండ్ చేశారు. ఈ వర్షాకాల సమావేశాల పూర్తయ్యేంత వరకు సభ కార్యక్రమాలకు హాజరు కాకుండా సస్పెన్షన్ విధించారు. మరోవైపు.. సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారమే, దేశ రాజధానిలో బ్యూరోక్రాట్లను ఎవరు నియంత్రిస్తారనే దానిపై బిల్లును తీసుకొచ్చామని అమిత్‌షా పేర్కొన్నారు. దేశ రాజధాని ఢిల్లీకి సంబంధించిన ఏదైనా సమస్యపై చట్టాలు చేసే హక్కు ఉందని సుప్రీంకోర్టు ఆదేశాలు చెబుతున్నాయని.. ఢిల్లీ కోసం చట్టాలు చేసేందుకు కేంద్రాన్ని అనుమతించే నిబంధనలు రాజ్యాంగంలో కూడా ఉన్నాయని స్పష్టం చేశారు. దిలావుండగా.. ఢిల్లీలో ప్రభుత్వాధికారులపై ఎవరి నియంత్రణ ఉండాలన్న విషయంపై కేంద్రం, ఆప్ ప్రభుత్వం మధ్య గత కొన్నాళ్ల నుంచి పోరాటం జరుగుతోంది. ఈ పోరాటంలో కొన్ని నెలల క్రితం.. ఐఏఎస్‌లతో పాటు ప్రభుత్వాధికారుల బదిలీలు, నియామకాలపై ఢిల్లీ ప్రభుత్వానికే నియంత్రం ఉంటుందని సుప్రీం ఆప్ ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు తర్వాత పరిపాలన సేవల నియంత్రణను లెఫ్టినెంట్ గవర్నర్‌కు అప్పగించేలా ఆర్డినెన్స్ తెచ్చిన కేంద్రం.. ఈ వర్షాకాల సమావేశాల్లో లోక్‌సభలో ప్రవేశపెట్టి, అది ఆమోదం పొందింది.

## జ్ఞానవాపిలో పురావాస్తు సర్వే

అలహాబాద్, ఆగస్టు 3 : వారణాసిలోని జ్ఞానవాపి మసీదు విషయంలో అలహాబాద్ హైకోర్టు సంచలన ఆదేశాలు ఇచ్చింది. మసీదులో శాస్త్రీయ సర్వే చేపట్టేందుకు అలహాబాద్ హైకోర్టు పురావాస్తు శాఖకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సర్వేను ఆపేయాలని ముస్లిం వర్గం వేసిన పిటీషన్‌ను హైకోర్టు తిరస్కరించింది. జ్ఞానవాపి మసీదులో సర్వేకు అలహాబాద్ హైకోర్టు గురువారం అనుమతి ఇచ్చింది. వాస్తవాలు బయటపడాలంటే సర్వే అవసరమని తెలిపింది. అంజుమన్ ఇంతెజామ్ దాఖలు చేసిన పిటిషన్‌ను తోసిపుచ్చింది. సర్వేకు అనుకూలంగా జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది. దీంతో హిందూ పక్షం 'హర హర మహాదేవ్' అంటూ నినాదాలు చేస్తూ, సంతోషం వ్యక్తం చేసింది. జ్ఞానవాపి మసీదులో ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా సైంటిఫిక్ సర్వే జరపడం అవసరమని హైకోర్టు తీర్పు చెప్పింది. సర్వే చేసేటపుడు నిర్మాణాలకు ఎటువంటి నష్టం జరగకూడదని స్పష్టం చేసింది. సర్వేలో నిర్మాణాలకు నష్టం జరగబోదని ఏఎస్ఐ తెలిపింది. ఇదిలావుండగా, ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో సవాల్ చేస్తామని ముస్లిం పక్షం తెలిపింది. సుప్రీంకోర్టులో సవాల్ చేసే అధికారం, హక్కులు ముస్లింలకు ఉన్నాయని హిందూ పక్షం తెలిపింది. అయితే న్యాయమే గెలుస్తుందన్న ధీమా వ్యక్తం చేసింది. జ్ఞానవాపి మసీదులో హిందూ దేవీ, దేవతలను పూజించేందుకు అనుమతించాలని కొందరు మహిళలు వారణాసి కోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

## డబుల్ ఇంజిన్ సర్కార్ సాధించిందేమిటీ

(మొదటిపేజీ తరువాయి)

నేతలు హర్యానాలో అల్లర్లు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మూడు నెలలుగా జరుగుతున్న హింసను ఎందుకు ఆపలేకపోతున్నారని మండిపడ్డారు. 'మణిపూర్, హర్యానాల్లో ఉన్నది బీజేపీ ప్రభుత్వాలే. కేంద్రంలోనూ ఆ పార్టీ కూటమే అధికారంలో ఉంది. రెండు రాష్ట్రాల్లో అల్లర్లు జరుగుతుంటే డబుల్ ఇంజిన్ సర్కార్ ఏం చేస్తోంది..? మణిపూర్ పరిస్థితి గురించి నేను పదేపదే అడిగాను. మణిపూర్ లో ఉన్న గవర్నర్ ఓ మహిళ. అక్కడ మహిళలపై అఘాయిత్యాలు జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయలేకపోతోంది. డబుల్ ఇంజిన్ ఎక్కడుంది..? కనీసం హహిళలను రక్షించే ప్రయత్నం కూడా చేయని నేతలు హిందుత్వ గురించి మాట్లాడుతున్నారు. ఇలాంటి నేతల నుంచి ప్రజా సంక్షేమం ఏం ఆశిస్తాం. రామరాజ్యం అంటే ఇదేనా..?' అని ఉద్ధవ్ ఠాక్రే ప్రశ్నించారు.

# మూడంటే మూడ్రోజులే



(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు చాలా తపనపడేవారన్నారు. అనేక సందర్భాల్లో తీర్మానాలు చేసి కేంద్రానికి పంపామన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేసి కంటోన్మెంట్లను నగరపాలికల్లో కలపాలని ఆలోచిస్తుందన్న శుభవార్త అందింది. ఆ రకంగానైనా సాయన్న కోరిక నెరవేరాలని కోరుకుంటున్నానన్నారు. సాయన్న నిజామాబాద్ జిల్లాలో జన్మించారని, హైదరాబాద్ జీహెచ్‌ఎంసీలో సెటిలై.. వ్యాపారవేత్తగా ఉన్నారన్నారు. ఆయన వివాదరహిత నేతల్లో ఆయన ఒకరని, ఆయన కూతురు సైతం నగరంలో కార్పొరేటర్‌గా సేవలందించిందన్నారు. సాయన్న కుటుంబం తమ కుటుంబంలాంటిదన్నారు. ఆయన లేని లోటు తీరనిదని, కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ సందర్భంగా దివంగత ఎమ్మెల్యేతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. తరవాత ఎంఐఎం, కాంగ్రెస్, ఇతర సభ్యులు సాయన్నతో తమకు గల అనుబంధాన్ని గుర్తు చేశారు. మంత్రి వేముల ప్రశాంతరెడ్డి మాట్లాడుతూ నిజామాబాద్‌లో జన్మించిన సాయన్న హైదరాబాద్‌లో సెటిలయ్యారని, రాజకీయంగా పరిణతి చెందిన నేతగా ఎదిగారని అన్నారు. తనతండ్రితో సాయన్నకు మంచి పరిచయం ఉందన్నారు. ఏ పననైనా చిటికెలో చేసేవారని గుర్తు చేశారు. మల్లు భట్టి విక్రమార్క, దానం నాగేందర్ తదితర సభ్యులు కూడా సాయన్న మృతిపట్ల సంతాపం తెలుపుతూ.. ఆయనతో ఉన్న అనుబంధాన్ని సభా వేదికగా పంచుకున్నారు. సాయన్న మృతికి శాసనసభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతరం అసెంబ్లీ శుక్రవారానికి వాయిదా పడింది. అసెంబ్లీ సమావేశాలకు బీజేపీ ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందనరావు, గోషామహాల్ ఎమ్మెల్యే రాజసింగ్ హాజరయ్యారు. ఉదయం 11:30 గంటలకు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యాయి. మరోవైపు తెలంగాణ అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో మూఢంచల భద్రత ఏర్పాటు చేశారు. ధర్నాలు రాస్తారోకోలు, నిరసనలపై నిషేధం విధించారు. నిబంధనలు ఉల్లాంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు మెచ్చరించారు. ఈ ప్రభుత్వానికి ఇవే చివరి సమావేశాలు కావడంతో పలు పార్టీ నేతలు అసెంబ్లీ ముట్టడి చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో దాదాపు 1000 మందితో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రూప్ 2 అభ్యర్థులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అసెంబ్లీ పరిసరప్రాంతాల్లో లా అండ్ ఆర్డర్, టాస్క్ ఫోర్స్, ఇంటిలిజెన్స్, స్పెషల్ బ్రాంచ్, పోలీసులు బందోబస్త్ ఏర్పాటు చేశారు.

### జగ్గారెడ్డితో కేటీఆర్ సరదా వ్యాఖ్యలు



అసెంబ్లీ సమావేశాలు తొలి రోజు ముగిసిన తరువాత లాబీలో కొన్ని ఆసక్తికర సన్నివేశాలు చోటుచేసుకున్నాయి. మంత్రి కేటీఆర్ తన చాంబర్వైపు వెళ్తుండగా, కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి, టీఎన్జీవో అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్ ఆయనను అనుసరించారు. ఈ సందర్భంగా టీ షర్ట్ వేసుకున్న జగ్గారెడ్డి గురించి కేటీఆర్ సరదా వ్యా ఖ్యలు చేశారు. ఆయన జగ్గారెడ్డిని ఉద్దేశిం చి 'పిల్లలతో కలిసి తిరిగితే ఎట్లా అన్నా?' అని రాజేందర్తో అన్నారు. దీనికి జగ్గారెడ్డి స్పందిస్తూ.. 'టీ షర్ట్ వేసుకుంటే చిన్న పిల్లలు అవుతారా?' అని అన్నారు. 'మీ ఇద్దరికి దోస్తానా ఎక్కడ కుదిరింది?' అని కేటీఆర్ రాజేందర్ను ప్రశ్నించారు. 'మాది ఒకే కంచం, ఒకే మంచం' అని రాజేందర్ బదులిచ్చారు. 'మరి జగ్గారెడ్డిని గెలిపిస్తావా?' అని కేటీఆర్ అనగా.. 'సంగారెడ్డిలో గెలిపిస్తా.. మన దగ్గరికి పట్టుకొస్తా' అని రాజేందర్ అన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారం కోసం కేటీఆర్ను కలిశానని జగ్గారెడ్డి మీడియాకు తెలిపారు.

### ఈటలతో కేటీఆర్ ఆలింగనం



అసెంబ్లీ సమావేశాల ప్రారంభం సందర్భంగా సమావేశమందిరంలో బీజేపీ సభ్యుడు ఈటల రాజేందర్ను రాష్ట్ర మం త్రి కే తారకరామారావు వెళ్లి కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారిద్దరూ ఆప్యాయంగా అలింగనం చేసుకున్నారు. అనంతరం కొద్దిసేపు ఈటలతో కేటీఆర్ ముచ్చటించారు. వారిద్దిరి మధ్య సంభాషణ సరదాగా సాగింది. ఈ సమయంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అక్కడికి వచ్చారు. సభలోపల ఉన్న కాంగ్రెస్ సభ్యులు శ్రీధర్బాబు, పొదెం వీరయ్య, సీతక్క కూడా అక్కడికి వచ్చి మంత్రి కేటీఆర్ను పలకరించారు.

### ప్రత్యర్థులకు కూడా టికెట్లు ఇప్పిస్తా లాబీలో మంత్రి మల్లారెడ్డి చిట్చాట్

మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎవరో తానే డిసైడ్ చేస్తానని మంత్రి మల్లారెడ్డి వ్యాఖ్యానించారు. మేడ్చల్ సీటుకు ఏ పార్టీ నుంచి ఎవరు పోటీ చేయాలో తానే నిర్ణయిస్తానని తెలిపారు. అసెంబ్లీ సమావేశాల మొదటిరోజున మీడియా చిట్చాట్లో మాట్లాడుతూ గత ఎన్నికల సందర్భంగా మేడ్చల్లో కాంగ్రెస్ టికెట్టును కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి తానే ఇప్పించానని తెలిపారు. కాంగ్రెస్ అధిష్టానంలో తనకు దోస్తులున్నారని నవ్వుతూ చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ దగ్గర డబుల్ బెడ్రూమ్ అంశం తప్ప వేరే సబ్జెక్టు లేదని అన్నారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై తొడగొట్టిన తరువాత తన గ్రాఫ్ పెరిగిందని అన్నారు. త్వరలోనే ఏడాదికి నాలుగు తెలంగాణ యాస సినిమాలు తీస్తానని తెలిపారు. ఏది జరిగినా అంతా మన మంచికే అనుకోవాలని అన్నారు.

# అవయవదానంతోనే మనిషికి పునర్జన్మ

(మొదటిపేజీ తరువాయి)

గురువారం హైదరాబాద్లోని రవీంద్రభారతిలో అవయవదాతల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. దీనికి మంత్రులు మంత్రి హరీశ్రావు, మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్రావు మాట్లాడుతూ.. 'అయిన వారిని కోల్పోయామనే బాధలో ఉండి కూడా, మరొకరికి ప్రాణం పోయాలని ఆలోచించడం, అమలు చేయడం గొప్ప విషయం. మీ నిర్ణయం ఎందరికో స్ఫూర్తిదాయకం. బాధలో కూడా సామాజిక బాధ్యతను నిర్వర్తించిన మీ అందరికీ చేతులెత్తి మొకుతున్నాను. మీరు తీసుకున్న నిర్ణయం వల్ల నేడు ఎంతో మంది పునర్జన్మ పొందారు' అని పేర్కొన్నారు. రియల్ హీరోస్గా నిలిచిన 105 కుటుంబాలను సన్మానించడం సంతోషంగా ఉన్నదని చెప్పారు. బ్రెయిన్ డెడ్ డిక్లరేషన్లు, డొనేషన్లలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. 2022లో తెలంగాణలో 194మందిని బ్రెయిన్ డెడ్గా నిర్ధారించి, అవయవదానం చేశారని పేర్కొన్నారు. తమిళనాడులో 156, కర్ణాటకలో 151, గుజరాత్లో 148 అవయవదానాలు నమోదయ్యాయని చెప్పారు. అవయవ మార్పిడి చికిత్సల్లోనూ తెలంగాణ దేశంలోనే టాప్లో ఉన్నదని వెల్లడించారు. 2022లో దేశవ్యాప్తంగా 1,675 ట్రాన్స్ప్లాంట్ సర్జరీలు జరగ్గా, ఇందులో తెలంగాణలోనే 530 ఉన్నాయని చెప్పారు. తమిళనాడులో 519, కర్ణాటకలో 415 సర్జరీలు జరిగాయని వివరించారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో జరిగే జాతీయ అవయవ దాన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు అవార్డు అందిస్తున్నదని చెప్పారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది, అవయవ దాతల కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ ఏడాది కూడా ఇప్పటివరకు 126 ఆర్గాన్ డొనేషన్లు నమోదయ్యాయన్నారు.

### కార్పొరేట్‌కు దీటుగా నిమ్స్, గాంధీ, ఉస్మానియా

బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి గుండె, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, పాంక్రియాస్, చర్మం, కార్నియా, ఎముక కణజాలం, గుండె కవాటాలు, రక్తనాళాలు.. ఇలా 8 రకాల అవయవాలు సేకరించవచ్చని మంత్రి వివరించారు. అవయవ మార్పిడి అనగానే ఒకప్పుడు కార్పొరేట్ దవాఖానలే గుర్తుకు వచ్చేవని మంత్రి అన్నారు. కానీ, సీఎం కేసీఆర్ కల్పించిన మౌలిక సదుపాయాల ఫలితంగా గాంధీ, ఉస్మానియా, నిమ్స్ వంటి ప్రభుత్వ దవాఖానల్లోనూ అవయవ మార్పిడులు జరుగుతున్నాయని చెప్పారు. ఇప్పటివరకు నిమ్స్‌లో 395, ఉస్మానియాలో 74, గాంధీలో 11.. మొత్తంగా 480 ట్రాన్స్‌ప్లాంట్ సర్జరీలు జరిగాయని తెలిపారు. ఇందులో అత్యధికంగా 436 కిడ్నీ మార్పిడులు ఉన్నాయని అన్నారు. గత నెలలో నిమ్స్లో ఒకేరోజు ఆరోగ్య శ్రీ కింద మూడు అవయవ మార్పిడి సర్జరీలు నిర్వహించారని గుర్తు చేశారు. నిమ్స్ డైరెక్టర్ బీరప్పను, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీలు సురభి వాణిదేవి, ప్రభాకర్, టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, డీఎంఈ రమేశ్‌రెడ్డి, నిమ్స్, ఉస్మానియా సూపరింటెండెంట్లు బీరప్ప, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఎపి కన్నా అధ్వాన్నంగా తెలంగాణ

### కేసీఆర్ తీరుపై మండిపడ్డ ఈటెల రాజేందర్

హైదరాబాద్, ఆగస్టు 3 (మనం న్యూస్): అసెంబ్లీకి సంబంధించి కీలకమైన బీఏసీ సమావేశానికి బీజేపీని ఆహ్వానించకపోవటం అన్యాయమని ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. ఒక్క సభ్యుడన్న లోక్ సత్తాను కూడా బీఏసీకి పిలిచేవారని గుర్తుచేశారు. సమైక్య పాలకులకు ఉన్న సోయి... తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం కేసీఆర్‌కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముగ్గురు సభ్యులున్న బీజేపీకి బీఏసీకి ఆహ్వానం లేదన్నారు. గతంలో శాసనసభ ఆవరణలో అన్ని పార్టీలకు ఆఫీసుల కోసం గదులు ఉండేవని.. ప్రస్తుతం మాకు శాసనసభాపక్షం కార్యాలయాలు ఇవ్వలేదని తెలిపారు. ఇది అత్యంత అవమానకర చర్య అని వ్యాఖ్యలు చేశారు. ఉదయం స్పీకర్‌కు ఫోన్ చేసి.. తాము ఎక్కడుండాలని అడిగితే స్పందన లేదన్నారు. నిజాం క్లబ్‌లో కూర్చొని సమావేశాలకు రావాల్సి వచ్చిందన్నారు. మూడు రోజులు మాత్రమే సభను జరపటం సిగ్గుచేటన్నారు. 6 నెలలకు ఒకసారి సభ జరగాలి కాబట్టి నిర్వహిస్తున్నారు తప్ప.. ప్రభుత్వానికి ప్రజా సమస్యలు చర్చించాలన్న సోయి లేదని విమర్శించారు. వరదలతో లక్షల ఎకరాల పంట పొలాలు మునిగిపోయాయని...ప్రజలు, పశువులు కొట్టుకుపోయాయని తెలిపారు. ప్రభుత్వం కనీసం బాధితులకు నిత్యావసర సరుకులు ఇవ్వలేదని ఎమ్మెల్యే విమర్శించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించామని... వారి దుఃఖం వర్ణనాతీతమన్నారు. ఇళ్లలోకి నీళ్లు వచ్చిన వారికి 25వేల రూపాయల ఆర్థిక సహాయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వేలాది ఎకరాల పంట పొలాలు మునిగిపోయాయన్నారు. ఈ ప్రాజెక్టు కట్టకముందు సుభిక్షంగా ఉన్నామని ప్రజలు చెబుతున్నారని అన్నారు. రైతు ఏడుస్తున్నాడు... సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. బీజేపీ శాసనసభ పక్షం తరపున కేంద్ర బృందాన్ని కలుస్తామన్నారు.ర ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నారని సంబుర పడుతున్నారని.. ఆర్టీసీ ఆస్తులను అమ్ముకునే కుట్ర జరుగుతోందని తెలుస్తోందన్నారు. మల్టిపర్పస్ అని చెప్పి ఊడ్చేవాళ్ళు కూడా ట్రాక్టర్ నడపాలని చిల్లర నిబంధనలు పెట్టారని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఐదు జిల్లాల్లో భారీ నష్టం !

హైదరాబాద్, బూర్గంపాడు, ఆగస్టు 3 (మనం న్యూస్): భారీ వర్షాలకు రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో రహదారులు, వంతెనలు తీవ్రంగా దెబ్బతిన్నాయని జాతీయ విపత్తుల నివారణ సంస్థ(ఎన్డీఎంఏ) సలహాదారుడు కునాల్ సత్యార్థి వెల్లడించారు. వరి, పత్తి పంటలు పూర్తిగా ధ్వంసమైనట్టు తమ పరిశీలనలో తేలిందన్నారు. ప్రధానంగా మోరంచపల్లి, కొండాయి గ్రామాలు పూర్తిగా నీటమునగడంతో భారీ ఆస్తి నష్టం కలిగిందన్నారు. వరద నష్టాన్ని అంచనా వేసేందుకు కునాల్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల కేంద్ర బృందం ఈ నెల 1 నుంచి 3 వరకు వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించింది. అనంతరం గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాతో సమావేశమై తమ పరిశీలనకు వచ్చిన విషయాలను వివరించింది. విపత్తుల నివారణకు కేంద్ర బృందం చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని శాంతి కుమారి తెలిపారు. గురువారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు, భద్రాచలం, అశ్వాపురం మండలాల్లో నష్టపోయిన పంటలను, ముంపు ప్రాంత ప్రజల ఇబ్బందులను కేంద్ర బృందం పరిశీలించింది. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల దెబ్బతిన్న పంటలు, రహదారుల వివరాలను బృందం స భ్యులకు వివరించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు మాట్లాడుతూ.. పంట, రహదారుల నష్టంపై కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక అందిస్తామని చెప్పారు. గురువారం ఈ మేరకు కేంద్ర హోంశాఖ నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ సలహాదారు (పీపీ) కునాల్ సత్యార్థికి బీజేపీ ఎమ్మెల్యే ఎం.రఘునందన్రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఏవీఎన్‌రెడ్డి, పార్టీనేత అశ్వత్థామరెడ్డి వినతిపత్రం సమర్పించారు. కేంద్రం నుంచి తగిన సహాయం అందేలా చూడాలని కోరారు.

## ఎకరానికి వంద కోట్లు..

హైదరాబాద్, ఆగస్టు 3 (మనం న్యూస్): హెచ్ఎండీఏ కోకాపేట– నియోపోలిస్ ఫేజ్–2 వేలంలో భూములకు భారీ డిమాండ్ ఏర్పడింది. హైదరాబాద్ చరిత్రలో అత్యధికంగా ఎకరం రూ.100 కోట్ల ధర పలికింది. రికార్డు స్థాయిలో ధర పలకడం మార్కెట్ వర్గాల్లో సంచలనంగా మారింది. కోకాపేట ఫేజ్–2 భూముల వేలం ద్వారా హెచ్ఎండీఏకు రూ.3,319.60 కోట్ల ఆదాయం సమకూరింది. నియో పోలిస్లో హెచ్ఎండీఏ ఎకరం భూమికి రూ.35 కోట్లుగా బిడ్డింగ్ ప్రారంభ ధరను నిర్ణయించింది. ఈ– వేలంలో దిగ్గజ స్థిరాస్తి సంస్థలు పోటీపడ్డాయి. వేలంలో అత్యధికంగా ఎకరం భూమి ధర రూ.100.75 కోట్లు.. అత్యల్పంగా రూ.67.25 కోట్లు పలికింది. నియో పోలిస్ ఫేజ్–2లోని 6, 7, 8, 9 ప్లాట్ల వేలం ద్వారా హెచ్ఎండీఏకు రూ.1,532.50 కోట్ల భారీ ఆదాయం సమకూరింది. గురువారం ఉదయం 26.86 ఎకరాలకు వేలం పూర్తయింది. సాయంత్రం నుంచి 10, 11, 14 నెంబరు ప్లాట్లకు (18.47 ఎకరాలకు) వేలం నిర్వహించారు. పదో నెంబరు ప్లాట్ అత్యధికంగా రూ.100.75 కోట్ల ధర పలికింది. 3.6 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్లాటును ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ రాజపుష్ప రూ.100.75 కోట్లకు దక్కించుకుంది. హైదరాబాద్ చరిత్రలో ఇదే అత్యధిక ధర అని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. 7.53 ఎకరాల విస్తీర్ణంలో 11వ ప్లాట్లో ఎకరం ధర అత్యల్పంగా రూ.67.25 కోట్లు ధర పలికింది. స్థిరాస్తి దిగ్గజ సంస్థల మధ్య నెలకొన్న పోటీతో ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే ఎక్కువ ఆదాయం సమకూరింది. షాపూర్జీ పల్లోంజీ, ఎన్సీసీ, మైహోం, రాజ్పుష్పా తదితర ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపార సంస్థలు కోకాపేట భూముల ఈ వేలంలో పాల్గొన్నట్టు సమాచారం.

## తొలిరోజు 44,870 మంది రైతులకు లబ్ది

(మొదటిపేజీ తరువాయి)

నెరవేర్చారు. 2014లో ఇచ్చిన హామీ మేరకు రూ. 36 వేల వరకు ఉన్న రుణాలను మాఫీ చేశారు. తాజాగా మిగిలిన రుణాల మాఫీకి పచ్చజెండా ఊపారు. రుణమాఫీ పున:ప్రారంభ ప్రక్రియ గురువారం నుంచే ప్రారంభిం చాలని, మొత్తం రుణాలను 45 రోజుల్లోగా అంటే సెప్టెంబర్ రెండో వారంలోగా పూర్తిచేయాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును సీఎం ఆదేశించారు. రుణాల చక్రబంధంలో ఇరుక్కొని రైతులు పడే కష్టాలు అన్నీఇన్నీ కావు. అందుకే రైతులను రుణ విముక్తి చేయాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్ పంట రుణాల మాఫీని అమలు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలి ఎన్నికల్లోనే రూ.లక్ష వరకు పంట రుణాల మాఫీని ప్రకటించారు. ఇచ్చిన మాట ప్రకారం తొలి విడత ప్రభుత్వంలో మొత్తం 35.31 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.16,144 కోట్ల పంట రుణాలను మాఫీ చేశారు. ఈసారి సుమారు 29.61 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.19 వేల కోట్ల రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనున్నది. తొలి రెండు దఫాల్లో మొత్తం 40.74 లక్షల మంది రైతులకు సంబంధించిన రూ.17,351 కోట్ల పంట రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. తాజా రుణమాఫీని కూడా కలిపితే ఇది సుమారు రూ.36 వేల కోట్లకు చేరనున్నది. తాజా రుణమాఫీతో సుమారు 29.61 లక్షల మంది రైతులకు లబ్ది చేకూరనున్నది.

## సీఎం కేసీఆర్‌ను కలిసిన టిఎన్జీవోలు

హైదరాబాద్, ఆగస్టు 3 (మనం న్యూస్): అసెంబ్లీలో సీఎం కేసీఆర్‌ను టీఎన్జీవోలు, టీజీవోల ప్రతినిధులు గురువారం కలిశారు. ఉద్యోగుల వేతన సవరణ, ఆరోగ్య పథకంపై చర్చించారు. వేతన సవరణ కమిషన్‌తో పాటు మధ్యంతర భృతిపై వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ అంశంపై త్వరలో నిర్ణయం ప్రకటిస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఆరోగ్య పథకం అమలు చేస్తామన్నారు. అలాగే ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న బీటీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ భూమి కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

## ప్రధాని మోడీతో బండి భేటీ

(మొదటిపేజీ తరువాయి)

కార్యదర్శిగా నియమితులైన తర్వాత తొలిసారి ప్రధాని మోదీని కలిశారు. ఈ సందర్భంగానే బండి సంజయ్ పార్టీకి అందించిన సేవలను గుర్తు చేశారు. బండి సంజయ్ వల్లే పార్టీలో కొత్త జోష్ కనిపిస్తోందని.. అలాగే చాలా మంది బీజేపీలోకి వచ్చేందుకు తెగ ఆసక్తి చూపిస్తున్నారన్నారు. ఈక్రమంలోనే బండిని అభినందించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకు రావాల్సి ఉన్నందున మరింత కష్టపడి పని చేయాలని సూచించారు. అందర్నీ కలుపుకుని ముందుకు సాగుతూ.. ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సందర్భంగానే బండి సంజయ్ కుటుంబ సభ్యులంతా ప్రధాని మోదీతో కలిసి ఫొటోలు దిగారు. అప్పుడు ఏం చదువుతున్నారు, ఎలా ఉన్నారంటూ బండి కుమారులను యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఇదే విషయాన్ని బండి సంజయ్ ట్విటర్ వేదికగా తెలిపారు. ప్రధాని మోదీతో తన కుటుంబ సభ్యులు కలిసి దిగిన ఫొటోలను షేర్ చేశారు. ఈరోజు తాను జీవితాంతం గుర్తుంచుకోవాల్సి రోజు అంటూ రాసుకొచ్చారు. తన కుటుంబ సభ్యుల కోసం ప్రధాని కేటాయించిన ప్రతీ సెకను తనకు చాలా ప్రత్యేకమని చెప్పుకొచ్చారు. ఇదే తనకు అసలైన బహుమతి అంటూ వివరించారు.

## కాంగ్రెస్‌లో జోష్

న్యూఢిల్లీ, ఆగస్టు 3 (మనం న్యూస్): ఎట్టకేలకు మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ గూటికి చేరుకున్నారు. గురువారం ఉదయం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కెసి వేణుగోపాల్‌ల సమక్షంలో జూపల్లి కృష్ణారావు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఉదయమే జూపల్లితో పాటు పలువురు నేతలు ఖర్గే నివాసానికి చేరుకున్నారు. జూపల్లి సహా కూచుకుల్ల రాజేశ్ రెడ్డి, వనపర్తి నేత మెగారెడ్డి, మాజీ శాసనసభ్యులు గుర్నాథ్ రెడ్డి, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నేతలకు ఖర్గే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్, ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు మాత్రల పంపిణీ

చిన్నకోడూరు, ఆగస్టు 03, మనం న్యూస్: పిల్లల కడుపులో నులిపురుగులు అభివృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని జెడ్పి ఛైర్మన్‌రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నులిపురుగుల నివారణ మందును పంపిణీ చేశారు. పిల్లలు అనారోగ్యానికి గురయ్యేందుకు నులిపురుగులు ముఖ్య కారణమని, పిల్లల ఎదుగుదలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి మాత్రలను అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమేష్ చంద్ర, ఎంపిటిసి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, వైద్యాధికారులు డా. సరిత, డా. షాకీర్, సిహెచ్ఓ సూర్య ప్రకాష్, పాఠశాల, వైద్య సిబ్బంది ఉన్నారు. మండల పరిధి మాచా పూర్ నుండి రంగాయపల్లి గ్రామానికి నాలుగు కి.మీ.ల మేర బిటి రోడ్డు నిర్మాణం



చేపట్టేందుకు శంకుస్థాపన చేశారు. రూ.4.44 కోట్లతో నిర్మిస్తున్న బిటి రోడ్డు ఆయా గ్రామాల ప్రజలకు, రైతులకు ఎంతో ఉపయోగపడ




నుందన్నారు. అనంతరం రైతు రుణమాఫీ ప్రకటించి నందుకు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు.

## రైతు పక్షపాతి సీఎం కేసీఆర్



నంగునూరు, ఆగస్టు 03, మనం న్యూస్: నంగునూరు మండల పరిధిలోని పాలమాకుల నంగునూరు,ముంద్రాయి, రాజ్‌గోపాల్‌పేట గ్రామాలతోపాటు పలు గ్రామాల్లో గురువారం సీఎం కేసీఆర్ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా నంగునూరులో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుచిత్రపటాలకు జెడ్పిటిసి తడిసిన ఉమా వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయస మితి జిల్లా అధ్యక్షులు వంగ నాగిరెడ్డి, ఏఎంసి ఛైర్మన్ రాగుల సారయ్య, తెరాస మండల పార్టీ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డిలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. రైతుబీమా, రైతుబంధు, ఉచిత కరెంటు వంటి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, వేములు వెంకట్‌రెడ్డి, సంగు పురేందర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## మేఘారెడ్డి చేరికతో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 03 (మనం న్యూస్): పెద్దమందడి ఎంపిపి మేఘా రెడ్డి బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి ప్రజాభిప్రాయ సేకరణతో ఢిల్లీలోని ఏఐసిసి కార్యాయంలో అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరడంతో ఆ పార్టీ శ్రేణులు బాణ సంచాల కాలుస్తూ గురువారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ.. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగి వేసారి పోచారన్నారు. రాష్ట్రంలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి నిరుపేదలను నిలువునా దోచుకుంటున్నారని విమర్శించారు. ఎలక్షన్లో ప్రజలు తప్పకుండా టిఆర్ఎస్‌కు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేస్తారని అన్నారు. కార్యక్రమంలో పెద్దమందడి, అల్వాల, దొడగుంటపల్లి, మణిగిల్ల తదితర గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చిలకటోనిపల్లి సర్పంచు పద్మ సస్పెండ్..

పెద్దమందడి మండలం చిలకటోనిపల్లి గ్రామ సర్పంచు ముమ్మల్ల పద్మను పంచాయతీ రాజ్ యాక్ట్-2018 ప్రకారం జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిధుల దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచుకు కలెక్టర్ ద్వారా ఇది వరకే సంజాయితీ నోటీసులు జారీ చేయగా సరైన సంజాయితీ ఇవ్వలేక పోయారని ఆయన తెలిపారు. ప్రాథమిక విచారణ, వ్యక్తి గత సంజాయితీ పూర్తి అయ్యాక సంజాయితీ సంతృప్తికరంగా లేకపోవడంతో నిధుల దుర్వినియోగం, విధుల పట్ల అశ్రద్ధ కారణంగా పంచాయతీ రాజ్ యాక్ట్-2018 అనుసరించి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సర్పంచును సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు.

## ఇంటి గోడ కూలి ముగ్గురు మృతి

- ఒకే కుటుంబంలో తండ్రి, తల్లి, కుమారుడు ముగ్గురు మృతి
- గ్రామంలో విషాదచాయలు



నాగారం, ఆగస్టు 03, (మనం న్యూస్): మండల కేంద్రంలో ఇంటిగోడ కూలి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు స్థానికులు తెల్పిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన శీలం రాములు (90) శీలం రాములమ్మ(70), శీలం శ్రీను (38) బుధవారం రాత్రి నిద్రిస్తు సమయంలో ఇంటి మద్యలో ఉన్న మట్టిగోడ పూర్తిగా కూలి మీద పడడంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. కరెంట్ బిట్లు వసూలు కోసం వెళ్లిన కరెంట్ సిబ్బంది గమనించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న సీఐ శివశంకర్, ఎస్ఐ ముత్తయ్యలు స్థానికుల సహాయంతో మృతదేహాలు వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. తహసిల్దార్ బ్రహ్మయ్య పంచనామా నిర్వహించి ఇటీవల కురిసన వర్షాలకు మట్టిగోడలు నాని ఇళ్లు కూలి ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతుడు శ్రీనుకు భార్య ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉనానరు. ఒకే కుటుంబానికి చెందిన తల్లి, తండ్రి, కుమారుడు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## రాష్ట్ర కమిటీ అనాలోచిత నిర్ణయాల వల్లే రాజీనామా

- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుపాకుల బాల్‌రంగం

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 03, మనం న్యూస్: రాష్ట్ర కమిటీ అనాలోచిత నిర్ణయాల వల్లే తాము ముదిరాజ్ మహాసభకు రాజీనామా చేయాల్సి వచ్చిందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుపాకుల బాల్‌రంగం అన్నారు సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముదిరాజ్ మహాసభ సిద్దిపేట జిల్లా అధ్యక్ష పదవి గడువు తీరినందున నూతన అధ్యక్షుడి ఎంపిక కోసం గ్రామ గ్రామాన తిరిగి కసరత్తు చేస్తున్న క్రమంలో జిల్లా కమిటీకి ఏమాత్రం సమాచారం 4ఇవ్వకుండా నూతన అధ్యక్షున్ని నియమించడం తమను మనస్తాపానికి గురి చేస్తుందన్నారు. ఈ విషయమై రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్‌ముదిరాజ్‌ను అడిగినప్పటికీ తమ నిర్ణయంలో మార్పు లేదని ఏకపక్షంగా చెప్పడంతో మహాసభ సంఘానికి, తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. తనతో సిద్దిపేట అర్బన్, రూరల్ మహాసభ అధ్యక్షులు సైతం రాజీనామా చేస్తున్నామన్నారు. తమ రాజీనామా పత్రాలను రిజిస్టర్ పోస్టు ద్వారా రాష్ట్ర అధ్యక్షులకు పంపినట్లు



తెలిపారు. ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబంధం లేని తెలంగాణ ముదిరాజ్ సంఘంలో తాము చేరుతున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ముదిరాజ్ సంఘం వ్యవస్థాపకులు జగన్మోహన్ నాయకత్వంలో తాము పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల కిషన్, అర్బన్, రూరల్ మండల అధ్యక్షులు జక్కల సిద్ధిరాములు ముదిరాజ్, యేదుల్ల నర్సింలు, చిన్నకోడూరు మండల అధ్యక్షులు మేడికాయల వెంకటేశం, పిల్ల నారాయణ, ఆయా మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## నోటరీ స్థలాల రెగ్యులరైజేషన్ సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 03, మనం న్యూస్: నోటరీ ద్వారా పట్టణ ప్రాంతాల్లో కొన్న స్థలాలను రెగ్యులరైజ్ చేసుకోవడానికి జిఓఎంఎస్ 84 ద్వారా ప్రభుత్వం అవకాశం కల్పించిందని కలెక్టర్ ప్రశాంత్ జె.పాటిల్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎలాంటి స్టాంప్ డ్యూటీ చెల్లించకుండా కేవలం నోటరీ ద్వారా పట్టణ ప్రాంతాల్లో కొన్న స్థలాలను క్రమబద్ధీకరించుకు నేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. 125 చ.గ. అంతలోపు ఉన్న స్థలాలను క్రమబద్ధీకరించేందుకు



స్టాంప్‌డ్యూటీ, పెనాల్టీ ఉండదన్నారు. 125 చ.గ.లకు పైన 3000 చ. గ.జ.లోపు ఉన్న భూమికి మార్కెట్ వ్యాల్యూ ప్రకారం స్టాంప్ డ్యూటీ చెల్లించాల్సిన అవసరం ఉంటుందన్నారు. జిఓఎంఎస్ 84కు దరఖాస్తు చేసుకునేవారు నోటరీ చేసిన డాక్యుమెంట్‌లు, లింక్ డాకుమెంట్‌లు, ప్రాపర్టీ టాక్స రసీదు, ఎలక్ట్రిసిటీ బిల్, వాటర్ బిల్, ఇతర రసీదులుంటే 2023 ఆగస్టు 1 నుండి మూడు నెలల లోపు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పోరాట ఫలితమే రైతు రుణమాఫీ



- రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల క్షీరాభిషేకం

సిద్దిపేట అర్బన్, ఆగస్టు 03, మనం న్యూస్: రైతురుణమాఫీ చేయాలంటూ కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాలు, నిరసన కార్యక్రమాల వల్లే సీఎం కేసీఆర్ దిగివచ్చి ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న రైతు రుణమాఫీని ప్రకటించాని టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం, కిసాన్ సెల్ కాంగ్రెస్ కో కన్వీనర్ నాయిని నర్సింహారెడ్డి అన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన పోరాటల వల్లే ప్రభుత్వం రైతురుణమాఫీ చేసిందన్నారు. సిద్దిపేట పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాలుగేళ్లుగా రుణమాఫీ కోసం ఎదురు చూస్తున్నారని, టిపిసిసి అధ్యక్షులు పిలుపు మేరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. దీంతో ప్రభుత్వం దిగివచ్చి రైతులకు రుణమాఫీ ప్రకటించిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతి అని, ఎల్లప్పుడూ రైతుల పక్షాన నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహి ళా అధ్యక్షురాలు లక్ష్మి, మండల అధ్యక్షులు తప్పెట శంకర్, రాములు, బర్మా రామచంద్రం, మిట్టపల్లి గణేష్, బిక్షపతి, యువత నాయకులు గయజుద్దీన్, బైరి సాయి, రాకేష్, ఎండి. నవాజ్, నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు జర్నలిస్టుల పరామర్శ

చేర్యాల, ఆగస్టు 03, మనం న్యూస్: చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బీర వెంకటవ్వ (40) అనారోగ్యంతో మృతి చెందగా గురువారం జర్నలిస్టులు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. జర్నలిస్టులు మల్లిగారి బిక్షపతి, అందె అశోక్, గణేష్, తివారి, తాడెం యాదగిరి వారి కుటుంబానికి సంతాపం ప్రకటించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అదే గ్రామానికి చెందిన సొల్లు చంద్ర య్య అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఎంపిడిఓ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎండి. అఫ్జల్ బియా బానీ యశోదా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుండె పోటుతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం ప్రకటించారు.



# తెలంగాణ దేశానికే ఆదర్శం

- మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్

చిన్నకోడూరు, ఆగస్టు 03, మనం న్యూస్: తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపి ఈ ప్రాంత రైతుల కలను సాకారం చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ అన్నారు. రైతు రుణమాఫీని ప్రకటించిన సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కేసీఆర్ చెప్పారంటే ఏదైనా చేస్తారని, నాడు బీడు భూములతో ఉన్న నేలలు నేడు సస్యశ్యామలం అయ్యాయని, రైతుబంధు, రైతుబీమా అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు. రూ.1లక్ష లోపు రైతులకు రుణమాఫీ చేయాలంటూ కేసీఆర్ పచ్చజెండా ఊపారని, రైతులకు రుణవిముక్తి కల్పించాలనే సంకల్పంతో కేసీఆర్ నిర్ణయం ప్రకటించారన్నారు. రైతు రుణమాఫీ పట్ల యావత్ తెలంగాణ హర్షం వ్యక్తం చేస్తుందని, సీఎం కసీఆర్‌కు రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. ప్రతిపక్షాల జూటా మాటలను కేసీఆర్ కొట్టి పారేస్తూ రుణమాఫీ ప్రకటించడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమేష్‌చంద్ర, ఎంపిటిసి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్, సొసైటీ ఛైర్మన్ కనకనరాజు, ఎఫ్‌పిఓ ఛైర్మన్ గడ్డంవెంకట్‌రెడ్డి, రైతులు రెడ్డి రాజిరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమంలో స్వర్ణయుగం



చిన్నకోడూరు, ఆగస్టు 03, మనం న్యూస్: రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుస్తున్న కేసీఆర్ పాలన స్వర్ణయుగాన్ని తలపిస్తుందని పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ పేర్కొన్నారు. గవర్నర్ కోటాలో కుర్ర సత్యనారాయణకు ఎమ్మెల్సీ పదవిని కట్టబెట్టడంపై మండల కేంద్రంలో ఏకలవ్య సంఘం సభ్యులు సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సబ్బండ వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఎమ్మెల్సీగా సత్యనారాయణను నియమించడంపై ఏకలవ్య సంఘం సభ్యులు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉమేష్‌చంద్ర, ఎంపిటిసి శ్రీనివాస్, ఏకలవ్య సంఘం మండల అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి తిరుపతి, ఉపాధ్యక్షులు నాగరాజు, సభ్యులు యాదగిరి, సమ్మయ్య, తారవ్వ, రమేష్ తదితరులు ఉన్నారు.

## రైతుపక్షపాతి సీఎం కేసీఆర్



దుబ్బాక టౌన్, ఆగస్టు 03, మనం న్యూస్: తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఏఎంసి ఛైర్‌పర్సన్ చింతల జ్యోతికృష్ణ అన్నారు. గురువారం రోజున అక్బర్‌పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామంలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతుపక్షపాతి అని, ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు లక్ష రూపాయల వరకు రైతు రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, రైతాంగాన్ని ఆదుకునేందుకు ఉచితంగా 24 గంటల విద్యుత్‌ను, పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రూ.5 వేల రైతుబంధును కూడా ఇస్తుందన్నారు. రైతుబీమా ఏర్పాటు చేసి రైతులకు భరోసా కల్పించిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని రాద్ధాంతాలు చేసినా ఇచ్చిన మాటకు బిఆర్ఎస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు.

## జాతీయ నులిపురుగు నివారణ కార్యక్రమం



తిరుమలగిరి, ఆగస్టు 03, (మనం న్యూస్): మండలంలోని తొండ ప్రాథమిక పాఠశాలలో ఎంపీపీ నెమ్మరగొమ్ముల స్నేహలత నులిపురుగు నివారణ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలు కడుపులోని వేసుకొని నులి పురుగులను నివారించుకోవాలని చెప్పారు. ఈ మాత్రలు వేసుకోవడం వలన రక్తహీనత నివారణ పొందవచ్చని తెలిపారు. డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. మున్సిపాలిటి పరిధిలోని కస్తూర్బిగాంధీ పాఠశాల యందు నులి పురుగుల మాత్రలు పంపిణీ చేశారు. ఈసీజనల్ ద్వారా వచ్చే కండ్ల కలక గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సీహెచ్‌వో బిచ్చు నాయక్, సూపర్ వైజర్ రామచంద్ర, స్వరూపకుమారి, పల్లె దవాఖాన డాక్టర్లు శిరీష, టీచర్లు మురళి, సుష్మిత, శ్రీలత, మాదవి, దనమ్మ, ఉపాధ్యాయులు ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ

- పంపిణీ చేసిన నాయిని రాజేందర్ రెడ్డి

వరంగల్, ఆగస్టు 03, మనం న్యూస్: ఇటీవల కురిసిన భారి వర్షాల కారణంగా 29 వ డివిజన్ రామన్నపేటలో, 11 డివిజన్ పోతననగర్, రంగంపేటలో వరద ముంపుకు గురైన దాదాపు 400 కుటుంబాలకు నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నాయిని రాజేందర్ రెడ్డి గురువారం నిత్యావసర సరుకులు పంపిణి చేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 29 వ డివిజన్ డివిజన్ అద్యక్షుడు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో బాబా రాందేవ్ సత్సంగ్ మందిర్ భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, 11 వ డివిజన్ అధ్యక్షుడు గన్నారపు సంగీత్, గోల్కొండ సదానందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ఇటీవల కురిసిన భారి వర్షాల కారణంగా రామన్నపేటలో వరద ముంపుకు గురైన దాదాపు 400 మంది కుటుంబాలకు నాయిని విశాల్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణి చేసారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నగరం నీట మునిగాక ప్రజలు బయటకు వెళ్లొద్దని సూచనలు ఇస్తున్నారే తప్ప సహాయక చర్యలు చేపట్టుతున్నామని చెప్పట్లేదు, స్మార్ట్ సిటీ చేస్తామని ప్రజా ధనాన్ని వధా చేసి నేడు ఓరుగల్లు ప్రజలను వరదల్లో ముంచి నావు నుఖ్వి, నీ కుటుంబం, మీ నాయకులు మాత్రం ఫార్మ్ హౌస్‌లు కట్టుకుని సుఖంగా



నిద్ర పోతున్నారు నేడు వరంగల్ ప్రజలు నీట మునిగి ఆర్థికంగా నష్ట పోయి తినడానికి తిండి, తాగడానికి నీళ్ల లేక అవస్థలు పడుతున్నారు వరద బాధితులకు కనీసం నిత్యావసర సరు కులు కూడా ప్రభుత్వం ఇవ్వడం లేదు ఇక్కడ పేద ప్రజలు బిక్కు బిక్కు మంటూ బ్రతుకుతున్నారు. వరద ముంపుకు గురై సర్వం కోల్పోయిన ప్రజలకి తక్షణమే 50 వేలు ఆర్థిక సహాయం ప్రకటించి అందజేయాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని వారికి మనో ధైర్యాన్ని కల్పిస్తూ భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, బుద్ధ లత, కార్పొరేటర్ గా పోటి చేసిన అభ్యర్థి సిరిమల్లె చెన్నమల్లు, డివిజన్



అద్యక్షులు ఓరుగంటి పూర్ణ, గన్నారపు సంగీత్, గోల్కొండ సదానందం మొహమ్మద్ సమద్, జి శివ ప్రసాద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు పల్లకొండ సతీష్, తౌటి రెడ్డి రవీందర్ రెడ్డి, గుండ కష్ణం రాజు, సౌరం కుమార స్వామి, సౌరం బాలకష్ణ, దినేష్, కష్ణ, ఎం లక్ష్మన్, పాకాల మురళి, వీరమని, క్రాంతి, శ్రీకాంత్, నవీన్, కుమార్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు



వరంగల్ టౌన్, ఆగస్టు 03, మనం న్యూస్: ఆత్మీయ స్నేహితులు, వివిద పార్టీల శాసన సభ్యులు, ఇతర పార్టీల ప్రతినిధులు, చేత వరంగల్, హన్మకొండ ప్రాంతాల్లో అజాత శత్రువు గాంధేయ వాది బొద్దిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగ జరిగినవి.

## జాగ్రత్తలు వహిస్తే కండ్ల కలక వ్యాధి దరి చేరదు



కాటారం, ఆగస్టు 03, మనం న్యూస్: రాష్ట్ర వ్యాప్తంగా కండ్ల కలక వ్యాధితో బాధ పడుతుండగా అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా కండ్ల కలక వ్యాధి మన దరిచేరదని కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య గురువారం అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండ్ల కలక వ్యాధి ఉన్నవారు లిక్విడ్ తో హ్యాండ్ వాష్ చేసుకుని చేతులను శుభ్రంగా కడుక్కోవాలి అన్నారు. చేతులు కడుక్కోకుండా మన కండ్లను తుడుచుకోవడం, తాకడం ద్వారా కండ్లకలక వ్యాధి ఇంకా ఇబ్బంది పెడుతుంది అన్నారు. స్కూల్లో, కళాశాలలు పాఠశాలలు జన సమూహాల్లో ఏ ఒక్కరికి వచ్చిన మిగిలిన వారికి వేగంగా వ్యాప్తి చెందే అవకాశం ఉందని కాబట్టి మండల ప్రజలు చేతులను శుభ్రంగా కడుక్కోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించడం తోపాటు కండ్ల కలక రాకుండా జాగ్రత్త పడవచ్చు అని పేర్కొన్నారు.

## మల్హార్ రైతన్నల సంబురాలు



మల్హార్, ఆగస్టు 3, మనం న్యూస్: 19 వేల కోట్ల రుణాలను మాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిం డటంతో రైతులు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిణి రాకేష్ ఆదేశాల మేరకు మల్హార్ మండలవ్యాప్తంగా రైతులు సంబురాలు జరుపుకున్నారు. కొయ్యూరు, తాడిచెర్ల, మల్లారం సెంటర్లో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిశేకాలు చేస్తు న్నారు. పెద్ద ఎత్తున టపాకాయలు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, రైతుబంధు సమితి మండలాధ్యక్షులు గోనే శ్రీనివాస రావు, తాడిచెర్ల పీఎసిఎస్ చైర్మన్ మల్కా సూర్యప్రకాష్ రావు, పీఏసీఎస్ డైరెక్టర్లు సుంకు రాము, పోట్ల రాజమ్మ రాజయ్య, బీఆర్ఎస్ పార్టీ నాయకులు వాల యాదగిరి రావు, సర్పంచ్ సిద్ది లింగమూర్తి, కొడారి బాపు, కుంభం సురేష్ రెడ్డి, అవిర్నేని పురుషోత్తం రావు, వారణాసి హరిప్రసాద్, కుంభం బాపురెడ్డి, ముదుగంటి సుధాకర్ రెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వేల్పుల శేఖర్, వార్డు మెంబర్ వేల్పుల సరిత చెందర్, వేమునూరి ప్రవీన్ రెడ్డి, తెప్పల రజిత రెడ్డి, లింగన్నపేట శివయ్య, మోత్కూరి చెంద్రయ్య, మంథని మధూకర్, చెట్లపల్లి రాజయ్య, కోట చెంద్రమౌళి, ఎడ్ల పెద్ద నారాయణ, మల్కా రాజబాపు, ఐత స్వామి, వెన్నపురెడ్డి తిరుపతి రెడ్డి, తోటపల్లి మహేందర్ రెడ్డి, ఎడ్ల రాములు, గానవేన రాజవీరు, తోటపల్లి రమేశ్, తదితరులు ఉన్నారు.

## కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



ఆర్మూర్, ఆగస్టు 03, (మనం న్యూస్): ఆర్మూర్ నియోజకవర్గానికి 120 కోట్ల రూపాయలతో నూతన ఇరిగేషన్ లిఫ్ట్‌లు మంజూరు చేసినందుకు గురువారం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో కేసీఆర్‌కి ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలిపిన నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే



నిజామా బాద్, ఆగస్టు 03, (మనం న్యూస్): టి ఎస్ ఆర్ టి సి ని ప్రభుత్వం విలీనం చేసిన నేపథ్యంలో మరియు రైతులకు రుణాలు మాపి చేయాలని నిర్ణయించి నందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు.

# ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తపస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ డిమాండ్

రేగొండ, ఆగస్టు 3, మనం న్యూస్: అపరిష్కతంగా ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని టీపీయూఏస్ రాష్ట్రా ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో గురువారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నవాత్ సురేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి కూడా ఉపాధ్యాయ సమస్యలు అపరిస్కతంగా ఉన్నాయని, సెప్టెంబర్ 2004 తర్వాత నియామకమైన ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల పెను భూతంగా మారిన సిపిఎస్ ను రద్దు చేయాలని పోరాటం చేసిన ఎలాంటి ఫలితం లేదు అన్నారు. జీవో 317 వల్ల స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు వెళ్లడానికి అవకాశం కల్పించాలని, పిఆర్సి కమిటీని వెంటనే వేసి మధ్యంతర భతి కల్పించాలన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి పదోన్నతులు, బదిలీలను వెంటనే చేపట్టి, పండిట్, పీఈటీ ఉపాధ్యాయుల అప్ గ్రేడషన్ చేయాలని



పేర్కొన్నారు. అపరిస్కతంగా ఉన్నటువంటి జిల్లా కేంద్రంలో ఈనెల 10న తపస్ చేపట్టబోయే జిల్లా స్థాయి ధర్నాను మరియు 19న చేపట్టబోయే రాష్ట్ర స్థాయి ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు ములకల్ల తిరుపతి ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మారబోయిన మహేందర్, రేగొండ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏదుల మనోహర్, పడిదేల భాస్కర్ రావు, తపస్ బాధ్యులు లక్ష్మయ్య, శంకర్ రావు, బాపు రెడ్డి, కష్ణమూర్తి, బిక్షపతి, కేదారి తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో బీసి బిల్లు ప్రవేశపెట్టాలి

- చట్టసభలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- 8వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని బీసీ లందరూ విజయవంతం చేయాలి
- జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య

మల్హార్, ఆగస్టు 03, మనం న్యూస్ : బీసీ బిల్లును తక్షణమే పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జాతీయ బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి విజయగిరి సమ్మయ్య డిమాండ్ చేశారు. గురువారం నాడు కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో సమ్మయ్య మాట్లాడుతూ దేశంలో 56 శాతం ఉన్న బీసీలను రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు కొరకు మాత్రమే వాడుకొని ఓట్ల అనంతరం బీసీ లను అణగదొక్కుతున్నారని సమ్మయ్య మండిపడ్డారు.



బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కష్ణయ్య 45 సంవత్సరాలుగా బీసీ కులాల గురించి ఎన్నో ఉద్యమాలు చేశారని, అనేక సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూ బీసీల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తు న్నారనీ అన్నారు. చట్టసభలో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీ కులగనన చేయాలని, బీసీ ఉద్యోగ ప్రవేశంలో రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్రంలో బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీలందరూ సామాజిక న్యాయం కోసం ఐక్యంగా ముందుకు పోవాలని అన్నారు. ఈనెల 8 వ తేదీన నిర్వహించనున్న చలో ఢిల్లీ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా బీసీ నాయకులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని విజయగిరి సమ్మయ్య కోరారు.

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి






- బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలు
- కాంగ్రెస్ నేతలు

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 3 (మనం న్యూస్): నిజామాబాద్ కామారెడ్డి ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ అధికారం కోసమే పని చేయాలని రాష్ట్ర ,జిల్లా నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం బాల్కొండ నియోజకవర్గంలోని లలిత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ముత్యాల సునీల్ రెడ్డి తోపాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ రెడ్డికి ఘనంగా ఆహ్వానం పలికారు. అంతకుముందు ముత్యాల సునీల్ రెడ్డి చేరిక సందర్భంగా బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సభలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ టికెట్ రానివారు నిరాశ చెందవద్దని, సర్వే ప్రకారమే టిక్కెట్లు దక్కుతాయని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారం సాధించడమే లక్ష్యంగా కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ ఫ్యామిలీ దేశంలోనే అత్యంత దోపిడీ పాలన సాగిస్తోందన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు రెండూ తోడు దొంగలేనన్నారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ మాట్లాడుతూ తెలంగాణ నినాదంతో పదేళ్లుగా కేసీఆర్ దోపిడీ పాలన సాగించారని ఆరోపించారు. సర్వేలన్నీ కాంగ్రెస్ వైపే ఉన్నాయన్నారు. సర్కారు ఇచ్చే రుణమాఫీ కేవలం వడ్డీ కే సరిపోతుందని, ఆయన చేసేది రుణ మాఫీ కాదని, వడ్డీ మాఫీ మాత్రమేనని వ్యాఖ్యానించారు. మంత్రి ప్రశాంత్ రెడ్డి గంజాయి వ్యాపారం చేస్తుంటే ఢిల్లీ లో ఎమ్మెల్సీ కవిత సారాయి వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. దోపిడీ సొమ్ముతో ఎమ్మె ల్యేలు కేసీఆర్‌కు కప్పం కడుతున్నారని, అధికార పార్టీ నేతలు ఆర్టీసీ ఆస్తులు కబ్జా చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి మాట్లాడు తూ తెలంగాణలో కేసీఆర్ నైజాం పాలన సాగిస్తున్నారని, ఎన్నికలు వస్తున్నాయని హామీలు గుప్పిస్తున్నారన్నారు. ఓట్ల కోసం బీజేపీ మత విద్వేషాల రెచ్చగొడుతోందని, కాంగ్రెస్ పథకాలనే బీఆర్ఎస్ కాఫీ కొడు తోందని వ్యాఖ్యానించారు. ప్రజలు కాంగ్రెస్ పాలన కోరుకుంటు న్నారని, ఈ నేపథ్యంలో విబేధాలు పక్కన పెట్టి నాయకులంతా అధికా రమే లక్ష్యంగా కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిజా మాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలతో పాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

ఆర్మూర్, ఆగస్టు 3 (మనం న్యూస్): రైతులకు రుణమాఫీ అమలు చేయడాన్ని హర్షిస్తూ ఫతేపూర్ గ్రామ సర్పంచ్ కొత్తపల్లి లక్ష్మి లింబాద్రి, ఎంపిటిసి సభ్యులు, గ్రామస్థులు కలిసి సిఎం కెసిఆర్, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చిత్రపటాలకు గురువారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు, గ్రామ రైతులు, సిఎం, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు.



## వరద బాధితుల కోసం విరాళాలు సేకరించిన సీపీఐ



కాజీపేట, ఆగస్టు 3, మనం న్యూస్ : గత వారం పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు జిల్లాలోని మోరంచ గ్రామ ప్రజలు 40 మంది చనిపోయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపిఐ జిల్లా సమితి సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ అన్నారు. వరద బాధితుల సహాయం కొరకు గురువారం విరాళాలు సేకరణ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు రాస మల్ల దీన మాలోత్ శంకర్ నాయక్, గోకల రాజయ్య, రాజారపురత్నం, గట్టయ్య, జాన పట్ల మంజుల, రాసమల్ల కుమార్, రాజారపురత్నం, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ బదిలీ ఉత్తర్వులు రద్దు



బోధన్, ఆగస్టు 3, (మనం న్యూస్): వివిధ నాటకీయ పరిణామాల నేపథ్యంలో బోధన్ ఎసిపి కిరణ్ కుమార్ బదిలీ ఉత్తర్వులను ఉన్నతాధికారులు రద్దు చేశారు.వారం తిరగక ముందే బదిలీ అయిన కిరణ్ కుమార్ ను తిరిగి బోధన్ ఎసిపి గా నియమిస్తూ ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అయన స్థానంలో ఉన్న విజయ్ సారథిని నిజామాబాద్ సిసిఎస్ ఎసిపి గా నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



సూర్యాపేట టౌన్, ఆగస్టు 03, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న విశ్వాసంతో ఇతర పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు పార్టీ కండువ కప్పుకుంటున్నారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన ఆధ్వర్యంలో పట్టణంలోని 17వ వార్డు చింతల చెరువుకు చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసినవారందరికి తప్పకుండా సముచిత స్థానం లభిస్తుందని అన్నారు. విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి నిర్లక్ష్యంతో నియోజకవర్గ అభివృద్ధి వెనుకబడిపోయిందని, ఈ కారణం చేతే అనేకమంది కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని పేర్కొ న్నారు. ఎన్నికల నాటికి ఇతర పార్టీల నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు ఊపందుకుంటాయన్నారు. చింతల చెరువులో శ్మాసన వాటిక సమస్యను నెరవేరుస్తానని హామి ఇచ్చారు. ఐతగాని సైదులు, రేగటి సైదులు ఆధ్వర్యంలో వార్డుకు చెందిన నాయకులు పార్టీలోకి చేరార ని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పెద్దిరెడ్డి రాజా, స్వామి నాయుడు, శనగాని రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ ప్రకటనతో అంబరాన్నంటిన సంబురాలు

- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

కోటపల్లి, ఆగస్టు 3, (మనం న్యూస్): తెలంగాణ రైతుల సంక్షేమం వ్యవసాయం అభివృద్ధి లక్ష్యంగా ఎన్ని కష్టాలు వచ్చినా రుణమాఫీ ప్రకటించడంతో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, టపాసులు పేల్చి, స్వీట్లు పంచుకొని రైతులు అంబరాన్ని అంటే విధంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు, రైతులు మాట్లాడుతూ రైతులకు పంతొమ్మిది వేయిల కోట్ల రూపాయల మాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం ఇచ్చిన మాటకు కేసీఆర్ కట్టుబడి ఉన్నాడని హర్షం వ్యక్తం చేశారు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రైతులకు రైతు బంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్, సాగునీరు రైతు రుణమాఫీ పథకాల ద్వారా వ్యవసాయ రంగ అభివృద్ధికి పాటుపడుతున్న కెసిఆర్ రైతు బాంధవుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కరీంపూర్ సర్పంచ్ అనిల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాములు, చైర్మన్ రామచంద్ర రెడ్డి, సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మాది మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్, ఎంపీపీ వైస్ చైర్మన్ దశరథ గౌడ్, కోటపల్లి గ్రామ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, ఇందోలు గ్రామ సర్పంచ్ రామ్ చందర్, సీనియర్ నాయకులు లకాకుల మల్లేశం, పతంగి పాండు, సదానందం, మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి లాలయ్య, మత్స్య శాఖ చైర్మన్ రావిరాల ఆనంద్, యువ నాయకులు దినేష్ వివిధ గ్రామాల సర్పంచ్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



తాండూర్, ఆగస్టు 3, మనం న్యూస్: రైతు సంక్షేమానికి కృషి చేస్తూ సీఎం కేసీఆర్ రైతుల పాలిట రైతు బాంధవుడు అయ్యారని తాండూరు బీఆర్ఎస్ నేతుల, రైతులు అభివర్ణించారు. గురువారం తాండూరు బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అప్పూ(నయూం) ఆధ్వర్యంలో పట్టణంలోని నెహ్రూ గంజ్ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భగా పలువురు మాట్లాడుతూ దేశంలో ఏముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం కేసీఆర్ రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతు బంధు ద్వారా పంటలకు పెట్టుబడి, రైతులకు బీమా పథకాలను అమలు చేసి రైతుల వ్యవసాయాన్ని పండగలా మార్చారని అన్నారు. తాజాగా రైతులకు రూ. 1 లక్ష రుణమాఫీ చేయాలని నిర్ణయించడం హర్షణీయమన్నారు. రైతులందరు సీఎం కేసీఆర్ కు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలు, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సంతోష్ గౌడ్, కౌన్సిలర్లు విజయాదేవి, సుమిత్ గౌడ్, ఉపట్టణ ఉపాధ్యక్షులు హరి హర గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, నేతలు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యతనిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్, ఆగస్టు 3, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, గురువారం నాడు వారి నివాస ఆవరణలో, వికారాబాద్ జిల్లాకు ధారూర్ మండలానికి నూతనంగా మంజూరైన 108 అంబులెన్స్ నూతన వాహనాన్ని ప్రారంభించారు. నూతనంగా మంజూరైన అంబులెన్స్ ధారూర్ మండల కేంద్రంలో ఉంటుందని, వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అత్యవసర సేవలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త టాస్క్‌లతో ఫ్యామిలీ నెం.1




సూర్యాపేట టౌన్, ఆగస్టు 03, మనం న్యూస్: 6 నుండి జీ తెలుగులో సరికొత్త టాస్క్‌లతో, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులకు నచ్చే విధంగా నూతన ఫ్రోగ్రాంను ప్రారంభిస్తున్నట్లు జీతెలుగు చానెల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ కుటుంబాలతో కలిసి ఈ ప్రోగ్రాంలో సందడి చేయనున్నట్లు పేర్కొన్నారు. హోస్టులుగా యాంకర్ రవి, రోహిణిలు పాల్గొనున్నారని, ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. సూపర్ క్వీన్, లేడీస్ యండ్ జంటిల్‌మ్యాన్ వంటి షోలతో అలరించిన జీతెలుగు సరికొంత హంగులతో అలరించడానికి ప్రేక్షకుల ముందుకు వస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొనే 8 కుటుంబాలు అదిరిపోయే టైమింగ్, కామెడీ పంచులతో ప్రేక్షకులకు ఆనందాన్ని ఇస్తారని, వారం, వారం ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా టాస్క్‌లు ఉంటాయని, వినోదంతో పాటు తమ జీవితాల్లోని ఒడిదుడుకలను, ఎదుర్కోన్న పరిస్థితులను, సాధించిన విజయాలను, కష్టనష్టాలను, ప్రేమ కథలను, ఆశ్చర్యకరమైన సంఘటనలను ఈ షో ద్వారా ప్రేక్షకులతో పంచుకోనున్నట్లు తెలిపారు. ఈ నెల 6న ప్రారంభ రోజున లాంచ్ ఎపిసోడ్‌ను ఆధ్యాంతం 3 గం. పాటు వినోదాన్ని పంచుతున్నట్లు పేర్కొన్నారు. ఉస్తాద్ చిత్ర బృంధం ఈ షోలో పాల్గొంటారని, ఆటలు, పాటలు, పంచులు వంటివి ప్రేక్షకులను కట్టిపడేసేలా ఉంటాయని, ఈ కార్యక్రమాన్ని వీక్షకులు ఆదరించాలని కోరారు.

## బిడ్డకు ముర్రుపాలు ఎంతో శ్రేష్టమైనవి



తుంగతుర్తి, ఆగస్టు 3, (మనం న్యూస్): ముర్రుపాలు బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రమీల అన్నారు. గురువారం మండల పరిధిలోని బండరామారాం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన తల్లిపాల ఆమె మాట్లాడుతూ గర్భిణీలు, బాలిం తలు పౌష్టికరమైన ఆహారాన్ని తీసుకోవాలన్నారు. పుట్టిన ప్రతి పాపకు ఆరు నెలల వరకు తల్లిపాలను తాగించాలన్నారు. దీని వలన పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెంపొందించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ ఆకారపు పూలమ్మ, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## వీరశైవ జంగం సమాజ అభివృద్ధికి కృషి

- వీరశైవ జంగం సమాజ కార్యవర్గ సభ్యులకు సన్మానం
- రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్



తాండూర్, ఆగస్టు 3, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా తాండూర్ వీరశైవ జంగం సమాజ అభివృద్ధికి తన తోడ్పాటు అందిస్తానని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. తాండూర్ భద్రేశ్వర ఆలయంలో నూతనంగా ఎన్నుకోబడిన జంగం సమాజ కార్యవర్గ సభ్యులను శుభప్రద్ పటేల్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఆధ్యాత్మికతకు పెద్ద పీట వేశారన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో జంగం సమాజానికి తగిన ప్రాధాన్యత కల్పించేలా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. జంగం సమాజానికి అండగా ఉంటామన్నారు. తాండూర్ జంగం సమాజానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని శుభప్రద్ పటేల్ తెలిపారు. అనంతరం జంగం సమాజ సభ్యులు రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ను గ్రాండ్ గా సన్మానించారు. తెలంగాణ ఉద్యమం లో శుభప్రద్ పటేల్ చేసిన పోరాటం మరవలేనిదన్నారు. తాండూర్ ప్రాంతం లో శుభప్రద్ పటేల్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. శుభప్రద్ పటేల్ కు వీరశైవ జంగం సమాజ ఎల్లప్పుడు అండదండాలు ఉంటామ న్నారు. భవిష్యత్‌లో శుభప్రద్ పటేల్ మరిన్ని పదవులు అనుభ వించా లని పూజారులు అశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగం సమాజ అధ్యక్షులు నీలకంఠం స్వామి, అధ్యక్షులు శివకుమార్, ప్రధాన కార్యదర్శ మఠవ నిరంజన్ స్వామి, కార్యావర్గ సభ్యులు పరమేశ్వర్ స్వామి, బసప్ప స్వామి, సంతోష్ కుమార్ స్వామి, చందు స్వామి తో పాటు శుభప్రద్ యువసేన సభ్యులు భాను ప్రసాద్, ఇందూర్ కుర్వ బాలు, విజయ్, హరీష్, శ్రీశైలం, సచిన్,నరేష్ గౌడ్ చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితో మండల వ్యాప్తంగా గొర్రెల పంపిణీ

- గొర్రెల ఉత్పత్తిలో రాజస్థాన్‌ను అధిగమించి తెలంగాణ నెంబర్ వన్ స్థానాన్ని చేరింది
- మండల వ్యాప్తంగా మొదటి విడత 688 యూనిట్ల పంపిణీ
- రెండవ విడతలో 580 యూనిట్ల పంపిణీకి నేటితో స్వీకారం
- మండల పరిధిలోని యాదవ, కురుమ వర్గాలకు ఈ పథకంతో అత్యధిక ప్రయోజనం
- ఎంపీపీ బాలేశ్వర గుప్తా



యాలాల్, 3 ఆగస్టు, మనం న్యూస్:దేశంలోని గొర్రెల పంపిణీ పథకం ద్వారా గొర్రెల ఉత్పత్తిలో రాజస్థాన్ ను అధిగమించి తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచిందని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. గురువారం యాలాల మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామంలో రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని మండల పశు వైద్యాధికారి శ్రీకర్ రెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు 1.28 కోట్లు ఉండగా ఇప్పుడు ఇది 1.91 కోట్లకు పెరిగిందన్నారు. మండల వ్యాప్తంగా 580 మంది లబ్ధిదారులు గొర్రెల పంపిణీ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. నేడు 18 యూనిట్లను అందించడం జరిగిందన్నారు. విడుదల వారీగా దరఖాస్తు చేసుకున్న వారందరికీ అందించడం జరుగుతుందన్నారు. జుంటుపల్లి గ్రామంలో 13 యూనిట్లను అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా రెండు యూనిట్లు చెన్నారం, రెండు యూనిట్లు కోకట్, ఒక యూనిట్ అచ్యుతాపూర్ లలో పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఒక యూనిట్ ధర ఒక లక్ష 75 వేలు గా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ స్వరూపారాణి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడికి కేశవులు చేయూత

- ఆపన్న హస్తం అందించిన ఆర్సీ గౌడ్
- రూ. 4 వేలతో నిత్యవసరుకుల పంపిణీ



తాండూర్ ఆగస్టు 3 మనం న్యూస్: తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్పంచుకున్న ఉద్యమ కారుడి గోసను చూడలేక తాండూరు మండల బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు ఆర్.చంద్రశేఖర్ గౌడ్(ఆర్సీ గౌడ్) చలిపోయారు. ఆపదో ఉన్న ఉద్యమ కారుడకు సొంత ఖర్చులతో నిత్యవసర వస్తువులు అందించి ఆపన్న హస్తం అందించారు. వివరాల్లోకి వేళితే.. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కేశవులు చురుగ్గా పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో ఉద్యమంలో అందరిని చైతన్య పరిచారు. ప్రస్తుతం అతని పరిస్థితి దయనీయంగా మారింది. పొట్ట కూటికోసం కూలీ పనులకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.దీంతో కేశవులు తాండూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు ఆర్సీ గౌడ్ను కలవడంతో నిస్సాయ స్థితిలో ఉన్న అతనికి చేయూతను అందించేం దుకు ముందుకొచ్చారు. వెంటనే స్పందించిన ఆర్సీ గౌడ్ ఉద్యమ కారుడు కేశవులకు తన సొంత ఖర్చులతో రూ. 4వేలతో నిత్యవసర సరుకులను అందించారు. ఉద్యమంలో చురుగ్గా ఉన్న కేశవులకు ఏమాత్రం కృంగిపోవద్దని, ధైర్యంగా ఉండాలని మనోధైర్యం నింపారు. ఇదిలా ఉండగా ఆర్సీ గౌడ్ ఇప్పటి వరకు ఎంతో మందికి మానవతా దృక్పథంతో సాయం అందించారు. తాజాగా ఉద్యమ కారుడుకు చేయూతనం దించడం పట్ల పార్టీ నేతలు ఆర్సీ గౌడ్కు అభినందనలు తెలిపారు.

## రైతులకు రుణమాఫీ చేయడం హర్షణీయం

- ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా



యాలాల, ఆగస్టు 3, మనం న్యూస్ : రాష్ట్రంలోని రైతులకు రుణమాఫీ చేయడం అర్చనీయమని ఎంపీపీ బాలేశ్వర గుప్తా అన్నారు. గురువారం యాలాల మండలంలోని జుంటుపల్లి గ్రామంలో చావటి దగ్గర రైతులతో కలిసి సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాట్లాడుతూ..... దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో రైతాంగాన్ని రాజు చేయడంలో సీఎం కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అందులో భాగంగా రైతులకు రైతుబంధు, రైతు బీమా, రైతులతో అధికారులు ముఖాముఖి కావడానికి మండలంలోని ఆయా క్లస్టర్లలో రైతు వేదికలను నిర్మించారని గుర్తు చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని ఆయా గ్రామాలలోనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, మద్దతు ధర చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీపై కందులు పెసర్లు కూడా అందజేశారు అన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కు దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు అభివృద్ధి చెందుతుందన్నారు. అనంతరం రైతులు ఒకరు ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి, ఎంపీటీసీ స్వరూప రాణి వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ శేఖర్, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా తెలంగాణ మాదిరి రైతు సంక్షేమం

- అందించేందుకు దృఢ సంకల్పంతో ఉన్న కేసీఆర్ సార్
- ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్





వికారాబాద్, ఆగస్టు 3, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు,వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్,గురువారం నాడు వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో రైతు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ గారి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.తెలంగాణ ప్రజలకు తెలంగాణ రైతాంగానికి ఏ సందర్భంలో ఏం కావాలో ముఖ్యమంత్రి గౌరవ కేసీఆర్ గారికి తెలుసని తెలంగాణ ప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. ప్రతిపక్షాల ప్రగల్బాల మాటలు నమ్మరాదని, వాళ్ళు అధికారంలో ఉన్న ఏ రాష్ట్రాల్లో కూడా తెలంగాణ లాంటి రైతు సంక్షేమ విధానాలను అమలు చేయడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కిషన్





పెద్దేముల్, ఆగసస్టు, (మనం న్యూస్): పెద్దేముల్ మండల నూతన తహసీల్దార్గా కేతావత్ కిషన్ గురువారం బాధ్యతలను చేపట్టారు. ఇదివరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసిల్దార్ విద్యాసాగర్ రెడ్డి ఎన్నికల బదిలీల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. సంగారెడ్డి జిల్లాలో విధులు నిర్వహిస్తూ తహసీల్దార్ కేతావత్ కిషన్ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కేతావత్ కిషన్ మాట్లాడుతూ పెద్దేముల్ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం మండల డిప్యూటీ తాసిల్దార్ మహేష్.ఆర్ఐ రాజు రెడ్డి. బసంత్ రెడ్డి. నూతనంగా వచ్చిన తాసిల్దార్ కు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జూనియర్ అసిస్టెంట్ అవినాష్. ధరణి ఆపరేటర్ ముస్తఫా.అటెండర్ రమేష్. వీఆర్ఏ. నరేష్. రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోట్ల సర్కార్ సొమ్ము... ఏటిపాలు..!

- మూడు సంవత్సరాలు గడిచిన చెక్ డ్యాంను పూర్తి చేయని వైనం
- కట్టలు పోయకుండా వదిలేసిన గుత్తేదారుడు
- దీంతో నీరు నిలువ లేకుండా పోతున్న దృశ్యం
- పలుమార్లు అధికారులు నోటీసులు ఇచ్చిన కాంట్రాక్టర్ బేఖాతర్



సూర్యాపేట/తిరుమలగిరి, ఆగస్టు 03, మనం న్యూస్: అన్నదాతల ప్రయోజనం కోసం...... ప్రభుత్వం కోట్లు వెచ్చించి వాగుల్లో చెక్‌డ్యాంలు నిర్మిస్తుంటే..... ఇది కొంతమంది గుత్తేదారులకు కాసుల పంటగా పరిణమించింది..... ప్రభుత్వ టెండర్ల ద్వారా పనులను దక్కించుకుని నాణ్యత లేని నిర్మాణాలను చేపడుతూ కోట్లను దండుకుంటున్నారనే ఆరోపణలు, స్థానిక ప్రజల నుండి వినపడుతుంది..... వివరాల్లోకి వెళితే...... తిరుమలగిరి మండల పరిధిలోని బిక్కేరు వాగు చెక్ డ్యాం నిర్మించటం జరిగింది..... నిర్మాణలోపం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల స్థానిక రైతులకు ప్రయోజనంలేకుండా పోయింది....... ఈ చెక్ డ్యాం నిర్మాణానికి ప్రభుత్వం రూ. 10.5 కోట్లు కేటాయించిన విషయం తెలిసిందే...... ప్రభుత్వ సొమ్ము ఏటిపాలైందన్న తీరుగా ఈ చెక్‌డ్యాం నిర్మాణాన్ని చూస్తే ఇట్టే అర్థం అవుతుంది..... మండల పరిధిలోని తాటిపాముల, జానకి పూరం సరిహద్దుల మద్యనున్న బిక్కేరు వాగులో నూతన చెక్ డ్యాంను ఇటివల నిర్మాణించారు....... ఈ చెక్ డ్యాం నిర్మాణం సదరు కాంట్రాక్టర్ దక్కించుకుని గత 2020 మేనెలలో పనుల ప్రారంభానికి శ్రీకారం చూట్టారు..... అప్పటి నుండి నత్తనడకన నిర్మాణ పనులు చేస్తు ఇటివల కాలంలో నే కేవలం చెక్‌డ్యాం ఏటికి అడ్డంగా కట్ట పూర్తి చేసి, సదరు కాంట్రాక్టర్ వదిలేశారు. చెక్ డ్యాంకు రెండు పక్కల కిలో మీటర్ వరకు, క్రింది భాగం వరకు రాతి కట్టడాలు కట్టకుండా గుత్తేదారుడు వదిలేయడంతో ఇటివల కురిసిన భారి వర్షాలతో వచ్చిన వరద నీరు జానకిపురం వైపు చెక్ డ్యాం చివరినుండి భూమి కోతకు గురై వచ్చే నీరు నిలువవుండకుండా అటుపక్కనుండే వెళ్లిపోయింది..... ఈ చెక్‌డ్యాం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి చేసినట్లుఅయితే నీటివిలువ 0.25 టిఎంసిలు ఉంటుంది...... ఈ నీటినిలువతో 5 కిలోమీటర్ల వరకు వ్యవసాయం చేసుకునే అన్నదాతల బోర్లకు నీటిమట్టం పెరిగే అవకాశం ఏర్పడుతుం ది..... అంతేకాకుండా 1600 నుండి 2000 ఎకరాల వర కు సాగు ఆయకట్టుకు నీరు అందించే అవకాశం మెరుగ్గా ఉంటుంది. అయితే గుత్తే దారుడు నిర్మాణం పూర్తి చేయకుండా వదిలేసి వెళ్లడంతో రైతులకు ప్రయోజనం లేకుండా పోయింది..... దీంతో పలువురు అన్నదాత లు అసహనం వ్యక్తం చేస్తున్నారు....... 12 నెలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తి కావాల్సి చెక్ డ్యాంను కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మూడు సంవత్సరాలుగా నిర్మాణం కొనసాగిందంటే పరిస్థితి ఏమిటో ఇట్టే అర్థం అవుతుంది....... దీనికి సంబంధించిన ఉన్నతాధికారులు పలుమార్లు నోటీసులను జారీ చేసిన నిర్మాణాన్ని మాత్రం నత్తనడకన కొనసాగిస్తు అధికారుల నోటీసులను బేఖతరు చేస్తు ఇటివల కాలంలో అసంపూర్తిగానే చెక్ డ్యాంను నిర్మించి, వదిలేసి వెళ్లిపోయారు......... ఇప్పటికైన చెక్ డ్యాం నిర్మాణ లోపాలను ఐబి అధికారులు గుర్తించి నిబంధనల ప్రకారం చెక్ డ్యాంకు పై భాగంలో రెండు వైపులా కింది భాగంలో బన్స్ పూర్తి చేసి నీరు నిలువ ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానిక రైతులు డిమాండ్ చేస్తున్నారు.



**ఇంకా పనులు పూర్తికాలేదు: ఐబిఈఈ విజయ్**

తాటిపాముల గ్రామంలో రూ. 10.5 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాం పనులను ఇంకా పూర్తి చేయకుండా వదిలేయడంతో కోతకు గురైందని పేర్కొన్నారు. అయితే చెక్ డ్యామ్‌కుపై భాగాంలో రెండు వైపులా బన్స్‌ను పూర్తి చేసినట్లు అయితే ఖచ్చితంగా కోతకుగురికాకుండా నీరు నిలువ ఉంటుందని, ఏదిఏమైనా అసంతృప్తిగా వదిలేసిన పనులను త్వరిత గతిన పూర్తి చేసి రైతులకు నీరు అందించేలా చర్యలు చేపడుతామని ఈఈ విజయ్ మనం ప్రతినిధికి తెలిపారు.

## ఏకకాలంలో రూ.2 లక్షలు మాఫీ



సూర్యాపేట టౌన్, ఆగస్టు 03, మనం న్యూస్: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏకకాలంలో రూ. 2లక్షలు రైతు రుణమాఫీ చేస్తామని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం నుండి నియోజకవర్గంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ- యూత్ డిక్లరేషన్ మున్సిపాలిటీలోని 25వ వార్డునుండి ప్రారంభించి, గురువారం 26వ వార్డులో నాయకులు, కార్యకర్తలతో కలిసి చేపటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... దేశానికి స్వాతంత్ర్యం, తెలంగాణను ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనేనని గుర్తు చేశారు. తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్సార్ రైతు రుణమాఫీ చేశారని అన్నారు. సీఎం కేసిఆర్ గత ఐదు సంవత్సరాలుగా రుణమాఫిని పక్కన పెట్టి బుధవారం హడావుడిగా రైతు రుణమాఫి అని ప్రకటన చేయడం సిగ్గుమాలిన పనన్నారు. రైతులు తీసుకున్న రుణాలకు వడ్డిలు తడిసిమోపెడయ్యాయని పేర్కొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆర్టీసిని ప్రభుత్వ పరం చేయడం, రైతులకు రుణాలు మాపి చేయడం స్టంటేనని అన్నారు. వరంగల్ బహిరంగ సభలో రాహుల్ గాంధీ ఆవిష్కరించిన రైతు డిక్లరేషన్, ప్రియాంక గాంధీ సరుర్‌నగర్‌లో చేసిన యూత్ డిక్లరేషన్‌లోని సంక్షేమ పథకాలను వివరించడానికి పట్టణంలోని 48 వార్డులలో గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన పేదవారికి రేషన్‌కార్డు, వృద్ధులకు రూ. 4వేల పెన్షన్, గృహ నిర్మాణానికి రూ. 5లక్షలు, ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ, రైతులకు ఉచిత విద్యుత్‌ను, పండించిన పంటకు గిట్టుబాటు ధర, గృహిణిలకు వంట గ్యాస్ రూ. 500 వంటి సంక్షేమ ఫలాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పెద్దిరెడ్డి రాజా, షఫీ ఉల్లా, దేవేందర్, రంగారెడ్డి, రమేష్‌నాయుడు, శనగాని రాంబాబు, స్వామి, నామ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమాన్ని, అభివృద్ధిని విస్మరించేది లేదు





సూర్యాపేట టౌన్, 03, మనం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని, అభివృద్ధిని ఎప్పటికి విస్మరించదని డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం కార్యాలయంలో రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట రుణాలను మాఫీ చేసిన ముఖ్యమంత్రి కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మాట ఇచ్చిన ప్రకారం సిఎంకేసిఆర్ రుణమాఫీ చేపట్టారని, కరోనా ఉపద్రవల వలన కొంత జాప్యం జరిగిందని పేర్కొన్నారు. రైతుబంధు, ఉచిత విద్యుత్, రైతుబీమా, సాగునీరు చిత్తశుద్ధితో నిరాటకంగా కొనసాగిస్తునే ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ వాసు, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్, ఆవుల అంజయ్య, ఉదయ్, రాజు, సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నడిగుడెం: ముఖ్యమంత్రి కేసిఆర్ పాలనలో రైతాంగం ఎంతో సంతోషంగా ఉందని ఎంపిపి యాతకుల జ్యోతి అన్నారు గురువారం మండల కేంద్రంలో సిఎం కేసిఆర్ ఏకకాలంలో రైతు రుణమాఫీ ప్రకటన చేయడంతో హర్షం వ్యక్తం చేస్తు ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గడ్డం నాగలక్ష్మీ, చంద్రయ్య, ఆంజనేయులు, వెంకటనర్సయ్య, మౌలాన, వెంకన్న, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, ఉపేందర్, వెంకన్న, గౌస్, లింగయ్య, ఉదయ్, నాగేశ్వర్రావు, ప్రసాద్, బడేసాబ్ తదితరులు పాల్గొన్నారు. తిరుమలగిరిః రూ. 2 లక్షల వరకు రైతు రుణ మాఫీ చేస్తున్నట్లు ప్రకటించిన సిఎం కేసిఆర్ చిత్రపటానికి మండల కేంద్రానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ నాయకలు, కార్యకర్తలు, రైతులు గురువారం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమరుగొమ్ముల స్నేహలత, మల్లయ్య, రవీందర్, షకీల్, లింగన్న, దయా యాదవ్, నాని తదితరులు పాల్గొన్నారు.పెన్‌పహాడ్ః మండల పరిధిలోని వివిధ గ్రామాలలోని బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం సిఎం కేసిఆర్ చేసిన రైతు రుణమాఫీ ప్రకటనకు హర్షం వ్యక్తం చేస్తు క్షీరాభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు పొదిల్ల నాగార్జున, నాయకులు వెన్నె సీతారాంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జానకిరాం, మామిడి శోభన్, రవియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## మహాపడావ్ ధర్నాను విజయవంతం చేయాలి



హుజూర్‌నగర్, ఆగస్టు 3, మనంన్యూస్: ఈనెల 9న సూర్యాపేట కలెక్టరేట్ ముందు నిర్వహించ తలపెట్టిన మహాపడావ్ ధర్నాను విజయవంతం చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ అన్నారు. గురువారం పట్టణంలోని ఇందిరా భవన్‌లో ఆల్ ట్రేడ్ యూన్సియన్స్ ఆధ్వర్యంలో నిర్వహిలచిన నియోజకవర్గ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంభి స్తున్న కార్మిక ప్రజా వ్యతిరేఖ విధానాలను ఎండగట్టాలని, కార్మిక చట్టాల రద్దును ఉపసంహరించుకోవాలని ప్రతి కంపెనీలో 8గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ సెక్రటరీ గుంటిక కరుణాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాశం రామరాజు, నాయకులు రాము, జానయ్య, ముస్తాఫా, ఏఐటీయూసీ నాయకులు వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, ప్రసాద్, సీఐటీయూ నాయకులు శీలం శ్రీను, ఎస్‌కే. యాకూబ్, సైదులు, ధన్‌మీయ్య, రాంమూర్తి, సైదా, రాము, మల్లయ్య, రవీందర్, పెద్ద వెంకటేశ్వర్లు, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ పోషణ భారంగా మారింది




సూర్యాపేట టౌన్, ఆగస్టు 03, మనం న్యూస్: జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలో స్వీపర్లుగా గత 35 సంవత్సరాలుగా పని చేస్తున్నామని నేటికి తమకు రూ. 1600 నుండి రూ. 4000 మాత్రమే చెల్లిస్తున్నారని ఆ జీతం తమ కుటుంబ పోషణ భారంగా మారిందని, స్వరాష్ట్రంలోనైనా తమ కష్టాలు తీరుతాయని అనుకుంటే, ఎవరు తమను గుర్తించడంలేదని తెలంగాణ స్కూల్ స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నార్ల పరుశురాములు ఆవేదన వ్యక్తం చేశారు. గురు వారం నాటికి 36వ రోజుకు తమ సమస్యల పరిష్కరానికై మండల కార్యాలయం ముందు నిరాహర దీక్షలు చేస్తున్నామని, మేము చేస్తున్న పనిని గుర్తించి ఇకనైన ముఖ్యమంత్రి కేసిఆర్, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిలు మా న్యాయమైన డిమాండ్లను నెరవే ర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు నెమ్మాది నాగేశ్వర్రావు, ఎస్‌కె రాసూల్, రేగట్టి జానకి, నర్సిరెడ్డి, బొందయ్య, మదార్, వెంకటేశ్వర్లు, రజాక్ పాషా, కోటమ్మ పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం



హుజూర్‌నగర్, ఆగస్టు 3, మనంన్యూస్: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ. ఈనెల 9,10న జరిగే కలెక్టరేట్ ముందు జరిగే మహధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతనం 9,10న జరిగే మహధర్నాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మికుల చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్‌కోడ్ పేరుతో కార్మికుల చట్టాలన్నింటిని విస్మరించి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు చే స్తుందని ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధంగా చర్యలు చేపడు తుందని ఆవేధన వ్యక్తం చేశారు. ప్రజాకార్మిక వ్యతిరేఖ విధానా లను అలంభిస్తున్నారని, డిజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ఇతర నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రణలో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్, జిల్లా సహాయ కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు జెట్టి ప్రసాద్, మండల ఏఐటీయూసీ అధ్యక్షులు ఇంగిరాల వెంకటేశ్వర్లు, సీపీఐ జిల్లా నాయకులు యల్లావుల రమేష్, నాయకులు వెంకన్న, లక్ష్మయ్య, సత్యానందం, పాపారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్, ఆగస్టు3, మనంన్యూస్: ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) యునిసెఫ్ సంయుక్తంగా ఆగస్టు మొదటి వారంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా గురువారం పట్టణంలో దీక్షీత్‌నగర్ 13వ కేంద్రంలో తల్లిపాల వలన పిల్లలకు ఉపయోగా, విటమిన్స్ గురించి గర్భిణిలకు, తల్లలుకు అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో లలిత, రమణ, సరస్వతి, గర్భిణీలు బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోగా బాధ్యతలు చేపట్టిన మహిందర్‌రెడ్డి



పెన్‌పహాడ్ ఆగస్టు 03 మనం న్యూస్: మండల తహసిల్దార్‌గా మహిందర్‌రెడ్డి గురువారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇటివల ప్రభుత్వం చేసిన బదీలిలా ఉత్తర్వుల మేరకు నల్లగొండ జిల్లాలోని కొండమల్లెపల్లిలో విధులు నిర్వహిస్తున్న మహింధర్‌రెడ్డి ఈ మండలానికి బదిలీ అయ్యారు. ఇక్కడ విధులు నిర్వహించిన శేషగిరి రావు యాదాద్రి జిల్లా అడ్డగుడూర్ మండలానికి బదిలీపై వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నూతన ఎమ్మార్వోకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

## తల్లిపాల వారోత్సవాలు



సూర్యాపేట టౌన్, ఆగస్టు 3 మనం న్యూస్: పట్టణంలోని 16వ వార్డు కౌన్సిలర్ సలిగంటి సరిత ఆధ్వర్యంలో రామకృష్ణ పాఠశాల నందు వైద్యసిబ్బందితో కలిసి తల్లిపాల వారోత్సవాలను గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహిలచి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్‌ఎమ్ సునీత, సూపర్ వైజర్ అన్నపూర్ణ, ఆశా వర్కర్ మరియమ్మ, ఎడబ్ల్యూటి సృజన తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ మందు పంపిణీ



తిరుమలగిరి, ఆగస్టు 03, మనం న్యూస్: మండల పరిధిలోని వెలిశాల ప్రాథమిక పాఠశాలలో గురువారం నులిపురుగుల నివారణ మందును పంపిణి చేశారు. ఈ సందర్భంగా డా. మణికంఠ మాటాడుతూ. మన శరీరంలో ఉన్న నులిపురుగులను అల్బేండాజోల్ మందుతో నివారించుకోవచ్చునని తెలిపారు. ట్యాబ్లెట్లతో ఏలాంటి ప్రాణపాయంలేదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చల్లగుంట్ల సోమయ్య, ఎఎన్‌ఎం వెంకటమ్మ, ఆశా వర్కర్ శోభ, పూలమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు టీకాను ప్రారంభించిన ఎంపిపి



నడిగుడెం, ఆగస్టు 03, మనం న్యూస్: గాలికుంట్ల వ్యాధి టీకాను మండల పరిధిలోని బృంధావన పురం, వల్లభపూరం, తెల్లబెల్లి గ్రామాలలో స్థానిక ఎంపిపి యాతాకుల జ్యోతి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతులందరు పశువుల కు వ్యాధి నిరోధక టీకాను వేయించాలని, ఆయా గ్రామాలలో 54 ఆవులకు, 340 గేదేలకు వ్యాధి నిరోధక టీకాను వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోడా. అఖిల సర్పంచ్ హనుమయ్య, ఎంపిటిసి సునీత, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వైద్యాధికారులు, తదితంరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి




హుజూర్‌నగర్, ఆగస్టు3, మనంన్యూస్: పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు గురువారంకు 29వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులతో కలిసి సీఐటీయూ నాయకులు దీక్షలలో పాల్గొని శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రసుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మానకొండూర్ కాల్పుల ఘటనలో ప్రధాన నిందితుడి అరెస్ట్

కరీంనగర్ క్రైం, ఆగస్టు 3, (మనం న్యూస్): మానకొండూర్ మండల కేంద్రంలో జరిగిన తుపాకీ పేలుడు సంఘటనలో ప్రధాన నిందితుడిని గురువారం పోలీసులు అరెస్ట్ చేసారు. ఈ ఘటనలో మరో నిందితుడిని ఇదివరకే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ సుబ్బారాయుడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు వెల్లండించారు. ఆయన కథనం మేరకు గోదావరిఖనిలోని జిఎం కాలనీకి చెందిన వీణవంక సాయితేజ (27) చెల్లెలు ఆత్మహత్య చేసుకోవడానికి మానకొండూరుకు చెందిన భాషబోయిన అరుణ్ (35) ప్రధాన కారకుడని మనసులో కక్షపెంచుకున్నాడు. అతని స్నేహితులైన మంచిర్యాల జిల్లా మందమర్రి కి చెందిన కందుల ప్రదీప్ (25), భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రాంతానికి చెందిన పాల మల్లేశంలతో కలిసి గత ఏప్రిల్ 19న హైదరాబాద్ నుండి ద్విచక్ర వాహనంపై మానకొండూరుకు వచ్చారు. అదే రోజు రాత్రి 10 గంటల ప్రాంతంలో అరుణ్ పై ఢిల్లీలో అక్రమంగా కొను గోలు చేసిన నాటు తుపాకీతో కాల్పులు జరిపారు. ఈ దాడిలో నాటు




తుపాకీ పేలకపోవడంతో భాషబోయిన అరుణ్ ప్రాణాలతో బయట పడ్డాడు. ఈ సంఘటనలో నిందితుడు పాల మల్లేశంను గతంలోనే అరెస్ట్ చేయగా, ఈ కేసులో ప్రధాన నిందితుడైన వీణవంక సాయితేజ కదలికలపై నిఘా ఉంచిన పోలీసులు మానకొండూరు ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ ప్రాంతంలో అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఒక నాటు తుపాకీ, రెండు తూటాలను స్వాధీన పరుచుకున్నారు.



సాయితేజపై హైదరాబాద్ నగరంలోని అల్వాల్, నల్లకుంట మంచిర్యాల జిల్లా జైపూర్, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పోలీస్ స్టేషన్ లలో మత్తు, మాదక పదార్థాల వినియోగం, అక్రమ రవాణాకు సంబంధించిన పలు కేసులు నమోదయ్యాయి. సంచలనం సృష్టించిన ఈ ఘటనలో నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రధాన పాత్ర పోషించిన మానకొండూర్ ఇన్స్పెక్టర్, సిబ్బందిని పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బరాయుడు అభినందించారు.

## వక్ఫ్ ఆస్తులను కబ్జా చేసిన గంగులను తక్షణమే భర్తరఫ్ చేయాలి

- ఆస్తులు దక్కే వరకు దశలవారీగా పోరాటం
- వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు సమద్ నవాబ్



కరీంనగర్, ఆగస్టు 3, (మనం న్యూస్): కరీంనగర్ లోని వక్ఫ్ బోర్డు ఆస్తులను కబ్జా చేసిన మంత్రి గంగుల కమలాకర్‌ను తక్షణమే పదవి నుంచి భర్తరఫ్ చేయాలని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు సమద్ నవాబ్ డిమాండ్ చేశారు. ముస్లీంల సంక్షేమం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆక్రమణలకు గురైన వక్ఫ్‌బోర్డు ఆస్తులపై తక్షణమే విచారణ జరిపించి, అందుకు బాధ్యులైన బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులపై కఠిన చర్యలు చేపట్టాలని సవాల్ విసిరారు. గురువారం స్థానిక ఇందిరాభవన్‌లో డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డిలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి గంగుల కమలాకర్ సెక్యులర్ ముసుగులో ముస్లీంలపై దండయాత్ర చేస్తున్నారని ఆరోపించారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను రక్షించాల్సిన మంత్రే భక్షకుడిగా మారాడని వ్యాఖ్యానించారు. వక్ఫ్ బోర్డు భూమిని కబ్జా చేయడానికే రేకుర్తిలోని పేద ముస్లింల ఇండ్లు కూల్చడానికేనా కమలాకర్ కు ఓటేసిందని ప్రశ్నించారు. గంగుల కమలాకర్ కబ్జా చేసిన ఖాజీపూర్ వక్ఫ్ భూమిని బేషరతుగా వక్ఫ్ బోర్డు కు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. కబ్జా చేసిన భూమి వక్ఫ్‌బోర్డుదే అని ప్రకటించిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా మంత్రి హైకోర్టులో కేసు వేసి, రెండు బ్యాంకుల నుంచి కోట్లాది రూపాయల రుణాలను పొందారని సమద్ నవాబ్ ఆరోపించారు. ఆయన కబ్జా చేసిన భూమిని సాధించే వరకు దశల వారీగా పోరాటాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

## లక్కీ డీప్ ద్వారా మద్యం దుకాణాల ఎంపిక

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి ప్రతినిధి, ఆగష్టు 03 (మనం న్యూస్) : జిఓ నెం 86 ఎక్సైజ్ పాలసీ ప్రకారం మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు లక్కీ డీప్ ద్వారా కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో మద్యం దుకాణాల రిజర్వేషన్ల ప్రక్రియను జిల్లా ఎక్సైజ్ శాఖ, సంక్షేమ శాఖల అధికారుల సమక్షంలో జిల్లా కలెక్టర్ గురువారం లక్కీడీప్ నిర్వహించారు. జిల్లాలోని మొత్తం 37 షాపుల్లో రిజర్వేషన్ ద్వారా 10 షాపులు కేటాయించి మిగిలిన 27 షాపులు జనరల్ కేటగిరిలో కేటాయించినట్లు తెలిపారు. గౌడ కులస్తులకు 4 షాపులు.. 003, 006, 024, 029లకు కేటాయించారు. ఎస్సీలకు 5 షాపులు.. 007, 008, 018, 026, 028లను కేటాయించారు. ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్‌లో ఒక షాపు 005ను కేటాయించారు. జిల్లాలో 37 రిటైల్ మద్యం దుకాణాలకు గాను ఎస్టీలకు-1, ఎస్సీలకు-5, గౌడ కులస్తులకు-4 మద్యం దుకాణాలు కేటాయించామన్నారు. మిగతా 27 మద్యం దుకాణాలను జనరల్ కేటగిరికి ఇవ్వనున్నట్లు కలెక్టర్ చెప్పారు. మద్యం షాపుల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో చేపడుతారని, వ్యాపారులు మద్యం దుకాణాల కేటాయింపులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి ప్రభు కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సుషీత, ఎక్సైజ్ శాఖ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టెండర్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



సూర్యాపేట, ఆగస్టు 03, మనం ప్రతినిధి: జిల్లాలోని మద్యం దుకాణాల టెండర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం తన చాంబర్‌లో ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తుల రిజర్వేషన్ ప్రక్రియను డ్రా పద్దతిన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రభుత్వ నిబంధలను లోబడి ఎస్సీ 10, ఎస్టీ 03, గౌడ 27 దుకాణాలను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టి ఒపెన్ క్యాటగిరిలో 59 దుకణాలను కేటాయించామన్నారు. నేటి నుండి 18 వరకు ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని, తదుపరి 21న స్థానిక త్రివేణి ఫంక్షన్ హాలులో డ్రా పద్దతిలో దుకాణాల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు. డ్రా పద్దతి రోజున వచ్చే టెండర్ దారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరిండెంట్ అనిత, ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖల అధికారులు, అనసూర్య, దయానందరాణి, శంకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల, ఆగస్టు 3, (మనం న్యూస్): జిల్లాలో చేపట్టిన నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. జి. సి. సుబ్బారాయుడుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రలను తినిపించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు ఆరోగ్యంగా ఎదిగేందుకు పిల్లలలో ఎదురయ్యే నులిపురుగుల నివారణ కొరకు ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, జిల్లాలోని 2 వేల 90 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాల లోని 1 నుండి 19 సంవత్సరాల వయసు గల 1 లక్ష 94 వేల 282 మంది విద్యార్థిని విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు తమ పరిధిలోని పిల్లలను గుర్తించి మాత్రలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు మాత్రలు అందించే సమయంలో వారికి నిర్దేశించిన మోతాదు ప్రకారం అందించాలని, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నపిల్లల వైద్యుల బృందాన్ని నియమించడం జరిగిందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ, విద్య, సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పిల్లలందరికీ మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కండ్ల కలక సమస్యతో బాధపడుతున్న వారు సమస్య




తగ్గిన తర్వాత మాత్రలు తీసుకోవాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనం చేసే ముందు, మరుగుదొడ్లు వినియోగించిన తరువాత చేతులు కచ్చితంగా కడగాలని తెలిపారు. వేడి ఆహారాన్ని తీసుకోవాలని, కాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డా. ఫయాజ్, ప్రోగ్రాం అధికారి డా. అనిత, ఉప వైద్యాధికారి డా. విజయ పూర్ణిమ, విజయనిర్మల, నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సమత, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సి డి పి ఓ విజయ లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలి



- కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 3, (మనం న్యూస్): జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవ రావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, అదనపు ఎస్పి అచ్చేశ్వరరావుతో కలిసి సిఐలు, తహసిల్దార్లు, ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల్లో గతంలో జరిగిన ఎన్నికలలో జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వారీగా జరిగిన పోలింగ్ శాతాన్ని పరిశీలించాలని, తక్కువ పోలింగ్ శాతం నమోదైన కేంద్రాలు, పార్టీల మధ్య గొడవలు జరిగి ధ్వంసమైన పోలింగ్ కేంద్రాలు, భద్రతాపరమైన సమస్యలు ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. రాబోయే ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాట్లతో ప్రశాంతంగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓలు రాజేశ్వర్, సురేష్, అదనపు ఎస్పి శ్రీనివాస్, కరుణాకర్, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి ద్వారా మరింత బాధ్యత పెరుగుతుంది



- ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి
- పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి ఐపీఎస్

గోదావరిఖని, ఆగష్టు 3, (మనం న్యూస్): పదోన్నతి పొందిన అధికారులపై మరింత బాధ్యత పెరుగుతుందని రామగుండం పోలీస్ కమిషనర్ రేమా రాజేశ్వరి ఐపిఎస్ అన్నారు. గురువారం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి ఆర్మేడ్ రిజర్వ్ విభాగం నందు హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తూ ఏఆర్ ఎస్ఐగా పదోన్నతులు పొందిన 11 మంది సిబ్బందిని పోలీస్ కమీషనర్ అభినందించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూపోలీసు శాఖలో పదోన్నతి ద్వారా స్థాయితో పాటు బాధ్యత పెరుగుతుందని, పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా ఉండాలని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కష్టపడి పనిచేసి పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ప్రజలకు సేవ చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని,కష్టపడి పని చేస్తే ఎప్పటికైనా మంచి గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని,పోలీసులు నిరంతరం శ్రమిస్తూ వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ లేకుండా ఉంటారని పేర్కొన్నారు.యోగ,వాకింగ్,రన్నింగ్ చేస్తూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ గురించి పాటుపడాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉంటామని, మానసికంగా,శారీరకంగా ఒత్తిడిని దూరం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలన్నారు. మనం ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని సీపీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, విష్ణు ప్రసాద్‌లు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా క్షీరాభిషేకం

తిమ్మాపూర్, ఆగస్టు 3, (మనం న్యూస్) : కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో గురువారం ప్రధాన రహదారి పైన బిఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే డా. రసమయి బాలకిషన్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ ల చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయల వ్యవ సాయ రుణ మాఫీని ప్రకటించిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎల్ వీరారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, సర్పంచ్ రావుల రమేష్, ఎంపిటీసీ కొత్త తిరుపతి రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎలుక ఆంజనేయులు, మేంగాని రమేష్ తో పాటు సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు, మాండల నాయకులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, రైతులు, అభిమానులు పాల్గొన్నారు.



## నాగారం నూతన తహసీల్దార్‌గా బ్రహ్మయ్య

నాగారం, ఆగస్టు 03, (మనం న్యూస్): నాగారం మండల నూతన తహసీల్దార్‌గా వి. బ్రహ్మయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం తహసిల్దార్‌గా



పని చేస్తూ బదిలీపై నాగారం మండల తహసిల్దార్‌గా వచ్చారు. కాగా నాగారం ఇంఛార్జి తహసిల్దార్‌గా పనిచేస్తున్న హరిచంద్రప్రసాద్ బదిలీపై తుంగతుర్తికి వెళ్లారు. ఈసందర్భంగా తహసిల్దార్ బ్రహ్మయ్య మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ రైతు, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీటీ షామిన్‌బేగం, ఆర్ఐ లక్ష్మినర్సింహ్మారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేసీఆర్‌ను కలిసిన రామగుండం ఎమ్మెల్యే చందర్



గోదావరిఖని, ఆగష్టు 3, (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్‌ను రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గురువారం కలిశారు. రైతుల రుణమాఫి చేయడం, టిఎస్ ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో వీలినం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించిన సిఎం కేసీఆర్ కు ఎమ్మెల్యే చందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

- టీడీపీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ హరీష్



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 3 (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నియోజకవర్గ వ్యాప్తంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ అయిత హరీష్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా హుజురాబాద్ నియోజకవర్గంలో భారీ వర్షం కురిసిందని, ఈ కారణంగా పలు చెరువులు నిండి, మత్తడులు పడడంతో పాటు కుంటలు తెగిపోయి చాలా మేరకు పంటలకు నష్టం వాటిల్లిందన్నారు. పలు ప్రాంతాల్లో వరద బాగా రావడంతో వందలాది ఎకరాల్లో ఇసుక మేటలు వేశాయని తెలిపారు. వరదల వల్ల నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పించాలని ఆయన కోరారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పంట వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపించడంతో పాటు నష్టపరిహారం తొందరగా అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రామగిరి అంకుస్, ప్రతాపరాజు, ఫయాజ్, ఇల్లందుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సంపద దోపిడీని అరికట్టాలి



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగష్టు 03 (మనం న్యూస్) : మత్స్య సహకార సంఘాలపై వేరే కులస్తులు దాడులు చేసి మత్స్య సంపదను లూటీ చేస్తున్నారని, దీన్ని అరికట్టడానికి మత్స్య సంపదపై ప్రభుత్వ పరంగా రక్షణ హక్కు చట్టం తీసుకురావాలని మత్స్య పారిశ్రామిక సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ల హరికృష్ణ ముదిరాజ్, ప్రమోటర్ గొడుడు సహదేవుడు ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ముఖ్య నాయకుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు న్యాయం చేసేలా జిఓను తీసుకురావాలని తెలిపారు. మా బతుకులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ద్వారానే వెలుగులు నిండాయన్నారు. సిఎం కేసిఆర్ ఉచిత చేప పిల్లల పంపిణీతో మా ఆర్థిక వ్యవస్థ, మౌలిక సదుపాయాలు మెరుగయ్యాయని అన్నారు. 2018లో సబ్సిడీ ద్వారా మత్స్య సమీకృత పథకంతో లూనాలు, ఆటోలు, బొలోరో వాహనాలు, డీజిల్ వాహనాలు అందజేసి మా కుటుంబాలు లాభదాయకంగా జీవనాన్ని సంతోషంగా గడుపుతున్నామన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో మత్స్య కారులకు బడ్జెట్ కేటాయించాలని కోరారు. సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు తవిటి నిరంజన్, నాగర్ కర్నూల్ మత్స్య సహకార సంఘాల గ్రామాల చెరువు సొసైటీ అధ్యక్షులు చెన్నయ్య, శోభన్, వెంకటయ్య, చాపల స్వామి, యానమెని తిరుపతయ్య, యాదయ్య, గొర్ల దాసు తదితరులు పాల్గొన్నారు.

# రైతుకు వెన్నుదన్నుగా సీఎం కేసీఆర్

- అన్న మాట ప్రకారం రుణ మాఫీ
- మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్



మరిపెడ, ఆగస్టు 3 (మనం న్యూస్): తెలంగాణ రైతాంగానికి సీఎం కేసీఆర్ వెన్ను దన్నుగా నిలుస్తున్నారని, సాగు నీరు, కరెంటు, రైతు బంధు, రైతు భీమా, ఇప్పుడు రుణ మాఫీ ఇలా రైతల కోసం కష్టపడుతున్న నేత దేశంలోనే మరొకరు లేరని మరిపెడ ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్‌లు అన్నారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన రుణ మాఫీపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మరిపెడ మునిసిపల్ కేంద్రంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్రపటాలకు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ను మించిన నాయకుడు దేశంలోనే లేడని, చెప్పిన మాటలన్నీ పూర్తి చేస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న నేత సీఎం కేసీఆర్ అన్నారు.

రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. యావత్ రైతాంగం తరపున ధన్యవాదాలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పీఏ సీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి, వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శీను, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కాలు నాయక్, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు రఘురాం, మా జీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, కోఆప్షన్ సభ్యుడు మక్సూద్, జాటోత్ బాలాజీ, అజ్మీర శ్రీను, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట్ల మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ ఎడెళ్లి పరశురాములు, బీఆర్ఎస్ నాయకులు హుస్సేన్, లతీఫ్, యాకుబ్ పాషా, రమేష్, గంధసిరి కృష్ణా, మండల మైనార్టీ అధ్యక్షుడు హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాభావ పంటలతో మేలు

- మానుకోట జిల్లా వ్యవసాయ అధికారి ఛత్రునాయక్



మరిపెడ, ఆగస్టు 03 (మనం న్యూస్): రైతులు వర్షాభావ పంటలు వేసుకోవాలని, వాతావరణానికి అనుకూల పంటలు వేసుకుంటే లాభదాయకంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ విస్తరణాధికారి ఛత్రునాయక్ అన్నారు. గురువారం ఆయన అధిక వర్షాల తర్వాతపత్తి, ఇతర పంటలపై వర్షభావ పరిస్తితుల గురించి తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలకు తగిన నిర్వహణ పద్ధతులు గురించి కేవీకే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా. ఎస్ మాలతితో కలిసి మరిపెడ మండలంలోని నీలికుర్తి శివారులోని నేతావత్ తండాలో రైతులకి వివరించారు. వెదజల్లే పద్ధతిలో వరి వేసిన పంటను పరిశీలించారు. పచ్చి రొట్టె ఎరువు అయినా పెసర పంటను దున్నుతుంటే దాని వల్ల కలిగే లాభలను వివరించారు. అక్కడే వరి నాటుతున్న రైతు మాట్లాడి నాటులో మెలుకువలు వారికి వివరించారు. ప్రత్తి పంటలో పచ్చ దీపపు పురుగు, తెల్లదోమ ఆశించడం దాని నివారణ కు ఉలాల 0.2గ్రాం/లీటర్ నీటికి, ఎమిడాక్లోప్రైడ్ 1గ్రాం/లీటర్ నీటికి పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్‌లు కిషోర్, క్రాంతి, రాంబాబు, మరిపెడ ఏవో వీరసింగ్, ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు

- డాక్టర్ అవినాష్



గార్ల, ఆగస్టు 3(మనం న్యూస్): నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రాలు ఉపయోగపడతాయని వల్కనూరు పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ అవినాష్ తెలిపారు. గురువారం నాడు స్థానిక కస్తూరిభా పాఠశాలలో చదువుకుంటున్న బాలికలనకు సర్పంచ్ అజ్మీర బన్సీలాల్ చేతుల మీదుగా అల్బెం డజోల్ మాత్రాలను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ 1నుండి 19 సంవత్సరాలు కలిగిన ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని సూచించారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వలన నులిపురుగులను నివారించవచ్చని అదేవిధంగా రక్తహీనత కడుపులో నొప్పి కాళ్లు చేతులు గుంజడం వంటి వాటిని కూడా నివారించవచ్చని తెలిపారు. ఢీ వార్మింగ్ మాత్రల వలన ఎలాంటి అపాయం కానీ సైడ్ ఎఫెక్ట్ కానీ ఉండదని తెలిపారు. ఈ ఆల్బెండజోల్ మాత్రలను అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న పిల్లలకు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిహెచ్ఓ సక్కుబాయి, హెచ్.సి ఇస్మాయిల్ బేగ్, ఈఓ కుమారస్వామి, ఏఎన్ఎం పార్వతీ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్, రెడ్యానాయక్ చిత్రపటానికి పాలాభిషేకం



కురవి, జూలై 03, (మనం న్యూస్) : రైతు రుణమాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించడంతో ఆ ప్రకటనను స్వాగతిస్తూ కురవి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో కేసీఆర్, రెడ్యానాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు బజ్జురి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ముండ్ల రమేష్, సొసైటీ కురవి చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య, మాజీ ఆలయ చైర్మన్ బాదావత్ రాజునాయక్,మండల ఎస్ టి సెల్ అధ్యక్షుడు బాణోత్ రాము, మండల సోషల్ మీడియా అధ్యక్షుడు మాలోత్ సూర్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

పాలకీడు,ఆగస్టు 3, మనంన్యూస్: తెలంగాణ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించడం పట్ల పాలకీడు సహకార సంఘంలో చైర్మన్ సత్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కిష్టపాటి అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జాన్‌రెడ్డి, తీగల వెంకట్‌రెడ్డి, నర్సింహా, అచ్చయ్య, అచ్చమ్మ, రైతులు పాల్గొన్నారు.

# రైతు మెచ్చిన నేత కేసీఆర్

- మరోమారు విజయం బీఆర్ఎస్‌దే
- పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి




మరిపెడ, ఆగస్టు 03(మనం న్యూస్): తెలంగాన రైతాంగం మెచ్చిన, నచ్చిన నేత సీఎంకేసీఆర్ అని, రైతాంగానికి అన్నివిధాల చేదోడు వాదోడుగా నిలుస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం మరోమారు విజయఢంకా మోగించనుందని మరిపెడ పీఏసీఎస్ చైర్మెన్ చాపల యాదగిరి రెడ్డి అన్నారు. గురువారం ఆయన సీఎంకేసీఆర్ ప్రకటించిన రైతు ఋణమాఫీ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్,ఎమ్మెల్యే రెడ్యానాయక్ చిత్ర పటాలకు పీఏసీఎస్ కార్యాలయంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుగులోత్ అరుణ రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదా రవీందర్, మునిసిపల్ చైర్ పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్, వైస్ చైర్మెన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ అశోక్ రెడ్డి, మాజీ ఒడిసిఎంఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు తాళ్లపల్లి శీను, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కాలు నాయక్, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షులు రఘురాం, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న, కోఆప్షన్ సభ్యుడు మక్సూద్, జాటోత్ బాలాజీ, అజ్మీర శ్రీను, కేసముద్రం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంట్ల మహిపాల్ రెడ్డి, కౌన్సిలర్ ఎడెళ్లి పరశురాములు, బీఆర్ఎస్ నాయకులు హుస్సేన్, లతీఫ్, యాకుబ్ పాషా, రమేష్, గంధసిరి కృష్ణా, మండల మైనార్టీ అధ్యక్షుడు హబీబ్ తదితరులు పాల్గొన్నారు

# నులిపురుగుల నివారణకు కృషి చేయాలి

- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ప్రవీణ్



మరిపెడ, ఆగస్టు 03 (మనం న్యూస్): పిల్లల్లో నులి పురుగుల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పిల్లలకు ఆల్బండజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ సూచించారు. గురువారం ఆయన మరిపెడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీతారాంపురంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు తేళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం, అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోర్లను శుభ్రంగా చిన్నగా ఉంచుకోవాలని, పరిశుభ్రమైన నీటిని తాగాలని, పండ్లను కూరగాయలను శుభ్రంగా కడగాలని, ఆహార పదార్థాలపై మూతలు ఉంచాలని, పాదరక్షలు ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మరుగుదొడ్డి ఉపయోగించినప్పుడు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, భోజనం చేసే ముందు, చేసిన తర్వాత చేతులు కడుక్కోవాలన్నారు. తర్వాత విద్యార్థిని విద్యార్థులందరికీ నులి పురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ లలిత వెంకటేశ్వర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది కృష్ణ కుమార్, సిరి, ఝాన్సీ, లలిత, జ్యోతి, పాఠశాల ఉపాధ్యాయ కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యాయడు బయగాని రామ్మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్‌బెండజోల్ మాత్రలు



హుజూర్‌నగర్, ఆగస్టు3, మనంన్యూస్: జాతీయ నులిపురుగుల వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లింగగిరి ఉన్నత పాఠశాల నందు ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మండల వైద్యాధికారి డా. సన ఆల్‌బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆరోగ్యవంతమైన పిల్లల కోసం ఆల్‌బెండజోల్ మాత్రలు మింగించడం వలన పిల్లల్లో నులిపురుగులు రాకుండా నియంత్రించవచ్చని పిల్లల శారీరక మానసిక ఎదుగుదలకు ఆల్‌బెండజోల్ మాత్రలు ఉపకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ పద్మ, పీహెచ్ఎన్ నూర్జహాన్, హెచ్ఈవో ప్రభాకర్, విజయలక్ష్మీ, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

# పేపర్ బాయ్ నుంచి డాక్టరేట్ వరకు



ఖమ్మం, ఆగస్టు 3(మనం బ్యూరో) : కష్టాలను కన్నీళ్లను అధిగమించి ఓ కూలి బిడ్డ ఉస్మానియా యూనివర్శిటీ నుంచి డాక్టరేట్ పొందాడు. కడు పేదరికం, ఆకలితో అలమటిస్తూనే తన విద్యా ప్రస్థానాన్ని ఆపకుండా ముందుకు సాగుతూనే అత్యున్నత డి గ్రీ అయిన పీహెచ్డీని సాధించాడు. పాఠశాల సమయంలో పుస్తకాల కోసం వ్యవసాయ కూలిగా పని చేశాడు. ఇంటర్, డిగ్రీ చదువుతున్న రోజుల్లో పేపర్ బాయ్‌గా పని చేశాడు. ఎన్ని కష్టాలు ఎదురైనా తల్లిదండ్రులకు భారం కాకుండా విద్యాభ్యాసాన్ని కొనసాగించాడు.

### చదివింది మొత్తం ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే:

పదో తరగతి వరకు పిండిప్రోలు ఉన్నత పాఠశాలలో, ఇంటర్మీడియట్ పిండిపోలు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, డిగ్రీ ఖమ్మంలోని ఎస్.ఆర్. అండ్ బిజీ ఎన్. ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, పీజీ ఓయూలో చేశారు. బీఈడీ హైదరాబాద్ లోని విజ్ఞాన్ కాలేజీ లో చదివారు.

### ఆ గ్రామం నుంచి మొదటి డాక్టరేట్

ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, వెదుళ్ళ చెరువు గ్రామానికి చెందిన కాంపాటి వెంకన్న, కాంపాటి సుశీల దంపతుల కుమారుడు రామకృష్ణ. తండ్రి దినసరి కార్మికుడు కాగా తల్లి వ్యవసాయ కూలి. కాగా తన సొంత గ్రామం నుండి పీహెచ్డీ పూర్తి చేసిన మొట్టమొదటి వ్యక్తి కావడం గమనార్హం.

### విద్యా రంగంలో సంస్కరణలపై పరిశోధన

ఓయూలోని ఆర్ట్స్ కళాశాలలో ఎంఏ రాజనీతి శాస్త్రం విభాగంలో పీజీ పూర్తి చేశారు. అనంతరం ఇదే విభాగం నుంచి 'పాలసీ రిఫారమ్స్ అండ్ థెయిర్ ఇంప్లిమెంటేషన్ ఇన్ ఇండియన్ ఎడ్యుకేషన్ కేస్ స్టడీ స్కూల్, కాలేజీ, యూనివర్సిటీ ఎడ్యుకేషన్ ఇన్ తెలంగాణ' అనే అంశంపై ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త ప్రొఫెసర్ పి ముత్తయ్య పర్యవేక్షణలో సిద్ధాంత గ్రంథాన్ని సమర్పించాడు. ఆత్మవిశ్వాసం, ఆచరణ ఉంటే పేదరికం అనేది ఉన్నత చదువులకు ఆటంకం కాదని, తన తల్లిదండ్రులు క్రమశిక్షణతో తనను చదివించడం వల్లే ఇది సాధ్యమైంది అన్నారు రామకృష్ణ. సమాజ ప్రగతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

### డాక్టరేట్ రావడం పట్ల హర్షం

డాక్టరేట్ రావడం పట్ల రాజనీతి శాస్త్రం ప్రొఫెసర్లు, పలువురు అధ్యాపకులు, స్నేహితులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు. తన పరిశోధన కాలంలో జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్ లో పరిశోధన పత్రాలు సమర్పించారు. పలు జాతీయస్థాయి రీసెర్చ్ జర్నల్స్ లో పరిశోధనా వ్యాసాలు రాశారు.

### తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుగా కీలక పాత్ర

మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా జర్నలిస్టుగా కీలక పాత్ర పోషించారు. 2009 నుండి 2014 మధ్య కాలంలో జరిగిన అనేక పోరాటాల సమయంలో అనేకసార్లు లాటి దెబ్బలు తిన్నారు.

## రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

- గంగావత్ లక్ష్మణ్ నాయక్



గార్ల, ఆగస్టు 03 (మనం న్యూస్): రైతులకు లక్షరూపాల ఋణ మాఫి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రైతుల పక్షపాతని మరోమారు రుజువు చేశారని గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ కార్యక్రమాన్ని ఆగస్టు 3 నుంచి పున:ప్రారంభించి పూర్తిచేయాలని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావు నిర్ణయించడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులు హర్షం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటి శాఖ మంత్రి కేటీఆర్ ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ హరిసింగ్ నాయక్ ల సూచనల మేరకు గురువారంనాడు మండల కేంద్రములోని నెహ్రూ సెంటర్ నందు గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, గార్ల మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు పానుగంటి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి లింగాల ఉమేష్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖదీర్ బాబా,సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్య మోతిలాల్, శేరిపురం సర్పంచ్ ధరావత్ సక్రునాయక్, గార్ల మండల ప్రజా ప్రతినిధులు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## గడ్డి మందు తాగి వ్యక్తి మృతి



గార్ల, ఆగస్టు 03 (మనం న్యూస్): గడ్డి మందు తాగి వ్యక్తి మృతి చెందిన సం ఘటన గురువారం గార్ల మండలం పు ల్లూ రులో చోటుచేసుకుంది. ఏఎస్ఐ వీరారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గార్ల మండలం పుల్లూరు గ్రామానికి చెందిన భూక్య సోమ్లా కుమారుడు అయిన భూక్యరాము మద్యానికి బానిసై డబ్బులు ఇవ్వాలంటు లేదంటే ఆత్మహత్య చేసుకుంటానని భార్యను ప్రతిసారీ బెదిరించే వాడని తెలిపారు. తాగడానికి డబ్బులు ఉవ్వాలంటు భార్యను వేదిస్తుండటంతో భార్య తల్లిదండ్రుల ఇంటికెల్లిందని మద్యం తాగడానికి డబ్బులు లేక రాము బుదవారం గడ్డి మందితాగడని అతడిని వెంటనే గార్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు అక్కడ పరిస్థితి విషమిం చ డంతో మెరుగైన చికిత్స నిమిత్తం అంబులెన్స్ లో మహబూబా బాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని గురువారం ఉదయం చికి త్స పొందుతూ మరణించినట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య 8 నెలల పాప కలదు.మృతుడి భార్య భూక్య విజయ ఇచ్చిన పిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ వీరారెడ్డి తెలిపారు.

## పిల్లల ఆరోగ్యమే మనందరి బాధ్యత

- పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి
- ఎంపీపీ ఈదురు రాజేశ్వరి



పెద్దవంగర, జూలై 03, (మనం న్యూస్) : పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యతని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. గురువారం రోజున మండలంలోని చిట్యాల గ్రామంలో నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా అంగన్వాడి సెంటర్, ఆరోగ్య కేంద్రాలలో పిల్లలకు నులిపురుగు నిర్మూలన ట్యాబ్లెట్లను వేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని, అది మనందరి బాధ్యతని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్. మురళీధర్, సిహెచ్ఓ విజయ్ కుమార్, డిపిఎమ్ఓ వానాకర్ రెడ్డి, పీఎంఓ కృష్ణ, సుధాకర్, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్



ఖమ్మం, ఆగస్టు 3 (మనం న్యూస్) : పాఠశాలల్లో అన్ని మౌళిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం కలెక్టర్ స్థానిక ఇందిరానగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శించి, పిల్లలతో మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా వారితో మమేకమై పాఠశాలలో సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో 460 మంది పిల్లలున్నట్లు, ఉన్న టాయిలెట్ బ్లాకును బాలికల కోసం వినియోగిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు శైలజ తెలిపారు. స్పందించిన కలెక్టర్ టాయిలెట్ బ్లాకు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు అన్ని సబ్జెక్టుల పుస్తకాలు, యూనిఫాం అందినది లేనిది, ఆంగ్ల బోధన విషయమై అడిగి తెలుసుకున్నారు. ఉన్నత లక్ష్యం పెట్టుకొని, లక్ష్యం దిశగా పట్టుదలతో శ్రమించాలని, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ ఉద్బోధించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. మాలతి, సిఎంఓ రాజశేఖర్, ఎస్ఎంసి చైర్మన్ నారాయణరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## రైతు కళ్ళల్లో ఆనందం

- ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ
- రైతుబాంధవుడు సీఎం కేసీఆర్
- ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన రేగా కాంతారావు



మణుగూరు, ఆగస్టు 3 (మనం న్యూస్) : దేశంలో ఏ రాష్ట్రం చేపట్టని, ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రైతాంగ అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్రంగా కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్, పినపాక ఎంఎల్ఏ రేగా కాంతారావు పేర్కొన్నారు. రైతు రుణ మాఫీకోసం కార్యాచరణ రూపొందించడం పట్ల హైదరాబాద్ అసెం బ్లీలో సీఎం కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేసారు. తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమంలో తిరుగులేనిదన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు, ఎఫ్ఆర్బీఎం పరిమితులు, నోట్లరద్దు, జీఎస్టీ వంటి కేంద్ర అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ఆదాయం పడిపోయినా తెలంగాణలో రైతుల కోసం నిరంతరాయంగా కృషి చేస్తున్నారని, నేడు 19వేల కోట్ల భారాన్ని భరిస్తూ తీసుకున్న రైతు రుణమాఫీ నిర్ణయం విప్లవాత్మకమన్నారు .తెలంగాణ రైతాంగ సంక్షేమం కోసం పంటపెట్టుబడి సాయం కింద ఎకరానికి 10వేల చొప్పున రైతుబంధు అందజేయడమే కాకుండా, 5లక్షల రైతుబీమా, నిరంతరాయ నాణ్యమైన ఉచిత కరెంటు, సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులతో పాటు వ్యవసాయానికి ముఖ్య అవసరమైన జలాలను కాళేశ్వరం ద్వారా అందుబాటులోకి తెచ్చి రాష్ట్రాన్ని వ్యవసాయ వనరుగా, ధాన్యాగారంగా తీర్చిదిద్దారన్నారు. కేవలం 24.29 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ నుండి అనతి కాలంలోనే కొటిన్నర మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసేవిధంగా ఐదింతలు పంట దిగుబడులను పెంచిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ రైతాంగం కోసం వారు పండించిన మొత్తం పంటను ఎంత నష్టమైనా భరించి వేల సంఖ్యలో కొనుగోలు కేంద్రాలను రైతుల చెంతనే ఏర్పాటు చేసి కనీస మద్దతు ధరతో సేకరిస్తున్న ఏకైక రాష్ట్రం మనదే అన్నారు. అన్నివిధాలుగా అండగా ఉంటున్న సీఎం కేసీఆర్ కి తెలంగాణ రైతాంగం పక్షాణ, రైతుబిడ్డగా తన తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు.

## బూత్ స్థాయిలో విస్తృత ప్రచారం చేయాలి

- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
- బూత్ కమిటీ ఇంచార్జీలకు దిశా నిర్దేశం



ఖమ్మం, ఆగస్టు 3 (మనం బ్యూరో) : కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం బూత్ స్థాయిలో విస్తృతంగా ప్రచారాలు నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ బూత్ లెవల్ ఏజెంట్లకు దిశా నిర్దేశం చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో మధిర నియోజకవర్గ పరిధిలో చింతకాని, ముదిగొండ మండలాల బూత్ లెవెల్ ఏజెంట్ల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలాల్లో పది బూత్‌లను కలిపి ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకోవాలని ఒక్కోక్లస్టర్‌కు ఒక కన్వీనర్‌ను నియమించాలని తెలిపారు. బూత్ లెవల్ ఏజెంట్లను సమన్వయ పరుచుకుంటూ ప్రతి గడపకు కాంగ్రెస్ కార్యాచరణ ఏంటో ప్రజల్లోకి చేరవేయాలని సూచించారు. వరంగల్ రైతు డిక్లరేషన్, మంచిర్యాల యూత్ డిక్లరేషన్ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లేల బూత్ స్థాయి ఏజెంట్లు, కన్వీనర్లు కృషి చేయాలని తెలిపారు. ప్రజాసమస్యలపై కాంగ్రెస్ పార్టీ అలుపెరగని పోరాటం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పోరాటంతోనే నేడు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని తెలిపారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న ప్రతి కార్యకర్తకు జిల్లా పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ బూత్‌ల ఇంచార్జి వడ్డే నారాయణ రావు, చింతకాని, ముదిగొండ మండలాల బూత్ ఇంచార్జ్లు, అంబటి వెంకటేశ్వర రావు, కందుల వీరబాబు, మాజీ జెడ్పీటిసి పసుపులేటి దేవేంద్రం, మట్టా రవీందరరెడ్డి, మహ్మద్ అజఘర్, బొర్రా ప్రసాద్, మల్లెల అజయ్, కన్నెబోయిన గోపి, బందెల నాగార్జున, సట్టు వెంకటేశ్వర్లు, ముదిగొండ, చింతకాని మండలాల బూత్ ఏజెంట్ లు పాల్గొన్నారు.

# రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలి

- నిధులు మంజూరు చేసి, సదుపాయాలు మెరుగుపర్చాలి
- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మధిర స్టేషన్ల అభివృద్ధికి రూ.40 కోట్లు చొప్పున విడుదల చేయాలి
- మిగతా స్టేషన్లకు రూ.10 కోట్లు చొప్పున కేటాయించాలి
- కొత్తగా ఏర్పాటైన చంద్రుగొండ, సత్తుపల్లి రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేయాలి
- కేంద్ర రైల్వే మంత్రికి, రైల్వే బోర్డు ఛైర్మన్‌కు ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖలు



ఖమ్మం, ఆగస్ట్ 03(మనం బ్యూరో): ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గంలోని రైల్వే స్టేషన్ల ఆధునీకరణ, అప్‌గ్రేడేషన్‌కు, అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు, రైల్వే బోర్డ్ చైర్మన్‌కు, దక్షిణ మధ్య రైల్వే జీఎంకు లేఖలు రాశారు. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను స్వయంగా కలసి లేఖ అందజేశారు. ప్రస్తుతం రైల్వే స్టేషన్లలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు చాలా నాసిరకంగా ఉన్నందున అవి ప్రయాణీకుల అవసరాలకు సరిపోవడం లేదన్నారు. రైల్వే స్టేషన్లలో సీసీ టీవీలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు, రక్షిత డ్రింకింగ్ వాటర్ ప్లాంట్లు, మంచి వెయిటింగ్ హాల్స్, టాయిలెట్లు, ఫుడ్ వెండింగ్ స్టాల్స్, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు వంటి ప్రాథమిక సౌకర్యాలు రైల్వే స్టేషన్లలో కల్పించాలని నామ పేర్కొన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి కనీసం రూ.40 కోట్లు మంజూరు చేయాలని లేఖలో నామ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిసర ప్రాంతంలో అనేక పరిశ్రమలను కలిగి ఉన్న కొత్తగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి కనీసం రూ. 40 కోట్లు మంజూరు చేయాలన్నారు. సింగరేణి బొగ్గు గనులు, మణుగూరు వాటర్ ప్లాంట్, భద్రాచలం పేపర్ బోర్డ్ వంటి పెద్ద పెద్ద పరిశ్రమలున్న సంగతి గ్రహించి సానుకూలంగా స్పందించి, కొత్తగూడెం రైల్వే స్టేషన్‌కు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే గ్రామీణ ప్రాంతాల కనెక్టివిటీతో ఎంతో విస్తరిస్తున్న మధిర అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలోని రైల్వే స్టేషన్ అభివృద్ధికి కూడా రూ.40 కోట్లు మంజూరు చేసి, కనీస సదుపాయాలు కల్పించాలని లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఎర్రుపాలెం, మోటమర్రి, బోనకల్, చింతకాని, కారేపల్లి, చీమలపాడు, గాంధీనగర్ రైల్వే స్టేషన్లను కూడా నిధులు మంజూరు చేసి, అభివృద్ధి చేసి, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఇందుకోసం ఒక్కో రైల్వే స్టేషన్‌కు రూ.10 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయాలని నామ కేంద్ర రైల్వే మంత్రిని కోరారు. మంజూరైన భద్రాచలం రోడ్ – కొవ్వూరు రైల్వే లైన్ కోసం ఎన్నో ఏళ్ళు పోరాటం చేశానని నామ గుర్తుచేశారు. అయితే తెలంగాణా ప్రభుత్వం, సింగరేణి కాలరీస్ కంపెనీ అందజేసిన నిధుల సహాయంతో ఈ రైల్వే లైన్‌లో కొంతభాగం సత్తుపల్లి వరకు మాత్రమే పూర్తి చేశారని అన్నారు. ఇప్పటి వరకు బొగ్గు రవాణాకే పరితమైన సత్తుపల్లి రైల్వే స్టేషన్‌ను ఆధునిక సౌకర్యాలతో బహుళార్థ సాధకంగా తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగా ప్రజల రవాణా అవసరాలు దృష్టిలో ఉంచుకొని సింగరేణి రైల్వే లైన్‌కు సంబంధించి చంద్రుగొండ, సత్తుపల్లి కొత్త రైల్వే స్టేషన్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని నామ కోరారు.పారిశ్రామిక ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాండురంగాపురం రైల్వే స్టేషన్‌లో రైల్ రేక్ సెంటర్ ఏర్పాటుచేసి, నిధులు మంజూరుచేసి, అభివృద్ధి చేయాలని నామకోరారు. అలాగే పారిశ్రామికంగా, సింగరేణి పరంగా ఎంతో విస్త రించిన మణుగూరు స్టేషన్ అభివృద్ధికి కూడా పెద్ద ఎత్తున నిధులు మంజూరుచేసి, అభివృద్ధి చేయాలని నామ కోరారు.

## ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు హత్య కేసులో ఇద్దరికీ జీవిత ఖైదు

- రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎఫ్ఆర్ఓ హత్య
- ఏడు నెలలోపే విచారణ పూర్తి



భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 3 (మనం ప్రతి ని.ది): రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీ నివాస్‌రావు హత్య కేసులో ఇద్దరు నిందితులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకోర్టు జీవితఖైదు విధించింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనంకలిగించిన ఈ కేసుకు సంబంధించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయ మూర్తి పాటిల్ వసంత్ గురువారం సంచలనతీర్పు వెలువరించారు. ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు హత్య కేసులో నిందితుల్లో ఇద్దరికీ జీవిత ఖైదు వీధిస్తూ తీర్పుచెప్పారు. ప్రాసి క్యూషన్ కధనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం, చంద్రుగొండ ఫారెస్ట్, రేంజ్ రావికంపాడు సెక్షన్ శిక్షణ ఆఫీసర్ తేజావత్ రామారావు 2022 నవంబరు 22న ఉదయం 10 గంటల సమయంలో తాను మరియు చంద్రుగొండ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ చలమల శ్రీనివాసరావు కలిసి పోకలగూడెం అటవీ ప్రాంతంలోని ప్లాంటేషన్‌కు వెళ్లి పరిశీలించి, దగ్గరలో ఉన్న నేచురల్ రీజనరే షన్ పనులు చేస్తున్న వారి పనులను పరిశీలించి తిరిగి వెళుతుండగా, పోకలగూడం కంపార్ట్మెంట్ నెంబర్ 91, బెండలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రబోడు గొత్తికోయల గుంపుదగ్గరలో ఉన్న ప్లాంటేషన్ యొక్కవాచర్ భుక్యరాములు తమవద్దఉన్న రావికంపాడు బేస్ క్యాంపు వాచర్ ప్రసాద్ ఫోన్ చేసి ప్లాంటేషన్లో చంద్రుగొండ మండలం బెండాల పాడు, ఎర్రబోడుకు చెందిన మడకంతుల మరియు పోడి యంనంగాలు ప్లాంటేషన్‌లో పశువులను మేపుతున్నారని, దానివల్ల మొక్కలు పాడవుతా యని, ఇకనుంచి వేరే చోటికి వెళ్లి మేపుకోండి అని చెప్పగా వారు తనతో గొడవ పడుతున్నారని, ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావుకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు పశువులను మేపుతున్న స్థలం వద్దకు చేరుకొని మడకంతుల, పొడియం నంగాలు పశువులను ప్లాంటేషన్‌లో మేపుతుండడం చూసి ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు ఇక్కడ పశువులను మేపితే మొక్కలు తొక్కుతాయని, మరియు నష్టం కలిగిస్తాయని మీరు ఇచ్చట నుండి తోలుకొని వేరేచోట మెపుకోవాలని నిందితులకు సూచించారు. అయిన ప్పటికీ నిందితులు ఇద్దరు పశువులను అ లాగే మేపుతుం డడంతో ఎఫ్అర్ఓ శ్రీనివాసరావు సెల్ఫో న్‌లో ఫోటో తీయడానికి ప్రయత్నించగా గొత్తి కోయలు గొడవ ప్రారంభించారు. గొత్తి కోయలు అటవీ అధికారులతో గతంలో కూడా ఈ భూమిని తమ నుండి లాక్కున్నారని అంటూ దాడికి ప్రయత్నించారు.





అటవీ అధికారులను చంపాలని ఉద్దేశంతో క్రరతో దాడి చేసి కొట్టడం ప్రారం భించారు. ఎఫ్ఆర్వో శ్రీనివాస రావుపై దాడిచేయడం గమనించిన స్థానికులు కొందరు వచ్చి ఆపడానికి ప్ర యత్నించారు. వెంటనే నిందితులు మడకంతుల, పోడి యంనంగాలు ఇద్దరు వెంటనే వారి వద్ద ఉన్న కత్తులతో దాడిచేసి ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావును తలవెనుక భాగంలో మరియు మెడపై నరికారు. గొత్తి కోయిల దాడితో తీవ్రగాయాలపా లైన ఎఫ్ఆర్ఓ శ్రీనివా సరావును స్థానికులు తోటి అధికారులు కొత్తగూ డెంలోని ఉన్నతాధికారులకు సమాచారం అందించగా, వారుకారు పంపిం చారు. తీవ్రగాయాల పాలైన శ్రీనివాసరావును వెంటనే కారులో చంద్రు గొండపి హెచ్సికి తీసుకొని వెళ్ళగా ఫస్ట్ ఎయిడ్ చేసి మెరుగైన వైద్యం కొరకు ఖమ్మంతరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సాయంత్రం నాలుగుగంటల ప్రాంతంలో వైద్యులు పరీక్షించి మృతి చెందారని తెలియప రిచారు. ఎఫ్ఆర్ఓ శ్రీనివాసరావు హత్యపై చంద్రుగొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి.విజయలక్ష్మి కేసునమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఏడునెలల్లో విచారణపూరి. విధులు నిర్వహిస్తున్న ఫారెస్ట్ అధికారి శ్రీనివాసరావును గొత్తి కోయలు దాడి చేసే హత్యచే యడం అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసులు వేగం గావిచారణ పూర్తిచేసి నిందితులపై కోర్టులోచార్జ్‌షీట్ దాఖలుచేశారు. ఈ కేసులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయస్థానం విచారణ ఏడునెలల్లోనే పూర్తిచేయడంవిశేషం. కోర్టులో 20 మంది విచారణ సాక్షులను విచారించిన అనంతరం గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యా యస్థానం ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ పిపి పోసాని రాధాకృష్ణమూర్తి నిర్వహించారు. కోర్టులైసన్ ఆఫీసర్‌బాబు కోర్టుడ్యూటీ ఆఫీసర్ ఎంరవిలు సహకరించారు.

## వరద ప్రాంతాలను పరిశీలించిన కేంద్ర బృందం

- దెబ్బతిన్న రోడ్లు, పంటలను పరిశీలన
- రైతులతో మాట్లాడిన కేంద్ర కమిటీ సభ్యులు



భద్రాచలం, ఆగష్టు 03 (మనం న్యూస్) : ఎడతెరిపి లేని భారీ వర్షాలు, గోదావరి వరదలతో జిల్లాలో తీవ్ర నష్టం వాటిల్లిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక తెలిపారు. గురువారం ఇటీవల కురిసిన భారీ వర్షాలు, గోదావరి వరదలవల్ల దెబ్బతిన్న నష్టాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు జాతీయ విపత్తులు, హోం మంత్రిత్వ శాఖ సలహాదారు కునాల్ సత్యార్థి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఎక్స్ పెండిచర్ డిప్యూటీ సెక్రటరీ అనిల్ గైరోల, సెంట్రల్ వాటర్ కమిషన్ డైరెక్టర్ రమేష్ కుమార్, మినిస్ట్రీ ఆఫ్ పవర్ డిప్యూటీ డైరెక్టర్ భయా పాండే, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సీనియర్ సైంటిస్ట్ శ్రీనివాసులు, ఆయిల్ సీడ్స్ డైరెక్టర్ డా పొన్నుస్వామి, ఐఈఎస్ రీజినల్ అధికారి ఎస్కే కుష్వా అధికారుల బృందం బూర్గంపాడు, అశ్వాపురం మండలాల్లో పర్యటించారు. బుధవారం రాత్రి ఐటిసికి చేరుకున్న అధికారులు గురువారం ఉదయం వర్షాలు, వరదలు జరిగిన నష్టాలపై ఐటిడిఏ సమావేశపు హాలులో ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శనను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ వర్షాలకు దెబ్బతిన్నఇళ్లు, రహదారులు, పంటలు, లింకు రోడ్లు, పశుసంపద, మిషన్ బగీరథ పథకాలు, ఇరిగేషన్ చెక్ డ్యాంలను వివరించారు. అనంతరం బూర్గంపాడు. మండలం, గ్రామంలో పుల్లేరువాగు, కొల్లు చెరువులు, గోదావరి వరదలవల్ల దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి అయ్యారు. అనంతరం బూర్గంపాడు నుండి కుక్కునూరు వెళ్లే రహదారిలో కోతకు గురైన రహదారిని పరిశీలించారు. అక్కడి నుండి అశ్వాపురం మండలం ఆనందాపురంలో పర్యటించి దెబ్బతిన్న పత్తి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక గతనెలలో కురిసిన భారీ వర్షాలు వల్ల అధిక వర్షపాతం నమోదైనట్లు వివరించారు. భారీవర్షాలు, గోదావరికి ఎగువ నదుల నుండి వచ్చిన వరదల కారణంగా గత నెల 20వ తేదీన భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి వరకు వరద వచ్చినట్లు తెలిపారు. తదుపరి 26వ తేదీ నుండి 28వ తేదీ మూడవ ప్రమాద హెచ్చరిక దాటి గోదావరి ప్రవహించినట్లు చెప్పారు. వర్షాలు, గోదావరి వరదల వల్ల జిల్లాలోని 11 మండలాల పరిధిలోని 84 గ్రామాలు ముంపుకు గురైనట్లు తెలిపారు. ముంపుకు గురైన గ్రామాల ప్రజలను 44 పునరావాస కేంద్రాలకు తరలించినట్లు చెప్పారు. ముంపుకు గురైన 4454 కుటుంబాలకు చెందిన 14081 మందిని పునరావాస కేంద్రాలకు తరలించి. ఎలాంటి ప్రమాదం వాటిల్ల రక్షణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. మూడు ఎన్డీఆర్ఎఫ్ టీములు, ఒక హెలికాప్టర్ అశ్వవసర సేవలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. 115 మంది గజ ఈతగాళ్లను, 85 నాటుపడవులు, 5 వేల లీటర్ల డీజిల్, 2వేల లీటర్ల పెట్రోల్ అత్యవసర సేవలకు అందుబాటులో ఉంచామని చెప్పారు. చెరువులు పూర్తిస్థాయి నీటిమట్టంతో నిండి అలుగులు పారుతుండటంతో ప్రమాదం వాటిల్లితే తక్షణమే రక్షణ చర్యలు చేపట్టేందుక 15 వేల ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచామని చెప్పారు. రహదారులపైకి నీరు చేరిన ప్రాంతాల్లో ప్రజలు రవాణా చేయడం వల్ల ప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నందున రవాణా సేవలు నిలిపి వేసేందుకు బారికేడింగ్ ఏర్పాటుకు 70 ట్రాక్టర్లు, 16 లారీలు, 6 క్రేన్లును అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. రానున్న మూడు నెలలకు సరిపోను నిత్యావసర వస్తువులు స్టాకు ఉంచినట్లు చెప్పారు. 170 లైఫ్ జాకెట్లు, 118 లైఫ్ బాయిస్ అందుబాటులో ఉంచామని చెప్పారు. వరదల సహాయక చర్యలకు 23 మంది మండల ప్రత్యేక అధికారులు, 184 మంది గ్రామస్థాయి ప్రత్యేక అధికారులు, 548 మంది గ్రామ పంచాయతీ స్థాయి అధికారులు,7 మంది సెక్టోరియల్ అధికారులు, 42 మంది జోనల్ అధికారులు, 11 మంది మొబైల్ టీములను నియమించినట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. 103 ఆవాసాల్లో 11 చోట్ల మిషన్ బగీరథ ద్వారా మంచినీటి సరఫరాకు మరమ్మత్తులు వాటిల్లినట్లు చెప్పారు. 6 మండలాల పరిధిలోని 9 గ్రామాల్లో 15 పశువులు, 19 మేకలు, 3030 కోళ్లు చనిపోయినట్లు చెప్పారు. 41 గృహాలు పూర్తిగాను, 162 గృహాలు పాక్షికంగా దెబ్బతిన్నట్లు చెప్పారు. 16 మండలాల పరిధిలోని 44 గ్రామాలకు చెందిన 1402. మంది రైతులకు 3151 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని 115 రోడ్లు మరమ్మత్తులకు గురైనట్లు చెప్పారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించి 47 చోట్ల మరమ్మత్తులకు గురైనట్లు తెలిపారు. ఆర్ అండ్ శాఖ పరిధిలోని 61 ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నట్లు చెప్పారు. అనంతరం అశ్వాపురం మండల పరిధిలోని ఆనందాపురం గ్రామంలో వరద ముంపు వల్ల దెబ్బతిన్న పత్తి పంటను అధికారుల బృందం పరిశీలించింది. రైతులతో ముఖాముఖి అయిన అధికారుల బృందం వరదలు సంబవించినా మంపువాటిల్లని పంటలు సాగు చేపట్టే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. వర్షాలు, గోదావరి వరదలువల్ల దెబ్బతిన్నపంటలు, రహదారులు క్షేత్రస్థాయిలో పరిశీలించామని, జరిగిన నష్టాలపై సమగ్ర నివేదికలు కేంద్ర ప్రభుత్వానికి అందచేయనున్నట్లు అధికారుల బృందం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎస్పీ డాక్టర్ వినీత్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ను, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వరరెడ్డి, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లా, పంచాయతీరాజ్ ఈఈ మంగ్యా, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, పశుసంవర్ధక శాఖ డిడి పురందర్, మిషన్ బగీరథ ఈఈలు తిరుమలేష్, నళిని పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ జ్యూట్ బ్యాగుల ఆవిష్కరణ

- ఆవిష్కరించిన నగర మేయర్ నీరజ



ఖమ్మం, ఆగష్టు 3 (మనం న్యూస్) : స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్ బ్యాగులను నగర మేయర్ పూనకొల్లు నీరజ గురువారం ఆవిష్కరించారు. స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ నీరజ ఈ బ్యాగులను ఆవిష్కరించి పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్యను ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి ప్రత్యేకంగా జూట్ బ్యాగులను తయారు చేయించడం అభినందనీయమని మేయర్ పేర్కొన్నారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి ఏటా జ్యూట్ బ్యాగులను తయారు చేసి ప్లాస్టిక్ నిషేధానికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల చిన్నారులలో చిన్నప్పటినుండే ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా అవగాహన పెంచేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నామని వివరించారు. ఈసారి దాదాపు 50 వేల రూపాయలు ఖర్చుతో జ్యూట్ బ్యాగులను తయారు చేయించి ఈ బ్యాగులను విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అందించడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా తమ పాఠశాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం హరితహారం, సీడ్ బాల్స్ పంపిణీ, జ్యూట్ బ్యాగ్స్ పంపిణీ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలకు తల్లిదండ్రుల నుంచి, అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరణ లభిస్తుందని కృష్ణ చైతన్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాణి, మహంతి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రజల ఆశాజ్యోతి సున్నం రాజయ్య

- 3వ వర్ధంతి సభలో నున్నా నాగేశ్వరరావు



ఖమ్మం, ఆగష్టు 3 (మనం న్యూస్) : భద్రాచలం శాసన సభ్యుడుగా మూడు సార్లు పనిచేసి అందరి మన్ననలు పొందిన గిరిజన ఆదివాసీ ముద్దు బిడ్డ, అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య అని సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కొనియాడారు. గురువారం సుందరయ్య భవన్‌లో సున్నం రాజయ్య మూడవ వర్ధంతి సభ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఆర్ ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ముందుగా రాజయ్య చిత్రపటానికి పూలమాల వేసి నున్నా నాగేశ్వరరావు నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన సమస్యల పైన ప్రధానంగా వారు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను శాసనసలో మాట్లాడేవారని అదేవిధంగా వాటి పరిష్కారానికి ఎనలేని కృషి జరిపిన గొప్ప నేత అని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్న రాజయ్య చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్తుందన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసినప్పటికీ సున్నం రాజయ్య నిరాడంబరంగా, సామాన్య జీవితం గడుపుతూ అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. సీపీఐ(ఎం) పోరాటాలు, ఉధ్యమాలలో తనదైన శైలిలో సున్నం రాజయ్య పనిచేశారు. భూ పోరాటాలు, తునికాకు పోరాటాలు పోలవరం నిర్వాసితుల కోసం మహాపాదయాత్ర, తమ్మినేని సైకిల్ యాత్ర, తదితర పోరాటాల్లో సున్నం రాజయ్య చురుగ్గా పాల్గొనేవారని అన్నారు. అదే విధంగా రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పరిధిలోకి వెళ్లిన విలీనం మండలాలను తిరిగి భద్రాచలంలో కలపాలని డిమాండ్ చేస్తూ భద్రాచలంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారని అన్నారు. సున్నం రాజయ్య మృతి పార్టీకి తీరనిలోటని ప్రధానంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలకు తీవ్రలోటని అన్నారు ఆయన ఆశయ సాధన పాటుపడాలని పాటుపడటమే ఆయనకు మనం ఇచ్చే నివాళులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పోన్నం వెంకటేశ్వరరావు ,ఎం. సుబ్బారావు, జిల్లా నాయకులు వై. శ్రీనివాస్ రావు, పగడాల నాగేశ్వర రావు, నందిగామకృష్ణ, యస్.కె.అఫ్జల్ ,కళ్యాణం నాగేశ్వరరావు, వాసిరెడ్డి వీరభద్రం, తుడుం ప్రవీణ్, పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ హర్షణీయం

- తెలంగాణ తల్లి విగ్రహానికి జగమాలతో సత్కారం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : రైతులను రాజుగా చేసిన ప్రభుత్వం తెలంగాణ అని, రైతులకు రుణమాఫీ చేయడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. రైతు రుణమాఫీ చేయడం పట్ల పెబ్బేరు మున్సిపాల్టీ కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి గురువారం గజమాల వేసి నివాళ్లు అర్పించి సిఎం కేసీఆర్‌కు మంత్రి నిరంజన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో వ్యవసాయం దండగని, సకాలంఓల సాగునీరు అందక ఉన్న పంట పొలాలను భీడు భూములగా మార్చడంతో ఉన్న ఊరును వదిలిపెట్టి కడుపు చేత పట్టుకొని రైతులు, ప్రజలు వలసలు వెళ్లారని తెలిపారు. రైతుల, ప్రజల దుస్థితిని ఉద్యమ సమయంలో చూసిన ఉద్యమ నాయకుడు రాష్ట్ర పాలన ఏర్పడిన తర్వాత రైతులను రాజుగా చేయాలనే ఉద్దేశ్యంతో రైతుల పక్షాన నిలబడిన ప్రభుత్వం తెలంగాణ అని మంత్రి గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రుణమాఫీ చేస్తానని సిఎం కేసిఆర్ బుధవారం ప్రకటించడం పట్ల రైతుల మీద సిఎం కేసిఆర్‌కు ఉన్న ప్రేమ అర్థమవుతుందన్నారు. అలాగే జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌక్‌లో సిఎం కేసిఆర్, వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చిత్ర పటాలకు బిఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ తిరుమల మహేష్, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మున్సిపల్ ఛైర్మన్ గట్టు యాదవ్, అధికార ప్రతినిధి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ ఛైర్మన్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, జిల్లా గ్రంథలయ ఛైర్మన్ బి. లక్ష్మయ్య, పార్టీ సమన్వయ కర్త రాములు యాదవ్, గొర్రెల కాపరుల సంఘం జిల్లా అధ్యక్షులు కురుమూర్తి యాదవ్, నాగవరం సింగిల్ విండో ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, రాజనగరం సింగిల్ విండో డైరెక్టర్ సత్యం సాగర్, నవపర్తి రైతు సమితి అధ్యక్షులు దేవర్ల నరసింహ, మున్సిపల్ కౌన్సిలర్లు కాగితాల లక్ష్మీనారాయణ, సమద్ కంచె రవి, నక్క రాములు, బాషా నాయక్, వంగూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదు

- కొనసాగుతున్న హాత్‌సే హాత్ జోడో యాత్ర
- మాజీ మంత్రి డాక్టర్ జి చిన్నారెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు చేసింది ఏమీ లేదని, నిరుద్యోగులకు నిరుద్యోగభృతి, యువతకు ఉద్యోగాలు, కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో హాత్‌సే హాత్ జోడో పాదయాత్ర గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా మాజీ మంత్రి చిన్నారెడ్డి మాట్లాడుతూ.. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9ఏళ్లు అయినా ప్రజలకు చేసింది ఏమీ లేదని, బిఆర్ఎస్‌ను నమ్మకండని అన్నారు. 15, 16, 21, 22వ. వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే కీర్తిశేషులు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే 85 శాతం ప్రాజెక్టులు పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే రైతులకు 24 గంటల విద్యుత్తును అందిస్తామని, ప్రతి నెల పింఛను రూ. 4వేలు అందిస్తామని, మొదటి ఏడాదిలోనే లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ. 4వేల చొప్పున నిరుద్యోగ భృతి, 18ఏళ్లు పై బడిన విద్యార్థులకు ఎలక్ట్రిక్ స్కూటీ అందజేస్తామని డోర్ టూ డోర్ పాదయాత్ర నిర్వహిస్తూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ యాదవ్, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, ఓబిసి జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, మైనార్టీ జిల్లా అధ్యక్షులు సమ్మద్ మియా, మున్సిపల్ కౌన్సిలర్ సుమిత్ర యాదగిరి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాబు, మీడియా కో-ఆర్డినేటర్ డి. వెంకటేష్, ఓబిసి పట్టణ అధ్యక్షులు బొంబాయి మణ్ణెంకొండ భాస్కర్, సేవాదళ్ జిల్లా అధ్యక్షులు జానకి రాములు, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరసింహ, సేవాదళ్ వెంకటేష్, మాజీ సర్పంచు సురేష్, ఎస్టీ సెల్ వనపర్తి పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, సీనియర్ నాయకులు మెంటేపల్లి రాములు, నాగరాజు, గంధం లక్ష్మయ్య, ఆసీఫ్ మియా, అబ్దుల్లా, ఇంద్ర, నాగన్న, విజయ్, నసీర్, మెడికల్ రాజు, కేశంపేట సురేష్ గౌడ్, ధర్మారెడ్డి, గోవర్ధన్, బిక్కుమియా, రైతు సంఘం అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వెంకట్ రాములు, రాములు యాదవ్, గట్టు మన్యం, చీర్ల గోపి సాగర్, శివ, శివశంకర్, వెంకటేష్, కురి నరేష్, నాగార్జున, కె శివ, జి తిరుపతయ్య, వెంకటేశ్వర్ రెడ్డి, బషీర్ బాష, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వడ్డీతో సహా రుణమాఫీ చెల్లించాలి : కాంగ్రెస్



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : రైతులకు లక్ష రూపాయల రుణమాఫీతోపాటు రుణంపై పెరిగిన వడ్డీ సైతం ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ అసమర్థత వల్ల నాగుగేళ్ల కిందట ఎన్నికల్లో ఇచ్చిన రుణమాఫీ హామీ అమల్లో జాప్యం వల్ల రైతులు తీసుకున్న అప్పుకు బ్యాంకుల్లో వడ్డీ అలాగే మిగిపోతుందన్నారు. ప్రభుత్వ అలసత్వం వల్ల పెరిగిన వడ్డీని తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. రైతు రాజ్యం తెస్తానని, రైతుల పక్షపాతిని అని చెప్పుకుంటూ రైతులను నట్టేట ముంచిన ఏకైక సిఎం కేసిఆర్ అని, రైతు బంధు పేరుతో రైతులకు ఎరువులు, సబ్సిడీ పని ముట్లు, రాయితీలు రద్దు చేసి ఇవ్వకుండా మోసం చేసి రైతులకు రైతు బంధు ఇస్తున్నామని చెప్పుకోవడం సిగ్గు చేటని విమర్శించారు. రైతు రాజ్యమంటే బలవంతంగా భూములు లాక్కోవటమా? రైతులకు బేడీలు వేసి జైలుకు పంపడమా అని ప్రశ్నించారు. పంటలకు నష్టపరిఆరం లేదు.. పంటల బీమా పత్తాలేదన్నారు. పంటలకు గుట్టుబాటు ధర ఇవ్వకుండా వర్షానికి పంటలు నీటిలో మునిగితే ఆదుకోకుండా, పొలందున్నే కౌలు రైతులకు రైతు బంధు ఇవ్వకపోవడమా రైతు రాజ్యం అంటే అని అన్నారు. రాష్ట్రంలో వరద బాధితులు సాయం అందక అల్లాడిపోతుంటే అధికార పార్టీ నాయకులు సంబరాలు, పాలాభిషేకాలు చేసుకోవడం ఎంత వరకు సమంజసమన్నారు. లక్షల ఎకరాల్లో పంటలు మునిగి అన్నదాతలు కన్నీరు పెడుతుంటే సంబరాలతో ఫోటోలకు ఫోజులు ఇచ్చుకుంటూ మీ సోకులు మీకు అయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలు, పోరాటాలు, ఒత్తిడి ఫలితంగానే రుణమాఫీ ప్రకటించారని, బ్యాంకుల ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించడం వల్ల ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. కేసిఆర్ మెడలు వంటి రైతు రుణమాఫీ సాధించామని, రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ అందే వరకు కిసాన్ కాంగ్రెస్ అండగా ఉండి పోరాటం చేస్తుందని తెలిపారు. సమావేశంలో మున్సిపాల్టీ కౌన్సిలర్ చీర్ల నాగన్న సాగర్, మండల కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి పాపయ్య గారి మోహన్ రెడ్డి ఉన్నారు.

## బిజెపి నుండి 200 మంది బిఆర్ఎస్‌లో చేరిక

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : వనపర్తి మున్సిపాల్టీ పరిధిలోని 30వ. వార్డులో పెద్ద మున్సిపల్ ఎలక్షన్‌లో బిజెపి తరపున పోటీ చేసిన అభ్యర్థి క్రాంతి కుమార్ గౌడ్, వాకిటి శ్రీధర్ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమక్షంలో బిజెపి నుండి 200 మంది యువకులు బిఆర్ఎస్‌లో గురువారం చేరారు. ఇందులో యువకులు, మహిళలు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ... వనపర్తి పట్టణాభివృద్ధికి కలిసి వచ్చిన ప్రతి కార్యకర్తను అక్కున చేర్చుకుని అందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. పట్టణ అభివృద్ధిలో భాగంగా అందరూ కలసి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ ఛైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. పోటీ పడ్డ కూడా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి చేస్తున్నటువంటి అభివృద్ధిని చూసి ఇతర పార్టీలు పెద్ద ఎత్తున బిఆర్ఎస్‌లో చేరడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, జెడ్పీ ఛైర్మన్ లోక్‌నాథ్ రెడ్డి, నియోజకవర్గ ం ప్రమోద్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌తో పాటు క్రాంతి కుమార్ గౌడ్, మధు, కృష్ణా రెడ్డి, హరి, గోపి గౌడ్, వేణు గౌడ్, నిరంజన్ గౌడ్, కొండా శ్రీనివాస్ గౌడ్, ఈశ్వరమ్మ, స్వప్న, మున్సిపల్ కౌన్సిలర్ రెడ్డి, వినోద్ గౌడ్ పాల్గొన్నారు.





### కాంగ్రెస్ నుండి 30 మంది యువకుల చేరిక.....

కాంగ్రెస్ పార్టీ నుండి 30 మంది యువకులు బిఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంత్రి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతితో గ్రామాల రూపు రేఖలు మారాయని, రైతు బంధు, రైతు బీమా, ఉచిత కరెంట్, సాగునీళ్లతో వ్యవసాయరంగ స్వరూపం మారిందని మంత్రి తెలిపారు. దివ్యాంగులకు రూ. 4016లు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ దళిత బంధు, బీసీ బంధు అందిస్తూ.. ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. మిషన్ భగీరథతో ఇంటింటికి తాగునీరు, మిషన్ కాకతీయతో చెరువులకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. సిఎం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వల్ల యువత బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచు సునీత తిరుపతయ్య, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు సతీష్, యూత్ అధ్యక్షులు అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## లక్కీడీప్ ద్వారా మద్యం రిజర్వేషన్ల ఎంపిక

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : లక్కీ డీప్ ద్వారా మద్యం దుకాణాల రిజర్వేషన్ల కేటాయింపుల ఎంపిక పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తెలిపారు. జిల్లా కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో గురువారం నిర్వహించిన మద్యం దుకాణాల రిజర్వేషన్ల ప్రక్రియను కలెక్టర్ లక్కీ డీప్ ద్వారా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జిఓ ఎంఎస్ 86 ఎక్సైజ్ పాలసీ ప్రకారం మద్యం దుకాణాల రిజర్వేషన్లను ఎస్సీ, ఎస్టీ, గౌడ కులస్తులకు లక్కీ డ్రా ద్వారా కేటాయించినట్లు తెలిపారు. గౌడ కులస్తులకు షాప్ నెం. 15, 29, 39, 35, 42, 36, 12, 40, 62 నెంబర్లు గల 9 మద్యం దుకాణాలను గౌడ్‌ల కులస్తులకు కేటాయించినట్లు తెలిపారు. ఎస్సీలకు కేటాయించిన షాప్ నెంబర్లు 18, 58, 30, 54, 49, 27, 10, 21గల 9 మద్యం దుకాణాలను షెడ్యూల్డ్ కులాల వారికి కేటాయించారు. ఎస్టీలకు అచ్చంపేట ఏజెన్సీ ప్రాంతంలోని 64, 65, 66, 67గల 4 మద్యం దుకాణాలు షెడ్యూల్డ్ తెగలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో 67 రిటైల్ మద్యం దుకాణాలకు గాను ఏజెన్సీ డివిజన్‌లో ఎస్టీలకు 4, ఎస్సీలకు 9, గౌడ కులస్తులకు 9 మద్యం దుకాణాలు కేటాయించామన్నారు. మిగతా 45 మద్యం దుకాణాలను జనరల్ కేటగిరికి ఇవ్వనున్నట్లు కలెక్టర్ చెప్పారు. మద్యం షాపుల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో చేపడుతారని, వ్యాపారులు మద్యం దుకాణాల కేటాయింపులపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి షేక్ ఫయాజుద్దీన్, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కమలాకర్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి శ్రీధర్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ పర్యవేక్షకులు రాంజీ, సహాయ ఎక్సైజ్ శాఖ అధికారి బి సుధాకర్, సిఐలు ఏడు కొండలు, పరమేశ్వర్ గౌడ్, ఎస్ఐ జగన్ పాల్గొన్నారు.

## ఎకో సెన్సిటివ్ జోన్‌కు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ చుట్టూ ఎకో ఓసెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు నోటిఫై చేసేందుకు కేంద్ర వన్య ప్రాణుల సంరక్షణ బోర్డుకు ప్రతిపాదనలు పంపనున్నట్లు జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ తెలిపారు. కల్టెరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన అటవీ శాఖతోపాటు ఆర్అండ్‌బి, నీటి పారుదల, వ్యవసాయ, మైనింగ్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులతో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎకో సెన్సిటివ్ ప్రతిపాదనలు, వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జాతీయ ఉద్యానవనాలు, వన్యప్రాణుల అభయారణ్యాల చుట్టూ ఉన్న సున్నితమైన మండలాల కోసం మార్గదర్శకాల ప్రకారం 10 కిలో మీటర్ల పరిధిలో వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాల వివరాల పూర్తి సమాచారంతో వచ్చే వారం నిర్వహించే సమావేశానికి హాజరు కావాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో తప్పని సరిగా అనుమతి పొందాలని సూచించారు. జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి మాట్లాడుతూ.. జాతీయ వన్యప్రాణుల బోర్డు 2020, నవంబర్ 4న నిర్వహించిన సమావేశంలో వన్యప్రాణుల సంరక్షణ వ్యూహం రూపొందించారన్నారు. పర్యావరణ సంరక్షణ చట్టం 1986 సెక్షన్3(వి), పర్యావరణ రక్షణ నిబంధనలను అనుసరించి జాతీయ పార్కులు, వన్యప్రాణునల అభయారణ్యం పరిధిలో 10 కి లో మీటర్ల పరిధిలోని భూ భాగం ఎకో సెన్సిటివిగా నోటిఫై చేసినట్లు చెప్పారు. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ జాతీయ పార్కులు, వన్యప్రాణుల అభయారణ్యం చుట్టూ ఎకో సెన్సిటివ్ జోన్ ఏర్పాటుకు మార్గదర్శకాలు జారీ చేసినట్లు డిఎఫ్ఓ తెలిపారు. టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో పులులు, వన్యప్రాణుల సంరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. నిషేధిత కార్యకలాపాలను, వాణిజ్య, మైనింగ్, కాలుష్యానికి కారణమయ్యే పరిశ్రమలు గాలి, నీరు, నేల, శబ్దం వంటి పరిశ్రమలు బహిర్గత విద్యుత్ తీగల ఏర్పాట్లు రోడ్లు విస్తరణ వంటివి నిషేదిత జాబితాలో ఉన్నాయని తెలిపారు. సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఇఇ దామోదర్ రావు, వ్యవసాయ శాఖ ఏడి కనకరాజు, ఆర్అండ్‌బి డిఇ నాగలక్ష్మీ, మైనింగ్, నీటి పారుదల శాఖల అధికారులు ఉన్నారు.

## హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి జి.శ్రీధర్



నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : జిల్లాలోని హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి జి శ్రీధర్ హెచ్‌డబ్ల్యులను ఆదేశించారు. ఐడిఓసిలోని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కార్యాలయంలో జిల్లాలోని బీసీ వెల్ఫేర్ వసతి గృహాల హెచ్‌డబ్ల్యులతో ఆయన గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. హాస్టల్ పరిధిలోని పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, వంట గది, సామాగ్రి భద్రపరిచే గదులను శుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. హాస్టల్లో విద్యార్థులు ఎవరైనా కండ్ల కళకలతో బాధపడుతుంటే ప్రత్యేక జాగ్రత్తలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కండ్ల కళకలతో బాధపడుతున్న విద్యార్థులకు సరైన వైద్య చికిత్సలు అందజేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని, వైద్య పరంగా నిరంతరం పర్యవేక్షిస్తూ మందులు అందించాలని వసతి గృహాల హెచ్‌డబ్ల్యుఓలకు సూచించారు.

## వైఎస్ జపం చేపట్టడం విడ్డూరం

- బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : మాజీ మంత్రి చిన్నారెడ్డి ఇంకా కీర్తిశేషులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి జపం చేయడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఇటీవల వాకిటి శ్రీధర్‌ను బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం పట్ల వనపర్తి మహిళా సంఘం నేతలు ఆయన స్వగృహంలో గురువారం కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకం పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందేలా చూడాలని మహిళా సంఘం నేతలకు విజ్ఞప్తి చేశారు. గోపాల్‌పేట, పెద్దమందడి, ఘణపూర్ మండలాలకు కెఎల్ఐ పథకం కింద గ్రావిటీ ద్వారా నీళ్లు పారించే అవకాశం ఉన్నా.. చేపట్టకుండా ఉన్న మీ నిర్లక్ష్య వైఖరులకు నిదర్శనంగా పెద్దమందడి, ఘణపురం మండలాల్లో పెద్ద ఎత్తున ప్రజలు వలస బాట పట్టి గ్రామాలు బోసిపోయే స్థితిలో ఉన్నది చరిత్రాత్మక సత్యమన్నారు. ఎన్నికల ముందగ మీ నటన, వాక్చాతుర్యంతో గతంలో చేసినట్లు చెబుతున్నా అభివృద్ధి పనులు ప్రజలు అనుభవంలోకి రాగానే పాలన వైఫల్యాలను భారీ మెజార్టీతో తిరస్కరిస్తూ తీర్పు ఇచ్చారన్నారు. అయినా.. తీరు మారకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో వనపర్తిలో గాలి వాటున జరిగిన అభివృద్ధి తప్పా మీకంటూ సాధించిన ప్రతిష్టాత్మకమైన, నియోజకవర్గ ప్రజల జీవన విధానాలను ప్రభావితం చేసే మైలురాయిని చూపెట్టడండని ప్రశ్నించారు. కార్యక్రమంలో సరస్వతి, మంజు, కల్పన, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తూడి మేఘారెడ్డి కాంగ్రెస్‌లో చేరిక



వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీ వెళ్లిన వనపర్తి నియోజకవర్గ నేత తూడి మేఘారెడ్డి ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈయనకు ఖర్గే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో రాబోయే ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లు రవి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, నాగర్ కర్నూల్ నేతలు దామోదర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, సాయి చరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు 67వ ఎస్‌జిఎఫ్ గేమ్స్ నిర్వహించాలి : డిఇఓ




నాగర్ కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 03 (మనం న్యూస్) : మండల స్థాయిలో అండర్ 14 ఇయర్స్, అండర్ 17 ఇయర్స్ బాలబాలికలకు ఎస్‌జిఎఫ్ గేమ్స్ నిర్వహణను హెడ్మాస్టర్, వ్యాయమ ఉపాధ్యాయులు ఆగస్టు రెండో వారం లోపు పూర్తి చేయాలని డిఇఓ గోవింద రాజు ఆదేశించారు. 67వ. ఎస్‌జిఎఫ్ గేమ్స్‌పై డిఇఓ మండల స్థాయి గేమ్స్ నిర్వహణపై మండల విద్యాధికారులతో గురువారం సమావేశం నిర్వహించి పలు సూచనలు, సలహాలు చేశారు. సమావేశంలో డిఇఓ డాక్టర్ ఎం. గోవింద రాజు, మండల విద్యాధికారులు బాసు నాయక్, శ్రీనివాసులు, భాస్కర్‌రెడ్డి, శంకర్ నాయక్, బాల్ కిషన్, ఎస్‌జిఎఫ్ సెక్రటరీ ఎం పాండు, ఎస్‌పిసి సెక్రటరీ ప్రసాద్ గౌడ్, డిఎస్ఓ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు శెట్టి పాల్గొన్నారు.



### టీమిండియా ప్రపంచకప్ గెలవాలంటే

# జట్టులో అతనుండాలి: కైఫ్

భారత్ వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా విజేతగా నిలవాలంటే జట్టులో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఉండాలని మాజీ క్రికెటర్ మహమ్మద్ కైఫ్ అభిప్రాయపడ్డాడు. బుమ్రా లేకుంటే జట్టు బౌలింగ్ విభాగం బలహీనంగా మారుతుందని తెలిపాడు. తాజాగా ఓ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో టీమిండియా కాంబినేషన్ గురించి కైఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.'సొంతగడ్డపై జరిగే ప్రపంచకప్‌లో భారత్ అవకాశాలు మెరుగ్గా ఉండాలంటే ఒకటే మార్గం. గాయపడి వచ్చిన ఆటగాళ్లంతా సత్తా చాటాలి. జస్ప్రీత్ బుమ్రా ఏడాది తర్వాత జట్టులోకి రీఎంట్రీ ఇవ్వనున్నాడు.అతని ఫిట్‌నెస్ ఎలా ఉందనేది తెలుసుకోవడానికి ఐర్లాండ్ పర్యటన ఉపయోగపడు తోంది. వరల్డ్ కప్ నాటికి అతను పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధిస్తే భారత్‌కు తిరుగుండదు. బౌలింగ్ విభాగం మరింత పటిష్టంగా తయారవుతోంది. ఒకవేళ బుమ్రా ఈసారి మెగా టోర్నీలోనూ ఆడకపోతే భారత్‌కు చాలా నష్టం జరుగుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. గతేడాది ఆసియా కప్, టీ20 ప్రపంచకప్లో ఏం జరిగిందో తెలుసు. అతనికి బ్యాకప్ స్టార్ పేస్ బౌలర్ మనకు లేరు. ఇప్పుడైతే పేపర్ మీద భారత్ బలమైన జట్టుగా నాకు కనిపించడం లేదు. కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్‌తోపాటు బుమ్రా అందు బాటులో లేకపోవడం వల్ల ఇలా కనిపిస్తోంది. తాజాగా వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ ప్రయోగాలు చేసింది. వీటిపై మాట్లాడటం చాలా తొందరవుతోంది. ఆసియా కప్ నుంచి భారత్ తీసుకునే నిర్ణయాలపై స్పందిస్తా. మినీ టోర్నీకి 15 మంది ఆటగాళ్లను ఎలా ఎంపిక చేస్తారనేది చాలా కీలకం. ఎందుకంటే ఆసియా కప్‌లో ఆడే తుది జట్టు ప్రపంచ కప్‌లోనూ బరిలోకి దిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. విండీస్‌తో మూడు వన్డేల్లోనూ హాఫ్ సెంచరీలు సాధించిన ఇషాన్ కిషన్‌తోపాటు సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్లో అందరూ 15 మంది జట్టులో ఉండకపోవచ్చు. ఒకవేళ కేఎల్ రాహుల్‌కు బ్యాకప్ వికెట్ కీపర్‌గా కిషన్‌ను ఎంపిక చేసుకొనే అవకాశం లేకపోలేదు. భారత్ తప్పకుండా క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంటుంది.



# తెలుగోడి అరంగేట్రం..

### టీ20 వరల్డ్ కప్ టార్గెట్‌గా ఈ టీం ఎంచుకున్నాం: పాండ్యా

విండీస్‌తో తొలి టీ20కి అంతా రెడీ అయింది. ట్రినిడాడ్ వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్ కెప్టెన్ రావ్మెన్ పావెల్ టాస్ గెలిచాడు. తాము ముందుగా బ్యాటింగ్ చేస్తామని చెప్పాడు.తమ టీంను బౌండరీ హిట్టర్స్ అని చెప్పిన పావెల్.. ఈ మ్యాచులో తాము ఆరుగురు బ్యాటర్లు, ఇద్దరు ఆల్‌రౌండర్లతో బరిలో దిగుతున్నట్లు తెలియజేశాడు. వచ్చే ఏడాది జరిగే టీ20 వరల్ కప్పు దృష్టిలో ఉంచుకొని ఒక టీంతో ఈ సిరీస్ ఆడాలని అనుకుంటున్నట్లు టీమిండియా కెప్టెన్ హార్దిక్ పాండ్యా తెలిపాడు. కాబట్టి ఈ సిరీసులో ఫెయిలైనా కూడా దాన్ని అంగీకరించేందుకు రెడీగా ఉన్నట్లు పాండ్యా చెప్పాడు. ఈ మ్యాచ్‌లో ఏకంగా ముగ్గురు స్పిన్నర్లతో బరిలో దిగుతున్నామని వెల్లడించాడు. ఈ మ్యాచ్‌లో తెలుగు కుర్రాడు తిలక్ వర్మ అరంగేట్రం పక్కా అని తెలుస్తోంది. అతనితోపాటు బెంగాల్ పేసర్ ముఖేష్ కుమార్ కూడా పొట్టి ఫార్మాట్లో అరంగేట్రం చేస్తున్నాడు.



# నాకౌట్ మ్యాచుల్లో సీనియర్లు ఫెయిల్..

### టీమిండియా వరల్డ్ కప్ గెలవడం కష్టమే!

టీమిండియాలో ఎంతోమంది స్టార్ ఆటగాళ్లు ఉన్నా కూడా.. కొందరు ప్లేయర్లు సరిగ్గా అవసరమైన సమయంలో చేతులెత్తేస్తున్నారని, అందుకే ఈ టీం ఐసీసీ ట్రోఫీలు నెగ్గడంలో విఫలం అవుతోందని పాక్ మాజీ లెజెండ్ సల్మాన్ బట్ అన్నాడు.ఎంతో కాలంగా టీంలో ఉన్న సదరు ప్లేయర్ల నుంచి మంచి ప్రదర్శనలు ఆశిస్తారని, కానీ వాళ్లు మాత్రం నాకౌట్ మ్యాచుల్లో తేలిపోతున్నారని చెప్పాడు. అనుభవం ఉన్న ఇలాంటి ప్లేయర్లు చేతులెత్తేయడం వల్లనే టీమిండియా విఫలం అవుతోందని అభిప్రాయపడ్డాడు. టీం కెప్టెన్ రోహిత్ శర్మ మంచి ప్లేయర్ అని కొనియాడిన బట్.. మిగతా ప్లేయర్లలో కొందరు తమ ఆటతీరును మెరుగు పరుచుకోవాలని సూచిం చాడు. ముఖ్యంగా కీలకమైన నాకౌట్స్ మ్యాచుల్లో వీళ్లు రాణించాల్సిన అవసరం ఉందన్నాడు. 'రోహిత్ శర్మ చాలా పెద్ద ప్లేయర్. దీనిలో ఎలాంటి సందేహం లేదు. కానీ కొందరు ప్లేయర్లు ఈ టీంలో చాలా కాలం నుంచి ఉంటున్నారు. మంచి అంతర్జాతీయ అనుభవం కూడా ఉంది. కానీ కీలకమైన మ్యాచుల్లో రాణించడం లేదు. ఒత్తిడికి తలొగ్గి ఫెయిలైపోతున్నారు. దీనిపైనే టీమిండియా ఫోకస్ పెట్టాల్సి ఉంది' అని బట్ చెప్పాడు.

# నువ్వు ధోనీ కాదంటూ దిగ్గజం సెటైర్..

### చటుక్కున బదులిచ్చిన ఇషాన్ కిషన్!

టీమిండియా కుర్ర బ్యాటర్ ఇషాన్ కిష్ప మాజీ దిగ్గజం ఆకాష్ చోప్రా ఆసక్తికర కామెంట్స్ చేశాడు. వీటికి కిషన్ అదిరిపోయే బదులిచ్చాడు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. విండీస్ పర్యటనలో తనకు దక్కిన ప్రతి అవకాశాన్నీ కిషన్ యూజ్ చేసుకున్నాడు. మూడో ఓపెనర్‌గా తనే బెస్ట్ ఆప్షన్ అని నిరూపించుకున్నాడు. మూడు వన్డేల్లో కలిపి 184 పరుగులతో రాణించాడు. ఈ సిరీసులో మూడు వన్డేల్లో హాఫ్ సెంచరీలు చేసిన అతను.. ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది ప్లేయర్ల జాబితాలో చేరాడు. ఈ సిరీస్ చివరి మ్యాచ్‌లో ఆకాష్ చోప్రాతో కిషన్ ఫన్నీ సంభాషన జరిగింది. ఈ మ్యాచులో ఒక స్టంపిగ్ కోసం కిషన్ అప్పీల్ చేశాడు. ఇది చూసిన ఆకాష్ చోప్రా వెంటనే దీనిపై సెటైర్ వేశాడు. 'స్టంపింగ్, రనౌట్ నిర్ణయాలను అప్పీల్ చేయడం చాలా అరుదు. నాకైతే బ్యాటర్ కాళ్లు నేలపైనే ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది. నువ్వు రాంచీ నుంచి వస్తుండొచ్చు.. కానీ నీ పేరు ఎంఎస్ ధోనీ కాదు' అని చోప్రా సెటైర్ వేశాడు.

మనం సినిమా
manamcinema




# ఆమె బిగ్గెస్ట్ సూపర్‌స్టార్..

### తనని ఎప్పటికీ అభిమానిస్తా : ప్రభాస్

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో నటిస్తోన్న చిత్రం కల్కి 2898 ఏడీ . మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటి దీపిక పదుకొణె ముఖ్య పాత్రలో నటిస్తోంది. కాగా, తాజాగా ప్రభాస్ ఓ అంతర్జాతీయ మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా 'కల్కి' విశేషాలను పంచుకున్నారు. ఈ క్రమంలో దీపికపై ప్రశ్న ఎదురవగా.. ఆమెపై తనకున్న అభిమానాన్ని బయటపెట్టారు.దీపిక బిగ్గెస్ట్ సూపర్ స్టార్ అని కొనియాడారు. ఆమె అంటే ఎప్పటికీ తనకు అభిమానమేనని చెప్పుకొచ్చారు. 'దీపిక చాలా అందమైన, అద్భుతమైన నటి. ఇప్పటికే ఆమె ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయింది. నేను తనని ఎప్పటికీ అభిమానిస్తూనే ఉంటాను. దీపికతో సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నా. అది ఈ చిత్రంతో కుదిరింది. 'కల్కి' సెట్స్‌లోకి ఆమె అడుగుపెట్టిన ప్రతిసారి అందరిలోనూ ఉత్సాహం వస్తుంది' అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ప్రభాస్ వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో రూపొందుతోన్న ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్లు దీపికా పదుకొణె , దిశా పటానీ, అమితాబ్ బచ్చన్, లెజెండరీ యాక్టర్ కమల్ హాసన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మిస్తున్నారు. ప్రాజెక్ట్ కె వర్కింగ్ టైటిల్‌తో ప్రారంభమైన ఈ చిత్ర టైటిల్ ను ఇటీవలే అమెరికాలోని 'శాన్ డియాగో కామిక్ కాన్'లో కల్కి 2898 ఏడీగా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది.

# భోళా శంకర్ ప్రీ రిలీజ్ డీటెయిల్స్


మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా భాటియా హీరోయిన్‌గా మెహర్ రమేష్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ యాక్షన్ కమర్షియల్ మూవీ భోళా శంకర్. అటు మెగా ఫ్యాన్స్ తో పాటు నార్మల్ ఆడియన్స్‌లో కూడా భారీ అంచనాలు కలిగిన భోళా శంకర్ నుండి ఇటీవల రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు అన్ని కూడా ఎంతో ఆకట్టుకుని మూవీపై ఇప్పటివరకు ఉన్న అంచనాలు అమాంతం పెంచేసాయి. ఏకే ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మిస్తున్న ఈ మూవీలో మెగాస్టార్ చెల్లెలిగా కీర్తి సురేష్ నటిస్తుండగా మహతి స్వరసాగర్ సంగీతం అందించారు. అయితే విషయం ఏమిటంటే, భోళా శంకర్ ప్రీ రిలీజ్ ఈవెంట్ ని ఆగష్టు 6న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదికలో సాయంత్రం 7 గం.ల నుండి నిర్వహిస్తున్నట్లు మేకర్స్ కొద్దిసేపటి క్రితం అఫీషియల్‌గా తమ సోషల్ మీడియా ప్రొఫైల్స్‌లో ప్రకటించారు. కాగా గ్రాండ్ లెవెల్‌లో జరుగనున్న ఈ ఈవెంట్‌కి భారీ స్థాయిలో ఫ్యాన్స్, ఆడియన్స్ తరలి రానున్నారు.




# అతడితో నాకు ఎప్పుడో పెళ్లైపోయింది..

### రష్మిక షాకింగ్ కామెంట్స్

సౌత్ ఇండియాలో స్టార్ నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది కన్నడ భామ రష్మిక మందన. తన అందం, నటనతో నేషనల్ క్రష్‌గా పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం టాలీవుడ్ సహా బాలీవుడ్ ఇండస్ట్రీలో వరుస ప్రాజెక్టులతో బిజీ బిజీగా గడుపుతోంది. కాగా, రష్మిక గురించి కొన్ని రోజులుగా ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూనే ఉంది. టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండతో రష్మిక డేటింగ్‌లో ఉందంటూ గత కొంత కాలంగా సోషల్ మీడియా మొత్తం కోడై కూసింది. వీరిద్దరూ తరచూ పార్టీలు, వెకేషన్స్ అంటూ కలిసి కనిపించడంతో మీడియాలో కూడా వీరి రిలేషన్ గురించి వరుస కథనాలు వచ్చాయి. అయితే ఆ రూమర్స్‌ను ఇద్దరూ కొట్టి పారేశారు. తమ మధ్య స్నేహం మాత్రమే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా తన మనసులో ఉన్న వ్యక్తి గురించి రష్మిక బయటపెట్టింది. ఆ వ్యక్తితో తనకు ఇప్పటికే పెళ్లైపోయిందని చెప్పి అందరినీ షాక్‌కు గురి చేసింది. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరంటే..? ఇటీవలే ఓ కార్యక్రమంలో రాల్గొన్న రష్మికను విలేకరు.. మీకు ఇష్టమైన వ్యక్తి ఎవరు..? మీరు పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు..? అని ప్రశ్నించారు. దీనిపై నటి స్పందిస్తూ.. 'నాకు పెళ్లైపోయింది' అని చెప్పి అందరినీ షాక్‌కు గురి చేసింది. 'నాకు నరుటోతో పెళ్లైపోయింది. నా మనసులో అతడే ఉన్నాడు' అంటూ చెప్పుకొచ్చింది. ఇంతకీ ఆ నరుటో ఎవరా అని అనుకుంటున్నారా.. జపనీస్ వెబ్ సిరీస్ 'నరుటో' లోని ఫేమస్ పాత్ర. ఈ సిరీస్‌కు అందులోని పాత్రలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉంది. ఆ పాత్ర రష్మిక ను కూడా ఆకట్టుకున్నట్లుంది. ఇక సినిమాల విషయానికి వస్తే.. రష్మిక ప్రస్తుతం తెలుగులో 'పుష్ప 2' సినిమాతో బిజీగా ఉంది. దీంతోపాటు సందీప్ రెడ్డి వంగా 'యానిమల్'తో పాటు 'రెయిన్ బో' అనే హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా కూడా చేస్తోంది.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.